ప్రజాశక్తి

Vol. 1, no. 191

(Jun. 16, 1946)

బెజవాడ, 1946

Record no. 683

Prajāśakti

Vol. 1, no. 191

(Jun. 16, 1946)

Bejavāḍa, 1946

Record no. 683

Regd. No. 4485 ... 16 పేజీలు 3 అణాలు

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 1] బెజవాడ 16—6—46 ఆదివారం [సంచిక 191

ఈ సంచికలో

బ్రిటిష్ సూచనలపై కాంగ్రెస్ అంత్య నిర్ణయం

ఢిల్లీ, జూన్ 14

బ్రిటిష్ మంత్రులకూ - కాంగ్రెస్ నాయకులకూ మధ్య నెలరోజులనుంచీ జరుగుతూన్న సంప్రతింపులు, చర్చల ఫలితంగా, వర్కింగ్ కమిటీ ఈవేళరాత్రి ఒక నిర్ణయానికి వచ్చింది. తాత్కాలిక ప్రభుత్వం విషయంలోను, ఆతర్వాత అమల్లోకి రావలసిన రాజ్యాంగ నిర్మాణం విషయంలోను మంత్రుల కొన్ని షరతుల కంగీకరిస్తే ప్రణాళికను ఆమోదిస్తామని తీర్మానించబడింది. ఈవేళ సాయంకాలం 6.30 గంటలకు కాంగ్రెసు అధ్యక్షుడు వైస్రాయికి ఈనిర్ణయాన్ని తెలియజేస్తూ ఒక లేఖ వ్రాశాడు. అందులో క్రిందివిధంగా తెలియజేయబడింది.

(1) తాత్కాలిక ప్రభుత్వంలో హిందువులకు - ముస్లిములకు మధ్యగాని, కాంగ్రెసుకు - ముస్లిములకు మధ్యగాని సమాన ప్రాతినిధ్యం ఉండాలని మొదటినుంచీ వైస్రాయి వాదిస్తూవచ్చారు. ప్రభుత్వకాలం విషయంలో కూడ సమాన ప్రాతినిధ్య మాత్రం ఉండాలన్నారు. అందువల్ల తాత్కాలిక ప్రభుత్వ నిర్మాణం విషయంలో వైస్రాయి తన దృక్పథాన్ని మార్చుకోకపోతే, కాంగ్రెసు అందులో చేరదు.

(2) బెంగాల్, అస్సాం రాష్ట్రాలలో యూరపియన్ కావన సభ్యులు రాజ్యాంగనిర్మాణ సభకు ప్రతినిధుల్ని ఎన్నుకొనే హక్కు, లేదా, ఎన్నుకోబడే హక్కు ఉన్నట్లయితే, కాంగ్రెసు రాజ్యాంగ నిర్మాణ కార్యకలాపాలలో పాల్గొనదు.

(3) వివిధ రాష్ట్రాలు కలిసి కొన్ని తెగలుగా ఏర్పడాలనే నిబంధన ఉపసంహరించుకోవాలి. ఏ రాష్ట్రమైనా ఇష్టపడినప్పుడే ఆ రాష్ట్రకూటమిలో చేరుతుంది. ఇష్టం లేకపోతే వేరుగా ఉండే హక్కు ఉండాలి

(4) రాజ్యాంగ నిర్మాణ సభకు సర్వాధికారాలు ఉండాలి, భారత రాజ్యాంగానికి సంబంధించిన ప్రతి సమస్యమీద నిర్ణయాలు చేసి దాన్ని అమలు జరపడానికి అధికారం ఉండాలి. ఈ రాజ్యాంగ నిర్మాణ సభ అల్పసంఖ్యాకుల హక్కులను పూర్తిగాను, తగినట్లుగాను రక్షిస్తుంది. బ్రిటన్ ఇండియా దేశాలకు రెండిటికీ న్యాయంగా ఉండేవిధంగా సంధిచేసుకోవడానికి కాంగ్రెసు సిద్ధంగా ఉంది. ఈరెండు విషయాలు తప్ప మిగతావాటివిషయంలో రాజ్యాంగ నిర్మాణ సభకు సర్వాధికారాలు ఉండాలి

(5) సంస్థాన ప్రజలకు రాజ్యాంగ నిర్మాణసభలో ఎట్టి ప్రాతినిధ్యంలేనిఎడల బ్రిటిష్ ప్రతిపాదనలు సంతృప్తికరంగాలేవు.

ఈ లేఖలో ఉన్న విషయాలు కాంగ్రెసు వర్కింగ్‌కమిటీయొక్క అంత్యనిర్ణయాలని ఈవేళరాత్రి కాంగ్రెస్సువర్గాలద్వారా తెలిసింది.

ఈ వారాంతంలో బ్రిటనుకు ప్రయాణం కావలసిన రాయబారవర్గసభ్యులు, ప్రస్తుతం వెళ్ళడం మానుకున్నారు. మరికొన్నాళ్లు ఇక్కడ ఉంటారు. బ్రిటిష్ ప్రధాని అట్లీతో మాట్లాడి, అతని సలహాప్రకారం చేస్తారట. త్వరలో వారొక ప్రకటన చేస్తారని కొందరనుకుంటున్నారు.

> రాజ్యాంగ నిర్మాణ సభకు సర్వ స్వాతంత్ర్యాలు ఉండాలి.
> నిర్బంధ రాష్ట్ర వర్గీకరణ పనికిరాదు.
> యూరోపియనులకు రాజ్యాంగ సభలో తావుండకూడదు.
> తాత్కాలిక ప్రభుత్వంలో కాంగ్రెస్ - లీగు సమాన ప్రాతినిధ్యం పనికిరాదు.

★

వర్కింగ్ కమిటీలో రెండు ధోరణులు

(మా విలేఖరి)

ఢిల్లీ, జూన్ 18

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులలో రెండు స్పష్టమైన ధోరణులున్నాయి. నెహ్రూ ఆజాద్‌లు, తాత్కాలిక ప్రభుత్వంలో సమాన ప్రాతినిధ్య సూత్రానికి అనుకూలంగా లేకలేకపోయినా, ఈ సమస్యపైనే సంప్రతింపులు భగ్నం కాకూడదని వాదిస్తున్నారు. ఎ.జె.బి. కృపలాని, పట్టాభిగారలు, ఈసమస్యపై ఎట్టి రాజీ సాధ్యం కాదని పట్టుదల వహిస్తున్నారు.

ఈవిషయంమీద మొన్న వర్కింగ్‌కమిటీ సమావేశంలో తీవ్రంగా చర్చ జరిగింది. పటేల్ వర్గంయొక్క వాదనలు యివి :

(1) ముస్లింలీగుకి కాంగ్రెసుతో సమాన ప్రాతినిధ్యం యివ్వడానికి తగిన కారణం ఒక్కటీ లేదు.

(2) అల్ప సంఖ్యాకులైన ముస్లింలకు సమానత్వం రావడమే కాకుండా, మొత్తం సభ్యులలో మెజారిటీగా ఉండవలసిన హిందువులు మైనారిటీగా మారుతారు.

(3) కాంగ్రెస్ సమాన ప్రాతినిధ్యాని కంగీకరిస్తే, హిందువులలో చాలమంది గ్రోరావేతలవుతారు. కాంగ్రెసుసంస్థ చిన్నాభిన్న మవుతుంది.

(4) బ్రిటిష్ మంత్రులు కాంగ్రెసుతో రాజీ చేసుకోకుండా పోరేరు.

పైచేయి పటేల్‌వర్గానిది

చర్చలలో, పటేల్‌వర్గం నెహ్రూ ఆజాద్ వర్గాన్ని మాట్లాడకుండా చేయగలిగారు. ఆజాద్, నెహ్రూ లిద్దరూ సమాన ప్రాతినిధ్యం మంచిదేనని వాదించలేక పోయారు. ఇక, దానికొరకు వారు పోరాడ్డం అనేది అసంభవమైంది. వారు తమ కనుకూలంగా చెప్పిన కారణం ఒక్కటే: ఈసమస్యమీదనే సంప్రతింపులు విఫలం కాకూడదు. గాంధీజీ కూడా ఆజాద్, నెహ్రూలను బలపరుస్తూ మాట్లాడినప్పటికీ, పైచేయి పటేల్ వర్గానిదే అయింది.

అప్పటినుంచీ, పటేల్, వర్కింగ్ కమిటీలో ఏకాభిప్రాయం ఉందంటూ చెప్పసాగారు.

గాంధీజీ మొదటి నుంచీ బ్రిటిష్ ప్రణాళికను అంగీకరించడమే మంచిదని వాదిస్తున్నారు. సమాన ప్రాతినిధ్యం ఉండితీరాలని వైస్రాయి బ్రిటిష్ మంత్రులు పట్టుబడితే వర్కింగ్ కమిటీ సభ్యులు దాన్ని అంగీకరించటం కష్టమవుతుందని గాంధీజీ భావిస్తున్నారు. కాని బ్రిటిష్ ప్రతిపాదనలను మాత్రం అంగీకరించడం మంచిదని వాదిస్తున్నారు.

వైస్రాయి గాంధీజీల మధ్య సంప్రతింపులు జరిగినప్పుడు సమాన ప్రాతినిధ్యం విషయంలో కాంగ్రెసు వ్యతిరేకించదనే అభిప్రాయం ఆజాద్ కలిగించినట్లు వైస్రాయి చెప్పాడట. ముస్లింలీగ్‌వల్ల ఏకాంతావంతో ...ఉందని వైస్రాయి గాంధీజీ ...కాంగ్రెసు సమాన ప్రాతినిధ్యం విషయంలో తీసుకున్న వ్యతిరేక వైఖరిని మార్చవలసిందని గాంధీజీని కోరాడట

గాంధీజీ వైస్రాయి భవనంనుంచి తిన్నగా వర్కింగ్‌కమిటీ సమావేశానికి వెళ్ళాడు. ఆజాద్, తాను వైస్రాయితో మాట్లాడినప్పుడు తప్పు అర్థం వచ్చేటట్లు చెప్పినమాట నిజమేననీ, అది తన వ్యక్తిగతాభిప్రాయం మాత్రమేనని స్పష్టపరిచాననీ అన్నాడు.

నిన్న ఉదయం ఒక తీవ్రమైన మథన జరిగింది. పటేల్ ... వెళ్ళడానికి మూటలు కట్టమని నౌకర్లకు చెప్పారు. ఈ విషయం గాంధీజీతో చెప్పి రావడానికి వెళ్ళారు.

సమానప్రాతినిధ్యం విషయంలో గాంధీజీ గార్ని, వర్కింగ్ కమిటీ సభ్యులలో ఏ ఒక్కరుగాని, అంగీకరించినట్లయితే, వర్కింగ్ కమిటీ తప్పకుండా రెండింటిక్రింద చీలిపోతుందని పటేల్ గాంధీజీతో చెప్పారు. అందరికన్నా ముందు తాను రాజీనామా యిస్తానన్నారు.

(మిగతా 2 వ పేజీలో)

కార్మికుల కోర్కెలను తోసివేశారు

రైల్వే ఆర్థిక స్థాయిసంఘ తీర్మానం

1. రిట్రెంచిమెంటు కార్మికులకు సంబంధించిన సమస్య కాదు: 2. సంవత్సరానికి రు. 5 కోట్లు మాత్రం పెంచుతాం.

న్యూఢిల్లీ జూన్ 14

రైల్వే ఆర్థిక స్థాయి సంఘం, ఇవాళ కార్మిక సమస్యలను చర్చించి, ఈ క్రింది తీర్మానం చేసింది

"కార్మికులను పనిలోనుంచి తొలగించడమనేది చట్టంప్రకారం కార్మిక సమస్యల క్రిందికిరాదు. మర్ఫీకమిటీ రిపోర్టులో సూచింపబడిన సిద్ధాంతాలకు భిన్నంగా, కార్మికులను పనిలోనుంచి తొలగించినప్పుడు మాత్రమే, కార్మికుల మధ్యవర్తి పరిష్కారాన్ని కోరవచ్చు. కాని, ఇంతవరకు ఎక్కువమంది కార్మికులను పనినుంచి తొలగించవేలేదు. ఇప్పటికి 7 వేల మందిని మాత్రమే తొలగించారు. ఉచితంగా మాట్లాడితే, వీళ్ళు రైల్వే కార్మికులు కారనవచ్చు. కాని, ఇక ముందు ఎక్కువమంది కార్మికులను తీసివేస్తారనే భయం కార్మికుల్లో వుంది. పని గంటలు తగ్గాలనీ, విశ్రాంతి కావాలనీ, జీవిత ప్రమాణం పెరగాలని కార్మికులు కోరే ఇతర కోర్కెలకు ఈ భయమే కొంతవరకు కారణము.

"ఈ భయాన్ని పోగొట్టడానికి, ప్రజలకు వాస్తవ పరిస్థితులు తెలియజేయడానికి ఒక చిన్న అధికార కమిటీని నియమించాలి. అందులో కార్మిక సమస్యలతో సంబంధం కల అనధికారులుకూడా వుంటారు. ఇప్పుడు అవసరానికి మించి ఎంతమంది కార్మికులున్నారో, వారికి పనిచూపాలంటే, ఏ ఏ పద్ధతు లవలంబించాలో కూడా ఈ కమిటీ నిర్ణయిస్తుంది. పని గంటలు, సెలవులు వంటి విషయాలమీద మధ్యవర్తిత్వము గురించి ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చిన తర్వాతనే, ఈ కమిటీ ఏమైనా సూచించగలదు. అంతవరకు అదనంగా వున్న కార్మికులకు పనిచూపడానికి, దీర్ఘకాలంనుంచి సెలవు లేకుండా వున్నవారికి సెలవు ఇవ్వడానికి, ప్రభుత్వం కృషి చేయాలి

"సమ్మె నోటీసులో రైల్వేమెన్స్ ఫెడరేషన్ సూచించిన కోర్కెలు గొంతెమ్మ కోర్కెలు. ఈ కోర్కెలు తీర్చినట్లయితే, రైల్వేకార్మికులు తమతోటి ఇతరకార్మిక

(మిగతా 2 వ పేజీలో)

పటేల్ బెదరింపు

(1 వ పేజీ తరువాయి)

అప్పటినుంచి గాంధీజీ. సమాన ప్రాతినిధ్యాన్ని వ్యతిరేకిస్తూ వచ్చారు.

మౌలానా ఆజాద్ ఆరోగ్యం చెడిపోవటానికి కారణం. కొంతవరకు శారీరక పరిస్థితే అయినప్పటికీ, పై పరిస్థితులుకూడా తోడ్పడినట్లు మేము విన్నాము.

పటేల్ వర్గానికి చెందిన కృపాలినీ, పట్టాభిగారలు, "ఈవిషయంలో గాంధీజీ దిగివచ్చినప్పటికీ మేము మాత్రం తిరుగుబాటు చేస్తాం" అని బెదిరించినట్లు వార్త గూఢిగా తెలిసింది.

కాంగ్రెసు సమాన ప్రాతినిధ్యం విషయమై వర్కింగ్ కమిటీ సభ్యుల మధ్య జరిగిన చర్చలలో ఆజాద్, నెహ్రూలు పటేలు వర్గం యొక్క బెదిరింపులకు లొంగిపోయారు. హిందువులు తిరుగుబాటు చేస్తారనీ, కాంగ్రెసు విచ్ఛిన్నమవుతుందనీ, తాను రాజీనామా ఇస్తాననీ, పదే పదే చెప్పసాగారు.

గాంధీజీ హెచ్చరిక

గాంధీజీ ప్రార్థన సమయంలో, సామాన్య ప్రజలు పడే కష్టాలను వర్ణించారు.

"కోట్లకొద్ది ప్రజలు - హిందువులు ముస్లిములు - తిండిలేక, గుడ్డలేక నానాబాధలు పడుతున్నారు. కరువురాక్షసి వారికి యెదురుగా నిలబడి ఉంది. అన్ని పార్టీలవారు వీరిని దృష్టిలో ఉంచుకోవాలి." అని హెచ్చరించారు. ఒకవేళ రాజీ ప్రయత్నాలు విఫలమైతే, నిరాశతో కృంగి పోవద్దన్నారు.

దీని అర్థం, గాంధీజీ బ్రిటిష్ ప్రణాళికను అంగీకరించాలని కోరుతున్నట్లు అంతా భావించారు.

పటేల్-వేవెల్ సంభాషణలు

ఈవేళ సర్దార్ పటేల్ వైస్రాయిని కలుసుకున్నప్పుడు, 'వర్కింగ్ కమిటీ సభ్యు లందరిలోను పటేల్ తీవ్రంగా సమాన ప్రాతినిధ్యాన్ని వ్యతిరేకించుతున్నట్లు [illegible] వైస్రాయిచెప్పారట వైస్రాయి. సమాన ప్రాతినిధ్యం విషయంలో తామూ వ్యతిరేకినే అనీ, అయినా ముస్లింలీగ్ తాత్కాలిక ప్రభుత్వంలో చేరాలంటే సమాన ప్రాతినిధ్యాన్ని అంగీకరించవలసి యుంటుందనీ. చెప్పారట. ఈ యేర్పాటు తాత్కాలిక ప్రభుత్వం విషయంలో మాత్రమేననీ, భవిష్యత్తుకిది వర్తించదనీ. హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. పటేల్ జవాబు చెబుతూ, ఒకసారి దీని కంగీకరిస్తే, భవిష్యత్తులో తిరిగి యీ సమస్య వస్తుందన్నారు. 6 గురు ముస్లింలీగర్లు, 6 గురు కాంగ్రెసు సభ్యులు ఉన్నప్పుడు మైనారిటీ వర్గాలైన సిక్కులు, క్రిస్టియనులకు మాత్రమే ప్రాతినిధ్యం ఇవ్వడము న్యాయంకాదనీ, ఒక్క నిమ్నజాతి ప్రతినిధి, ఒకజాతీయ ముస్లిముకికూడాస్థానం యివ్వాలని పటేల్ అన్నారు. కాని, అప్పుడు సవర్ణ హిందువులు మైనారిటీగా తయారవుతారనీ, అందువల్ల దేశం అంతా కాంగ్రెసు వెనుక ఉండదనీ, వాదించారు. ఇట్టి స్కీమును తిరస్కరించడంవల్ల కలిగే బాధల కంటె అంగీకరిస్తేనే ఎక్కువబాధలు కలుగుతాయని తెలియజేశారు.

మూడు పార్టీల సమావేశం

చివరకు పటేల్ వైస్రాయికొక సూచన చేశారు. కాంగ్రెసు, లీగు, ప్రభుత్వ ప్రతినిధులు కలిసి కూర్చొని సిద్ధాంతాల జోలికి వెళ్ళకుండా వ్యక్తుల మంచి చెడ్డలు బట్టి ప్రభుత్వ సభ్యుల జాబితా తయారుచేయవచ్చు నన్నారు. దీని ప్రకారం లీగుకు 5 గురు సభ్యులు వస్తే, తనకేమీ అభ్యంతరం లేదన్నారు. వైస్రాయి కూడా దీనికి అంగీకరించారు. నెహ్రూకు, జిన్నాకు ఆహ్వానాలు పంపించారు.

నెహ్రూ హాజరవుతానని తెలియజేస్తూనే, కాంగ్రెసు తరపున మాట్లాడవలసిన వ్యక్తి మౌలానా ఆజాద్ అనీ. అయినా తాను కూడా ఆజాదుకు తర్జుమాలు చేయడానికి ఉంటాననీ తెలియజేశారు.

ఈ లోగా క్రిప్సు జిన్నాను కలిసి మూడు పార్టీల సమావేశానికి (కాంగ్రెసు, లీగు, వైస్రాయి) ఒప్పుకోవలసిందని కోరారు..... ఈ విధానం అవలంబిస్తే ఆఖరులో లీగ్‌కి 5 స్థానాలు లభిస్తాయని చెప్పారు.

ఈ మూడుపార్టీల సమావేశానికి కాంగ్రెసు తరపున ఆజాదు వస్తాడని కూడా చెప్పారు. వెంటనే జిన్నా, రావడానికి నిరాకరించారు.

క్రిప్సు - జిన్నా సంప్రతింపులు

ఢిల్లీ, జూను 14

జిన్నాతో క్రిప్సు మాట్లాడినప్పుడు. సమాన ప్రాతినిధ్యం విషయమై ముస్లింలీగు కొంచమైనా దిగిరావడాని కంగీకరిస్తుందా. లేకపోతే, మైనారిటీల ప్రాతినిధ్యం విషయంలో కాంగ్రెసుకు కూడా కొంత హక్కు ఉంటుందని లీగ్ హామీ ఇస్తుందా - అని అడిగారట. దీనికి జవాబుగా, జిన్నా 5 స్థానాలు తాత్కాలిక ప్రభుత్వంలో లీగ్‌కి ఉండితీరాలనీ, మైనారిటీల ప్రాతినిధ్యం విషయంలో కాంగ్రెసు, వైస్రాయి కలిసి నిర్ణయించుకోవచ్చునని తెలియజేశాడట.

లీగ్ వర్గాలు రెండు విధాలుగా ఆలోచిస్తున్నారు. ఇప్పటికే లీగ్ దిగివచ్చిందనీ, ఇక దిగిరావడం సాధ్యం కాదనీ, అలా జరిగితే లీగ్ అనుచరులంతా తమ నాయకుల వల్ల అసంతృప్తి ప్రకటిస్తారనీ-భావిస్తున్నారు. ఒకవైపు కాంగ్రెసు ఏమాత్రమూ దిగిరాకుండా ఉన్నప్పుడు లీగ్ మాత్రం ఎందుకు దిగి రావాలని వారు ప్రశ్నిస్తారు. రెండు. లీగ్ నాయకులందరూ, కాంగ్రెసు తప్పకుండా సమాన ప్రాతినిధ్యాని కంగీకరిస్తుందని ఆశిస్తూ వచ్చారు. కాంగ్రెసు, ముస్లింలీగు కలిసి తాత్కాలిక ప్రభుత్వాన్ని నడిపితే, ద్వేషాలు పోతాయని వాదించే లీగ్ సభ్యులు కూడా వర్కింగ్ కమిటీలో కొందరున్నారు. ఇలాచేస్తే మిగతా సమస్యలపైకూడా రాజీ జరగడాని కవకాశం ఉంటుందని వీరి అభిప్రాయం.

బెంగాల్ యూరపియన్లు తమ ప్రతినిధుల్ని ఎన్నుకోరట

కాని వోటింగులో పాల్గొంటారట

కలకత్తా, జూన్ 15

బెంగాల్ శాసనసభలోఉన్న యూరపియన్ గ్రూపు సభ్యులు సమావేశమై, తమ తరపున రాజ్యాంగ నిర్మాణసభకు ఎవరినీ ఎన్నుకోకూడదని తీర్మానించుకున్నారు. ఢిల్లీ సంప్రతింపులు విఫలంకాకుండా చూడ్డానికే ఈ నిర్ణయం చేసుకున్నారట. కాని, వోటింగ్ సమయంలోమాత్రం తప్పకుండా వోటుచేస్తారట. ప్రధాన రాజకీయపార్టీలు రెండూ ఏ ఒడంబడిక చేసుకుంటాయో, ఆ ఒడంబడికకు తాముకూడా బద్ధులై, దాని ప్రకారం వోటుచేస్తారట.

(8 వ పేజీ తరువాయి)

గుద్దును తప్పుపుచ్చుకొనేందుకే. బ్రిటిష్‌వాళ్ల లీగును బలపరుస్తున్నట్లు నటిస్తున్నారు.

కాంగ్రెస్, బ్రిటిష్‌కుట్రను భగ్నంచేయాలంటే, జిన్నా తన కోర్కెలను వదులుకొనేట్లు బ్రిటిష్‌మంత్రులద్వారా ఒత్తిడిచేయించడం కాదు కర్తవ్యం; కేవలంతుగా జాతుల స్వయంనిర్ణయహక్కును అంగీకరించి, అది ఆచరణలో ప్రజల నిర్ణయానికి వదిలివేయడం వల్లనే కాంగ్రెస్ బ్రిటిష్ కుట్రను భగ్నం చేయగలుగుతుంది.

ప్రస్తుత సంభాషణల ఫలితం ఏమి కానున్నప్పటికీ, కాంగ్రెస్ లీగు నాయకులు తమ ఆత్మ విధ్వంసకమైన రాజీధోరణివల్ల, సర్వస్వమూ బ్రిటిష్‌వాళ్ళ చేతుల్లో పెట్టారు. దీని వల్ల స్వాతంత్ర్యం రాదు.

కనుక, న్యాయమైన ప్రజా తంత్ర పద్ధతులమీద అందరూ ఐక్యమై, బ్రిటిష్ సామ్రాజ్య వాదులకు వ్యతిరేకంగా నిలబడవలసిన అవసరం ఎంతైనావుంది. మనలో ఉన్న విభేదాలను పోగొట్టుకొని, దేశంలోని పోరాట శక్తులనుకూడ గట్టుకొని. భారత స్వాతంత్ర్యంకోసం అంతిమ పోరాటానికి సిద్ధంకావడం మన కర్తవ్యం.

ఇక రాయబారాలకు అవకాశంలేదు

శ్రీ గురుస్వామి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

అందరికంటె మాత్రమేకాదు; సంఘంలో అందరికంటెకూడా వైస్రాయికి తెలుసు. యుద్ధంవల్ల వచ్చిన కష్ట నిష్ఠూరాలను పట్ల గురించిపాటు సహించడానికి కాక, రైల్వే కార్మికులు తమకుదాము ముందుకుపోవడానికి ప్రయత్నిస్తున్నారన్న మాట."

"రైల్వేకార్మికుల కోర్కెలనన్నింటినీ అంగీకరించినట్లయితే. అందువల్ల ప్రతి సంవత్సరం అదనంగా అయ్యేఖర్చు భరించడానికి రైల్వేల ప్రస్తుత ఆర్థికస్థితినిబట్టి అవకాశంలేదు. ఈ అదనపుఖర్చు సంవత్సరానికి రు. 78 కోట్లు వుంటుంది.

"జీతాల కమిషనుకు మధ్యవర్తికి వదిలి పెట్టిన విషయాల్లో మేమేమీ చెప్పదలచుకోలేదు. కాని, ఒక్క 1945-46 లోనే కరువు భత్యం క్రింద చౌకధరల క్రింద రైల్వేబోర్డు కార్మికుల సౌకర్యార్థం రు. 27 కోట్లు ఖర్చు పెట్టింది. ఇంతేకాక, రైల్వేలను పెంపొందించడానికై రైల్వేబోర్డు వేసుకున్న ప్లానులను అమలుజరపడానికి ఎంతో డబ్బుకావాలి కనుక, పెద్దపెద్ద కోర్కెలను అంగీకరించడానికేమీ డబ్బులేదు. కాని మధ్యవర్తి సూచనలు వచ్చేదాకా, ఈ విషయంలో ఏమీ నిర్ణయం చేయం."

రైల్వే కార్మికుల అరుగుదల ఎంపను గురించీ, నష్టీలను గురించీ ఎప్పటం అక్రమమని స్థాయిసంఘం అంగీకరించింది. జీతాల కమీషన్, సంవత్సరానికి రు. 5 కోట్ల చొప్పున పెంపకానికి వీలుగా సూచన లివ్వవచ్చుననీ. ఈ పెంపుదల 1945 జూలై నుంచి అమల్లోకి వస్తుందనీ. (ఈ ప్రకారం 1945 జూలై నుంచి 1947 మార్చి ఆఖరు వరకూ బోర్డుకు రు. 9 కోట్లు ఖర్చవుతుందనీ) స్థాయిసంఘం తీర్మానించింది:

ఈ మొత్తం కార్మికులకు ఖర్చుపెట్టినందు వల్లనే ప్రభుత్వ రివెన్యూలకుగానీ. బెటర్‌మెంటు ఫండుకుగానీ ఏమీ మిగలదనీ కార్మికులకు ఇంకా ఎక్కువ సౌకర్యాలు చెయ్యాలంటే రైలుచార్జీలు పెంచక తప్పదనీ స్థాయి సంఘం చెప్పింది.

*

న్యూఢిల్లీ, జూన్ 14

"రైల్వే ఆర్థిక స్థాయి సంఘం ప్రభుత్వానికి చేసిన సూచనల్లో వున్న తంతిక్కు కోరటిని ఒట్టి చూస్తే సమ్మె ఆపుచేయడానికి అంగీకరించవలెనిందిగా కార్మికులకు సలహాచెప్పడం చాలా కష్టం." అని అఖిలభారత రైల్వేమెన్స్ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ గురుస్వామిగారు ఇవాళ ఒక ప్రకటన చేసారు.

"ఈ ఆర్థిక స్థాయి సంఘం పరిష్కారాన్ని కోరుతున్నట్లు కన్పించడం లేదు. ఆర్థిక సంఘం చేసిన కొన్ని ప్రకటనలు కేవలం తప్పు. వీటన్నింటిని గురించి జనరల్ కౌన్సిల్ నిర్ణయాలు తీసుకుంటుంది.

"కార్మికులను పనిలోనుంచి తొలగించరాదనేది మధ్యవర్తి నిర్ణయానికి వదలిపెట్టవలసిన సమస్య కాదనిమనల తాహాతుకుమించి ఈ ఆర్థికసంఘం తీర్మానించింది. ఈ సంఘం కేవలం ఆర్థికస్థితిగతులకు సంబంధించింది; కాని, రిట్రెంచిమెంటు సమస్య మధ్యవర్తి నిర్ణయానికి వదలవచ్చునా లేదా అనే విషయంలో తీర్పు చెప్పే అధికారం ఈ సంఘానికి లేదు.

"ప్రస్తుతం విశాఖపట్నం పోర్టులో జరుగుతున్న సమ్మెవిషయంలో రిట్రెంచిమెంటు సమస్యను పరిష్కరించడానికి మధ్యవర్తిని నియమించవలసిందని మద్రాసు కార్మికమంత్రి శ్రీ వి. వి. గిరిగారు ఇండియా ప్రభుత్వంమీద ఒత్తిడితెచ్చినసంగతి ఈ సందర్భంలో ప్రజలు గుర్తుకు తెచ్చుకోవాలి.

రైల్వేమెన్స్ ఫెడరేషన్ చెప్పే దేమంటే. పెట్టుబడిదార్ల హక్కులు ఎలాఉన్నా; అవి అందరికీ న్యాయంకలిగే విధానానికి అడ్డురాకూడదు. తప్పుడురిట్రెంచిమెంటు విధానం ద్వారా కార్మికుల ప్రయోజనాలకు దెబ్బ తగిలితూంటే కార్మికసంఘాలు తమ బాధ్యతను మరచి, చూస్తూవుండలేవు.

"అరుగుదల పెంపు విషయంలో కార్మిక ఫెడరేషన్ చేసిన సూచనను అందించడానికి ఆర్థికసంఘం పూనుకొంది. కాని, కార్మికుల హక్కులను ప్రజల హక్కులను తృణీకరించింది. కార్మికులనూ ప్రజలనూ మోసగించే ఈ విధానాన్ని రైల్వేమెన్ ఫెడరేషను అంగీకరించదు.

"జూన్ 18 వతేదీన సమావేశం కానున్న కార్మికుల జనరల్ కౌన్సిల్ అన్ని విషయాలను తర్కిస్తుంది. ఇక దీర్ఘ రాయబారాలకు అవకాశంలేదు."

రైల్వేకార్మికుల కోర్కెలను మధ్యవర్తి పరిష్కారానికి వదలాలి:

శ్రీ వి. వి. గిరిగారి ప్రకటన

గుంటూరు జూన్ 14

రైల్వే కార్మికుల కోర్కెలు న్యాయమైనవని నేననుకొంటున్నాను. రైల్వేబోర్డుకు, కేంద్రప్రభుత్వానికి వారి కోర్కెలను పరిష్కరించే బాధ్యతవుంది.

"అవసరమయినా, మంచిమార్గం ఏమిటంటే; రైల్వే కార్మికుల కోర్కెలన్నింటినీ కూడ మధ్యవర్తి పరిష్కారానికి వదలిపెట్టి, సమ్మె జరక్కుండా తప్పించాలి. ప్రభుత్వం ఇందుకు తొందరగా ఒప్పుకొంటుందని ఆశిస్తాను." అని ఇవాళ మద్రాసు కార్మికమంత్రి శ్రీ గిరిగారు అన్నారు.

అవసర పదార్థాలను మాత్రమే రైళ్లు తీసుకపోతాయి

మద్రాసు, జూన్ 14

సమ్మె రావన్నది కాబట్టి, ఈలోపుగా ఆహార పదార్థాలను, అత్యవసర పదార్థాలను రైళ్ళమీద చేరవేసుకోవాలని. తదితరమైన సరకులను రైళ్ళు తీసుకుపోరాదని విశేషిస్తూ త్వరలో ఎం. ఎస్. ఎం. ఎస్. ఐ. రైల్వే అధికారులు ప్రకటించనున్నారని తెలుస్తున్నది.

కాంగ్రెసు లీగులు ప్రజాతంత్ర సూత్రాలు వదలివేస్తున్నాయి

ఒకరిపై ఒకరు కక్షకొద్దీ సామ్రాజ్యవాదుల చేతుల్లో అధికారం వదులుతున్నారు

జి. అధికారి

తాత్కాలిక ప్రభుత్వ నిర్మాణానికై జరుగుతున్న సంభాషణలు చివరి దశకు వచ్చేసాయి. సంభాషణల ఫలితం తెలియకముందే, ఈవ్యాసం వ్రాస్తున్నాము. కేంద్రంలో తాత్కాలిక ప్రభుత్వంఏర్పడినా, ఏర్పడక పోయినా, ఒక్కటిమాత్రం స్పష్టం: అధికారం బ్రిటిష్ ప్రభుత్వం చేతుల్లోనే వుంటుంది: ఇష్టం వచ్చిన నాటకమాడడానికి దానికింకా అవకాశముంది.

బ్రిటిషు పన్నాగం

వైస్రాయిచేతిలోనే సర్వాధికారాలు

రాజ్యాంగ నిర్మాణసభను ఏర్పరిచే విషయంలో బ్రిటిష్ మంత్రుల పన్నాగమేమిటో, తాత్కాలిక ప్రభుత్వ నిర్మాణంలోకూడా అదే పన్నాగం. ఇక్కడకూడా కాంగ్రెస్ లీగు విభేదాల నాధారంచేసుకొని, ఎవరికీ అధికారమివ్వ నిరాకరించి, వైస్రాయే అధికారం చేతబట్టడానికి తప్పుడు కారణాలు చూపుతున్నారు.

తాత్కాలిక ప్రభుత్వానికి అధినేతల ప్రభుత్వాని కుండే అధికారాలన్నీ వుంటాయని కాంగ్రెసుకు పోటిమాటలతో చెబుతున్నారు. ఈ తాత్కాలిక ప్రభుత్వం 1919 రాజ్యాంగ చట్టంక్రింద పనిచేయాలి. వైస్రాయికి వీటో అధికారం వుంటుంది. కాని, ఆచరణలో మాత్రం వీటో అధికారం సామాన్యంగా, కారణంలేనిదే ఉపయోగించబడదట.

తాత్కాలిక ప్రభుత్వంలో పెత్తనం చెయ్యడానికి కాంగ్రెసుకు అవకాశం ఇవ్వరు. కాంగ్రెసు లీగులకు సమాన అధికారం వుంటుందని లీగుకు వైస్రాయి చెప్పుతున్నారు. మధ్య వైస్రాయిచేతిలోనే అధికారమంతా (మొగ్గు) వుంటుంది.

తాత్కాలిక ప్రభుత్వంలో 4 గురు కాంగ్రెసు, 4 గురు లీగు, 4 గురు ఇతర మైనారిటీలువుండాలని బ్రిటిష్‌మంత్రుల తీర్మానం. కాంగ్రెస్ లీగు విభేదాలను పరిష్కరించడానికి చేసిన మధ్యవర్తి పరిష్కారంలాగానే ఇది పైకి కనిపిస్తుంది. కాని, నిజానికి ఇది, అధికారాన్ని వైస్రాయికి కట్టబెడుతుంది.

రాజ్యాంగ నిర్మాణసభను ఏర్పరచే విషయంలోను, తాత్కాలిక ప్రభుత్వ నిర్మాణంలోను, కూడా, బ్రిటిష్ మంత్రులే కారణా పుచ్చుకుంటున్నారు. రెంటిలోకూడా సామ్రాజ్యవాదుల ప్లానే నెగ్గింది. భారత స్వాతంత్ర్యాన్ని నిరాకరించారు. సంస్థానాల్లో నిరంకుశప్రభువుల పెత్తనానికి దోహదం చేశారు. ఎన్నడూ లేనంతగా, హిందూ ముస్లిం; కాంగ్రెసు లీగు విభేదాలను రెచ్చగొట్టారు.

భారతప్రజల స్వాతంత్ర్య విజృంభణ

భారతదేశమంతటా, ప్రజల్లోను, సైనికుల్లోను, అన్నివర్గాలలోను, అన్ని ప్రాంతాలలోను సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట శక్తులు తలెత్తుతున్న ఈనాడు, ఈ బ్రిటిష్ సామ్రాజ్యవాద ప్లాను జయించింది.

ఈ నూతనోద్రేకానికి తలమానికంగా భారతకార్మికవర్గం నిలుస్తున్నది. జీతాలు తెగ్గోసి, కార్మికులను తొలగించివేయాలన్న బ్రిటిష్ పెట్టుబడిదార్లకు వ్యతిరేకంగా, తమ జీవిత పరిస్థితులను పెంపొందించుకోవడం కోసం పదిలక్షలమంది రైల్వే కార్మికులు ఒక్కటై పోరాటానికి సిద్ధమవుతున్నారు.

తర్వాత, రాజుల నవాబుల నిరంకుశత్వపు సంకెళ్ళను తెగదెంచుకొని స్వాతంత్ర్యాన్ని సంపాదించు కోడానికి, కాశ్మీరులోలాగా, ఫరీదు కోటలోలాగా, సంస్థాన ప్రజలు ముందుకు వస్తున్నారు. పర నిరంకుశత్వంక్రింద [illegible] ప్రజాహృదయం [illegible] పోయింది. ఇవాళ సాయుధ సైనికులలో నవా, అన్నివర్గాలలోనూ విప్లవ జ్వాల ప్రజ్వలమానంగా వెలుగుతోంది. తిండి దొంగలకు దొంగవ్యాపారులకు స్థానం లేకుండా చేయడానికి, నూతన జీవితాన్ని నిర్మించుకోడానికి బ్రహ్మాండమైన పోరాటాల్లో పాల్గొనేందుకు వారందరూ సిద్ధంగా ఉన్నారు. ఇవాళ కాంగ్రెసు లీగుల వెనుకవున్న ప్రజాబలం ఈనైక్యానికి నిదర్శనం.

స్వాతంత్ర్యానికి గీటురాయి ఏమిటి? కాంగ్రెసు లీగుల పోటీ ఎక్కడికి తీసుకుపోతోంది; ఇలాంటి సమయంలో ఈపోరాట శక్తులన్నిటినీ కూడగట్టి, అంతిమస్వాతంత్ర్య పోరాటానికి తగిన పరిస్థితులు కల్పించడం మన కర్తవ్యం. కాని అలాంటి పరిస్థితులు మనప్రధానరాజకీయసంస్థలైనకాంగ్రెస్‌లీగులు మన అందరికీ శత్రువైన బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా వ్యక్తమైన కార్యక్రమాన్ని అనుసరించి పనిచేసినప్పుడే సాధ్యమవుతుంది. ఆ కార్యక్రమాన్ని ప్రతి దేశభక్తుడు తప్పక అంగీకరించి పాల్గొంటాడు. కార్యక్రమాన్ని కామ్రేడ్ పి. సి. జోషి తన వ్యాసంలో సూచించారు. (పక్క పేజీలో)

ఈ కార్యక్రమాన్ని ఏ దేశభక్తుడు కూడ కాదనజాలడు. దీన్ని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెసువారులూ, లీగులోనినాయకులు ప్రతి దేశభక్తుడూ అంగీకరించేటట్టి ప్రజాతంత్ర కార్యక్రమాన్ని అనుసరించి పనిచేస్తున్నారా లేదా గమనించాలని కోరుతున్నాము. కాంగ్రెస్‌వారులూ, లీగ్వాలు తామూ సామ్రాజ్య వ్యతిరేకులు. ప్రజాతంత్రానికి కావలసిన సూత్రాలు ఏవి అను కుంటున్నారో వాటిని కొలబద్దగా తీసుకొని, తమ నాయకులు రాజ్యాంగ సభ విషయంలోను, తాత్కాలిక ప్రభుత్వం విషయంలోను ఎలాంటి విధానం అవలంబించారో పరిశీలించవలసిందని కోరుతున్నాము.

తాత్కాలికప్రభుత్వం తాత్కాలికస్వతంత్ర ప్రభుత్వంగా పనిచేయాలని వారుపట్టుపట్టారా? వెంటనే బ్రిటిషు సైన్యాలు వెళ్ళిపోవాలని కోరారా? కేంద్ర ప్రభుత్వంలో సంస్థానాధిపతులు పాల్గొనరాదనీ, సంస్థాన ప్రజా ప్రతినిధులే పాల్గొనాలనీ గట్టిగా నిలబడ్డారా? సంస్థాన ప్రజాపోరాటాలనుగాని బ్రహ్మాండంగా చెలరేగుతూ ఉన్న సమ్మె పోరాటాలనుగాని వారు పూర్తిగా బలపరుస్తున్నారా? రాజ్యాంగ నిర్మాణ సభ, బ్రిటిషు వాళ్ళఆధిపత్యం లేకుండా, సర్వస్వతంత్రమైందిగా వుండాలని నొక్కిచెప్పారా? వైజ్ఞానికంగాను, భాషాప్రయుక్తంగాను సరిహద్దులను నిర్ణయించి అలాంటి ప్రతి రాష్ట్రానికీ, ఏయోజన వోటింగు హక్కుమీద ఆధారపడి సంపూర్ణ స్వయంనిర్ణయాధికారం వుంటుందనీ, మనలో మనం న్యాయంగా ప్రజాతంత్రరీత్యా ప్రవర్తిస్తామనీ ఏమైన హామీ ఇచ్చారా?

అసలు విషాదకరమైన విషయంఏమంటే, కాంగ్రెస్ లీగునాయకత్వాలు ఈ సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజాతంత్ర సూత్రాలకు కట్టుబడి పనిచేయలేదు. రెండూవాటికి వ్యతిరేకంగా తమ తమ ప్రత్యేకకోర్కెలను, లాభాలను సాధించడంకోసం ఎవరికివారుగా ఈ ప్రజాతంత్ర సూత్రాలను వదలివేసి బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో రాజీపడడానికి తయారవుతూ వచ్చారు. దీని ఫలితం-భారతీయులందరూ ఏకమై బ్రిటిష్‌మంత్రుల కుట్రను భగ్నంచేయడానికి బదులు, నేడు కనబడే దృశ్యం, బ్రిటిష్ పెత్తనం, భారత అనైక్యత; భారతీయులంతా చీలిపోయి, బ్రిటిష్ ప్రయత్నాల నన్నిటినీ విప్పలేకుండా చూస్తూ వూరుకోవలసిన భయంకర దృశ్యాలే ఇప్పుడు కన్పిస్తున్నాయి.

అఖిలభారత ముస్లింలీగు కౌన్సిల్ తీర్మానాన్ని బట్టి, కౌన్సిల్ రహస్య సమావేశంలో జనాబ్ జిన్నా ఉపన్యాసాన్నిబట్టి, లీగు నాయకత్వం అవలంబిస్తున్న పంథా ఏమిటో చూద్దాం.

రాజ్యాంగ నిర్మాణసభలో పాల్గొనడానికి లీగు తీర్మానం అంగీకరించింది ఇది ప్రజాతంత్ర సూత్రంమీదనా? కాదు. ఆరు ముస్లిం రాష్ట్రాలు తప్పని సరిగా బి. సి. గ్రూపులో చేరాలనే ప్రజాతంత్ర వ్యతిరేక సూత్రాన్ని ఆధారం చేసుకొని, ఇదే పాకిస్థాన్‌కు పునాదిగా తీసుకొని, లీగు సంతోషించింది కాని, బ్రిటిష్ సేనలు వెళ్ళాలని గానీ, సంస్థాన ప్రజల హక్కులను గూర్చి గానీ, రాజ్యాంగ నిర్మాణసభ సర్వ స్వతంత్రంగా వుండాలని గానీ ఈ తీర్మానంలో ఒక్క ముక్కలేదు. కౌన్సిల్ మీటింగు చర్చల్లో కొందరు లీగులోని తీవ్రవాదులు సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిస్తూ సవరణలు ప్రతిపాదించారు. దానిమీద జిన్నాగారు కోపపడ్డారు. ఆ సవరణలు మెజారిటీ వోటుతో వోడింపబడడం జరిగింది.

లీగు పంథా ఎంత అభివృద్ధి నిరోధకంగాను, గ్రుడ్డితనంగాను, రాజీకత్వంతోను వుందో చూడాలంటే, కౌన్సిల్ రహస్య సమావేశంలో జిన్నా ఇచ్చిన ఉపన్యాసం చూస్తే చాలు. బ్రిటిష్ సామ్రాజ్యవాదం తనకు మొట్ట మొదటి శత్రువనీ, తర్వాత కాంగ్రెసు అని ఇదివరకు జిన్నా అన్నారు. కాని, ఇవాళ ఆమొట్ట మొదటి శత్రువు మిత్రుడైనాడు; కాంగ్రెస్ మాత్రమే, మిగిలివున్న శత్రువట! ఎందువల్లనంటే - బ్రిటిష్ వాళ్ళు. ముస్లిం రాష్ట్రాలు బి. సి. గ్రూపుల్లో తప్పనిసరిగా చేరాలని నిర్ణయించి, జిన్నా పాకిస్తాన్‌కోసం పోరాటం కొనసాగించడానికి పునాది వేసిపెట్టారట!

పాకిస్తాన్‌కోసం పోరాటం ఎవరితో? ఇకముందు బ్రిటిష్ వాళ్ళతోకాదు. కేవలం కాంగ్రెసుతోనేనట!

రాజ్యాంగ నిర్మాణ సభకు స్వాతంత్ర్యం లేకపోవడం జిన్నాకు సంతోషంగా వుంది. ఎప్పటికప్పుడు ప్రతిష్టంభనలుతెచ్చి బ్రిటిష్ మధ్యవర్తిత్వంతో కాంగ్రెసుకు వ్యతిరేకంగా తన కోర్కెలు నెరవేర్చుకోవచ్చునని జిన్నా ఆశ పడుతున్నారు.

ఇక దేశరక్షణ సైన్యం-ఇవి భారత కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉండకుమంటే-అవి బ్రిటిష్ వాళ్ళ క్రింద ఉంటాయి. కాని, కాంగ్రెస్ క్రింద కాదని జిన్నా సంతృప్తి పడ్డాడు.

సామ్రాజ్యవాద ప్రజాతంత్ర కోర్కెలన్నిటిపై అడ్డుకొన్న పైధోరణితోటే ఇప్పుడు కాంగ్రెసుతో సమాన ప్రాతినిధ్యం కావాలని లీగు కోరడంలో బ్రిటిష్ వాళ్ళమీద ఒత్తిడి తెచ్చి, కాంగ్రెసుకు వ్యతిరేకంగా వైస్రాయి 'వీటో' అధికారాలను ఉపయోగించుకోవాలనే ధోరణే కన్పిస్తుంది.

ఇవాళ లీగు నాయకత్వం తన ఆశయాన్ని సాధించడానికని కాంగ్రెసు - బ్రిటిష్ ప్రభుత్వాల మధ్య ఘర్షణను ఆధారం చేసుకొని పనిచేస్తూ ఉంది. ఇలా పనిచేయడంలో కాంగ్రెసు నిర్మించిన సోదర దేశభక్తి ఐక్యమానికి వ్యతిరేకంగా బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో చేతులు కలుపుతున్నది. ఇది గ్రుడ్డితనం. ఆత్మవినాశకరమైన మార్గం.

ప్రస్తుత రాయబారాల ఫలితం ఏమికానున్నప్పటికీ, ఈ ధోరణి సామ్రాజ్యవాదం నుంచి హిందువులు, ముస్లింలు స్వాతంత్ర్యం పొందడానికి తోడ్పడకపోగా, అంతఃకలహాలకు అనివార్యంగా దారితీస్తుంది.

కాంగ్రెసునాయకుల్లో ప్రజాతంత్ర సూత్రాలు అదేవిధంలో వాటిని వదులుతూనే ఉంది. బ్రిటిష్ ప్లానులోని లోపాలను ప్రజాతంత్ర సూత్రాల నాధారంచేసుకొని కాంగ్రెసు ఎత్తిచూపింది. సంపూర్ణ స్వాతంత్ర్యం వెంటనే ప్రకటించాలి. వెంటనే బ్రిటిష్ సైన్యాలు వెళ్ళిపోవాలి. రాష్ట్రాల స్వపరిపాలన పునాదిగా ఒకే భారత యూనియన్ వుండాలి. రాజ్యాంగ నిర్మాణ సభకు సర్వాధికారాలు వుండాలి. సంస్థానాల్లో ప్రజాతంత్ర రాజ్యాంగం ప్రవేశపెట్టాలి. సంస్థాన ప్రజాప్రతినిధులు రాజ్యాంగసభలో పాల్గొనాలి. తాత్కాలిక ప్రభుత్వం రాజ్యాంగచట్టం అమల్లోకి వచ్చేదాకా, స్వతంత్ర ప్రభుత్వంలాగానే పనిచేయాలని కాంగ్రెస్ పట్టుపట్టింది.

అంతేకాదు. బ్రిటిష్ ప్లానులోని ప్రజాతంత్రానికి విరుద్ధమైన సూచనలను కాంగ్రెస్ తీవ్రంగా ఎదిరించింది. రాష్ట్రాలు తప్పనిసరిగా గ్రూపుల్లో చేరాలనే నిర్బంధాన్ని. సంస్థాన ప్రజా ప్రతినిధులకు స్థానంలేకుండా చేయడాన్ని, రాజ్యాంగ నిర్మాణసభ స్వాతంత్ర్యాన్ని అరికట్టడాన్ని, సమాన ప్రాతినిధ్యం మిషతో తాత్కాలిక ప్రభుత్వంలో వైస్రాయి 'వీటో' అధికారం వినియోగించే ప్రయత్నాన్ని— కాంగ్రెస్ తీవ్రంగా ఎదుర్కొన్నది.

కాని, తన కోర్కెలను సాధించడానికి కాంగ్రెసు అవలంబిస్తున్న పంథా ఏమిటి? కాంగ్రెసు తన సామ్రాజ్యవాద వ్యతిరేక పంథాను గట్టిగా కట్టుబడి, వైజ్ఞానికంగాను భాషాప్రయుక్తంగాను ఏర్పడే వివిధ జాతీయ ప్రాంతాలకు స్వయంనిర్ణయాధికారాన్ని అంగీకరించి ప్రజాతంత్ర పంథాలో ఇంకా ముందుకు సాగడంలేదు. తన సామ్రాజ్యవాద వ్యతిరేక సిద్ధాంతాలను కొంతవరకు వదులుకుంటూ జిన్నాను దెబ్బకొట్టడం కోసం, కాంగ్రెసు సామ్రాజ్యవాదుల సహాయాన్ని అర్థిస్తున్నది.

బ్రిటిష్ కుట్రను భగ్నపరచాలి

ముస్లింరాష్ట్రాలన్నీ తప్పనిసరిగా గ్రూపుల్లో చేరాలనే తమ నిర్ణయాన్ని బ్రిటిష్ మంత్రులు బాహాటంగా ప్రకటించారు. ఈ విధంగా కాంగ్రెసు లీగు కలహాలను తీరకుండా శాశ్వతంగా రెచ్చగొడుతూ, తమ స్వార్థాలను సాధించుకోవచ్చునని బ్రిటిష్‌వాళ్ళ కుట్ర. ఈ బ్రిటిష్ కుట్రను భగ్నం చెయ్యాలంటే, బ్రిటిషు సైన్యాలు వెళ్ళిపోవాలనే కోర్కెను సంస్థాన ప్రజలకు సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలనే వివాదాన్ని కాంగ్రెస్ వదులుకొన్నంత మాత్రాన బ్రిటిష్ కుట్ర భగ్నంకాదు. విజ్ఞానాన్ని భాషనుబట్టి ఏర్పరచ బడిన రాష్ట్రాలకు సంపూర్ణ స్వయం నిర్ణయాధికారాన్ని అంగీకరించడం ద్వారానే కాంగ్రెస్ బ్రిటిష్ కుట్రను భగ్నం చేయగలదు.

ఈ విధంగా పాకిస్థాన్ సమస్యను ప్రజాతంత్ర రీత్యా ప్రజల నిర్ణయానికే వదలిపెట్టవచ్చు. ఇందుకు కాంగ్రెస్ లీగులు సమ్మతించి బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా ప్రజాశక్తుల నన్నింటిని ఐక్యసంఘటనలో ఏకీకరించవచ్చు.

కాని, యివాళ బ్రిటిష్ మంత్రులు [illegible] తాత్కాలిక ప్రభుత్వంలో సమాన ప్రాతినిధ్యం వుండాలనే లీగు కోర్కెను బలపరుస్తున్నారు. "వీటో" అధికారాన్ని రద్దుచెయ్యడంగానీ, తాత్కాలిక ప్రభుత్వానికి పూర్తియైన అధికారం ఇవ్వడం గానీ బ్రిటిష్ మంత్రులు గిట్టరు. తమ ఈ

(మిగతా 8 వ పేజీలో)

కాంగ్రెసు లీగులు కలసి సర్వాధికారాలు గుంజుకోవాలి

ఐక్యతే బ్రిటిష్ ప్లానునుండి దేశాన్ని కాపాడగలదు

బ్రిటిష్ మంత్రులూ భారత నాయకులకూ జరుగుతున్న రాయబారాలు అభిరుచికరము వచ్చాయి.

★ వెంటనే బ్రిటిష్ సైన్యాలను పంపి వెయ్యాలి.

పాకిస్తానును పూర్తిగా అంగీకరిస్తే బ్రిటిషువారి యుద్ధ ప్లానులకువచ్చే అపాయాలనుంచి తప్పించుకోడానికి దానిని వినియోగించారు. కాని హిందూ మెజారిటీని గూర్చి భయపడే ముస్లిములను కూడా సంతృప్తిపరచేరీతిగా తయారుచేశాం అందరికీ మంచిగా, తమ ప్లానును దానికి స్వతంత్ర్య ప్రణాళికగా చెలామణి చేసుకోవాలని బ్రిటిష్ మంత్రులు చూసారు.

కాని వాళ్ళ ప్లానును జాగ్రత్తగా పరిశీలించిన కొద్దీ తాత్కాలిక ప్రభుత్వ నిర్మాణానికి అవసరం జరిగినకొద్దీ భారత ప్రజల్లో అనుమానాలూ ఆలోచనలూ హెచ్చాయి.

ఎలాగైనా బ్రిటిష్‌వాళ్ళు పోవాలి. ముందడుగు వేయడానికి అవకాశం కావాలి అని అందరూ కోరుతున్నారు. కాని, ఇవాళ పరిస్థితులు మన జాతీయ నాయకుల చేతుల్లో వున్నాయా? లేక, బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చేతుల్లో వున్నాయా? అదే ప్రధానమైన సమస్య.

రాజ్యాంగ నిర్మాణసభలో బ్రిటిష్‌సామ్రాజ్యవాదులదే పైచెయ్యి

కాంగ్రెస్ లీగు విభేదాలవల్ల బ్రిటిష్‌మంత్రులదే పైచెయ్యి అయింది. ఇవాళ కాంగ్రెస్ లీగులు బ్రిటిష్‌వాళ్ళముందు విడివిడి తమకోర్కెలను చెప్పుకుంటున్నాయి. ఇదే వాస్తవమైన పరిస్థితి.

కనుక, సామ్రాజ్యవాదులు రాయబారాల్లో ప్రతిదశలోను ఏమేమి నాటకాలాడారో గమనించడము మన కర్తవ్యం. బ్రిటిష్‌వాళ్ళ ప్లానును మనం గమనించినప్పుడే, వాళ్ళు దేశానికి ఏం చేస్తారో, ఏం చెయ్యబోతున్నదీ మనకు తెలుస్తుంది.

ఇక రెండోది— మన జాతీయనాయకుల్లో వున్న దౌర్బల్యాన్నికూడా గుర్తించాలి. అప్పుడే మన లోపాలను దిద్దుకొని, శక్తిసామర్థ్యాలనూ తెలివి తేటలనూ సంపాదించి, స్వాతంత్ర్యం సాధించగలం.

బ్రిటిష్‌వాళ్ళ నాటకం ఏమిటో వాళ్ళమాటల్ని బట్టే తెలుసుకోవచ్చును.

మన రాజ్యాంగ చట్టాన్ని నిర్మించుకోడానికి రాజ్యాంగ నిర్మాణ సభ ఒక సాధనమంటున్నారు. కాని వాస్తవానికి వాళ్ళే ఒక ప్రణాళిక తయారు చేశారు. రాజ్యాంగ సభలో దాని ప్రకారం హిందూ ముస్లిములను చీలదీశారు. రాజ్యాంగ సభలో సంస్థానాధిపతులను తెచ్చి కూర్చోబెట్టారు. దీని ఫలితం ఈ రాజ్యాంగ నిర్మాణ సభ ఏర్పరచబోయే భారత దేశపు యూనియన్‌లో సంస్థానాధిపతులదే పైచెయ్యిగా వుంటుంది. అంతే బ్రిటిష్ సామ్రాజ్యవాదులు తమ చేతుల్లో ఎప్పుడూ అధికారం వుండేటట్లు రాజ్యాంగ ప్రణాళిక ఏర్పరచడానికి, గ్యారంటీ చేసుకున్నారు.

బ్రిటిష్ ప్లానుకనుకూలమైన తాత్కాలిక ప్రభుత్వం

ఇక తాత్కాలిక ప్రభుత్వం సామ్రాజ్యవాదుల ప్లానులో ఒకభాగం. వాళ్ళ ప్లానుకు అనుకూలమైనవిధంగా దీన్నికూడ తయారుచేస్తారు. ఈ నాటకం ఇప్పుడే జరుగుతున్నది.

ఈ విషయంలో అప్పుడే వేవెల్ సంతానం పోగిస్తున్నారు. తాత్కాలిక ప్రభుత్వంలో ఎవరెందరు వుండాలనేది కాంగ్రెస్ లీగులు తెగరు. "నన్ను నమ్మండి. మీకిద్దరికీ అనుకూలమైన విధంగా నేనే నిర్ణయిస్తా" నని, రాజ్యాంగ నిర్మాణసభ విషయంలో బ్రిటిష్ మంత్రులు చేసినమాదిరిగానే బ్రిటిష్ వైస్రాయి తాత్కాలిక ప్రభుత్వవిషయంలోకూడ తన నిర్ణయాన్ని ఇద్దరిమీదా రుద్దుతాడు.

కాంగ్రెసువారిని 4 గురిని, లీగర్లను 4 గురిని, ఉభయపార్టీలకూ చెందనివార్ని 4 గురిని పెట్ట

మనలీలికలు సామ్రాజ్యవాదులకు పండుగ

కామ్రేడ్ పి. సి. జోషి

బ్రిటిష్ కుట్రలను భగ్నంచెయ్యాలి

రాజ్యాంగనిర్మాణసభద్వారా

ప్రధాన మాత్రాల్లో నాయకులకు ఆక్షేపణలేదు

కాంగ్రెసు - లీగులు కలసి పనిచేయడానికి మార్గమేమిటి?

బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా

రైలు కథ

మంకెర సత్యనారాయణ

★

("మా కొద్దీ తెల్లదొరతనము" మాదిరి)

వినుమీ - రైలుబండి కధను - రాబ
వినుమీ రైలుబండికధను

(1) మూరేండ్లు గడిచింది
పేరుగాంచిన మనదు
భారతావనిలోన - తంత్రి
దొరలు....రైలుబండ్లను వేసిరంది
వంట....తల్లిని దిగమింగిరంది
పల్లెదేశాన్ని కొల్లగొట్టారంది-వినుమీ

(2) పదితలంపు వేసి
దావిదలుగా తేసి
బంధించి పదవేసినారు
దొరలు....వారి మూటగ కట్టినారు
వారిని....రక్తాన్ని పిండేసినారు
ఓడలెక్కించారు
ఇంగ్లండు చేర్చారు వినుమీ

(3) ఇప్పటికి పెట్టుబడి
ఎనిమిదివందల కోట్లు
ఈదేశమున పెట్టిరంది
ఇంక....గుంజింది లెక్కచూడండి
వడ్డీ....మున్నదికోట్ల రొక్కమంది
పన్నెండొందలకోట్ల
పైన గుంజారంది - వినుమీ

(4) ఎండలను వానలను
ఎండుకుతడుస్తూను
బండదాకిని చేయుచున్న
గ్యాంగు....కూలీల జీతమోయన్న
నెంకు....పదమూడు రూపాయలన్న
ఎదుగు బొదుగూలేదు
ఇప్పటికంతేనన్న - వినుమీ.

(5) ఈ పాకు జీతంతొ
ఇల్లాల్ని పిల్లల్ని
ఏరీతి బ్రతికించునయ్య
వాని....ఇబ్బంది లేమందునయ్య
కట్ట....ఇక్కడలేదు చూడుమయ్య,
పొట్టకన్నములేదు
పూరిగుడిసే కాపురము - వినుమీ

(6) మండు టెండల్లోన
మంటకెమురుగవిలిచి
మలమలా మాడిపోయున్న
ఇంద్ల....డైవర్లగతి చూడుమన్న
బొగ్గు....వేసెవారిని గాంచుమన్న
రక్తమాంసములుడికి
రక్కని బొగ్గయిరన్నా - వినుమీ

(7) దండి ఉద్యోగాల్లా
మొండి దొరలంతాను
రెండు వేలకు పైగ వుంది
నేన....వేలకు ధనము లాగుచుంత్రి
మనల....ఏమగలనూ తేసిరంది
ఈపీన బాపుకొను
డెట్లొ చూడాలంది - వినుమీ

(8) యుద్ధకాలములోన
పెద్దకరువులు వచ్చి
యుద్ధపు క్షేమ లడుగ. వారు
ఏదో....కళ్ళపిళ్ళను తుడిచినారు
ఇపుడు....పనిలేదు పొమ్మంటున్నారు
మూడులక్షల వయ్యో
ఊడబీక మన్నారు - వినుమీ

(9) మెత్తని కత్తులతొ
కుత్తుకలు కోస్తుంటె
మేలుకొని కూలీలినాడు
కదలి....పదిలక్షలా దండునేడు
సమ్మె....గట్టుచున్నా రదుగో చూడు
పరప్రభుత్వపు గుండె
పగిలెరెండుగ నేడు - వినుమీ.

(10) నక్కజిత్తుల తెంధాల్
టక్కరెత్తులుచూడు
సమ్మెంచగా ప్రజలనీకు
దొంగ....మాటలెన్నో కూస్తున్నాడు
కరువు....కరువువల్లయి లెట్లంటాడు
సమ్మెతేస్తే ప్రజలు
చచ్చిపోతారంటాడు - వినుమీ.

(11) రైళ్ళాగితే కరువు
రగిలిపోతుందంటు
రంకె వేస్తున్నారు నేడు
కాని....రైల్వే కూలీగోడు వినడు
అతడు....తిండికావాలంటున్నాడు
తిండి పెట్టక కరువు
తెచ్చింది వేంధాలె - వినుమీ

(12) మూలధనమునపెట్టి
ముప్పురాదాదంటు
మూటగట్టుకుంటాడంట
వాడి....కాత సంపాదించాడంట
ఓడ....లెక్కించి తీరుతాడంట
పైవారి జీతాల్లో
పైసాతగ్గించదంట-వినుమీ.

(13) కార్మికులకు ప్రజకు
కలతలెన్నో పెంచి
కార్యాన్ని సాధించ నీడు
దొంగ....వేషాలెన్నో వేస్తున్నాడు
ఆట....కాశీవా చెప్పుచున్నాడు
తెలివికొని యాత్రల
మెలగాలోయి నేడు వినుమీ.

(14) కార్మికుల పోరాటం
కడుపుకోసమె కాదు
గడియించు స్వారాజ్యమోయి
దాని....ఘనత తెలియాలోయి భాయి
విజయము....స్వాతంత్ర్యపోరాటమోయి
అగ్నిజ్వాలలుచూచి
హడలారు దొరలోయి - వినుమీ

(15) అందరన్నలు తమ్ము
లందించవలె చేయి
ముందునకు సాగిరావోయి
చేత....నైన సాయము చేయుమోయి
వీడు....సామలూరిని చూపుమోయి
సమ్మె విజయగు జయము
సాధించగలదోయి - వినుమీ

చిన్నకథ

సమ్మె! సమ్మె!!

పి. లక్ష్మీకాంత మోహన్

పెంకుగట్టిన ముఖాన్ని చిట్లించి, తడియాటు నోటితో నువ్వున పుమ్మేసాడు రంగన్న.

"యామిటిదోయ్ గురుగునా! తువ్వె వ్వుపూ చిరచిరమంటావు?" నో పదికాని గ్యాంగ్‌మన్ అడిగాడు.

"ఏకేంది లేదోయ్! మా మరదలు దుక్కల్లేవుంది యెత్తుకొచ్చి ఎదీ వ్వుంటి పి యొదలకి 'ప్రేమ' లేకుండా పడి వుంది." రంగన్న మోటపదసమాధేసు తపటి తిరి కందానే.

"దాని కేంది లేవోయ్! యెవడో వియ్యంటి నాయంటి నాయాళ్ళ చప్పిరే వుద్ది నోళ్ళకి కూచెట్ట లేనోడెవుడోయ్! దానికేంది లే!" నడుముకి చేతులుపెట్టి నొప్పిరోగాలు కొంటూన్న నో ముసలితాత పక్కేసు

తొమ్మిదిమంది కుబేరులు

బట్టల వ్యాపారం మీద పెత్తనం చేస్తున్నారు!

బెంగాల్ ప్రజలు దిగంబరులౌతున్నారు

బెంగాల్‌లో వస్త్రవ్యాపారాన్ని చేతబట్టుకొని, ప్రజల్ని దిగంబరుల్ని చెయ్యడంలో బ్రిటిష్ ప్రభుత్వానికి తొమ్మిదిమంది తోడ్పడుతున్నారు. వీళ్ళ మొహాలు చూడండి. ఆ తొమ్మిదిమందిలో ఐదుగురు పెద్దలు.

1. సర్ బదరీదాస్ గోయెంకా
2. బి. ఎం. బిర్లా
3. సర్ ఎ. ఎచ్. ఘజ్నవీ
4. ఎం. ఎం. ఎ. ఇస్పహానీ
5. ఆర్. ఎల్. నొపానీ

1945 లో గవర్నర్ కేసీ తంత్రానవం రోజుల్లో ఈ తొమ్మిది మంది బంది పోటు దొరలు బెంగాలు బట్టల కంట్రోలు బోర్డుగా తయారైనారు.

ప్రభుత్వ ఉత్తరువుల ప్రకారం ఈ బోర్డు పనులు :

(1) బట్టల టోకువ్యాపారులుగా పని చెయ్యడం;

(2) మిల్లుబట్ట సేకరణను ఏర్పాటు చెయ్యడం;

(3) రాష్ట్రంలో టోకు వస్త్రాల పంపకం చెయ్యడం.

కనీ విని ఎరుగని లాభాలు

ప్రభుత్వం స్వయంగా కొని పంపకం చేయాలంటే డబ్బు లేకపోవడంవల్ల ఈ పని అంతా పెద్ద వ్యాపారస్థులకు ఒప్పజెప్పవలసి వచ్చిందని కేసీగారూ, ఆతని తోపాటు ప్రభుత్వమూ చెప్పారు.

కాని, పేచీలు పెట్టడం బిర్లా, గోయెంకా లకు బాగా తెలుసు. మొత్తం రు. 80 లక్షలు మాత్రం పెట్టుబడి పెట్టారు బట్టల కంట్రోల్ బోర్డు అక్రమించారు. అసలైన "మాకు డబ్బులేదు. మీరు డబ్బిస్తేనేగుద్ద వస్తుంది" అని ప్రభుత్వంతో పేచీ వేశారు.

కేసీ మోకాలొంగి వచ్చింది. ఇంపీరియల్ బాంక్, వీరికి కొట్లకొలది అప్పు లివ్వడం మొదలుపెట్టింది.

ఈ విధంగా రు. 80 లక్షల పెట్టుబడితో వీరు వంవత్సరానికి రు. 1 కోటి 6 లక్షలు లాభాలు తీస్తున్నారు. (సంవత్సరంమీద తిరిగే రు 30 కోట్ల వ్యాపారంలో నూటికి రు 3½ లు చొప్పున వీరికి లాభం రావాలి.)

ఈ విధంగా గవర్నరు కేసీ, గోయెంకా—బిర్లా గ్యాంగులు ఒక బంగారపుమూట కట్టి పెట్టారు. నూరు రూపాయల పెట్టుబడికి నూటపాతిక రూపాయల లాభం !

దీనిఫలితం బట్టలకరువు

బెంగాల్ ప్రజల వస్త్రాన్ని వీళ్ళు ఇంత దబ్బు చేసుకుంటున్నా ఈ గుత్త వ్యాపారస్థుల ఆశ అంతకంతకూ పెచ్చుపెరిగి, చివరకు వస్త్ర సేకరణ పట్టీ దూలకుమై తోయింది.

తలా 2¾ గజాల ఇవ్వడానికి తగినంత బట్టను (1,32,435 బేళ్ళు) గత ఆరు మాసాల్లో ఈ కంట్రోల్ బోర్డు సేకరించింది. దీని ప్రకారం సంవత్సరానికి మనిషికి 5½ గజాల గుడ్డ వస్తుంది. అంటే, లోగడ ఏర్పరచిన 10 గజాల కోటాలో సగం మాత్రమే !

ఆరు నెలల్లో అందులో దాదాపు సగం పంపకం చేశారు. అంటే, బెంగాల్ ప్రజలకు తలాగజంపాతిక వచ్చిందన్నమాట!

కంట్రోల్ బోర్డు పెత్తనంక్రింద జరిగే వస్త్ర సేకరణలోను పంపకంలోను ప్రతిచోటా లంచాలూ, లాభాలూ!

వెయ్యివిధాలుగా, ఈ తొమ్మిదిమంది దొంగలూ డబ్బు దోచుకుంటున్నారు:

కంట్రోల్ బోర్డు నడవడానికి బెంగాల్ ప్రభుత్వం సంవత్సరానికి రు. 6 లక్షలు గ్రాంటు ఇస్తుంది. ఈ మొత్తం పెద్ద పెద్ద జీతాల రూపంలో ఈదొంగల బొత్తులకు చేరుతుంది.

• ఇందులో మేనేజరు పేరిట జె. డి. మెహతా అనే బిర్లాతొత్తుకు నెలకు రు. 3 వేలు ముడతాయి. న్యాయశాఖోద్యోగి పేరిట డా॥ శ్యాంప్రసాద్ ముఖర్జీ సోదరుడైన ఉమా ప్రసాద్‌కు నెలకు రు. 1500 లు గిడతాయి. ఇదీ తంతు.

• ఇతర రాష్ట్రాల్లో వస్త్రాలు కొనడంకోసం తమ తొత్తులనే కొనుగోలు ఉద్యోగులుగా నియమించారు. వీళ్ల కమిషనే కాకుండా కంట్రోల్‌రేట్లకివ్వకుండా దొంగలాభాలు కూడా తీస్తారు.

• ఇక పంపకందార్లు ఉన్నారంటే, వాళ్ళు ప్రభుత్వానికి కంట్రోల్ బోర్డుకి బంట్లు.

కంట్రోల్ బోర్డు వ్యాపారమంతా గోయెంకా గారి 'స్టాండర్డ్ జెనరల్' బిర్లాగారి 'రూబీ' ఇస్పహాన్‌గారి ఈస్టరన్ ఫెడరల్ ఇన్సూరెన్సు కంపెనీలలో బీమా చేయబడింది.

తమ దిగంబరత్వానికి సిగ్గుపడి, కొంపల్లో తలదాచుకొంటున్న బెంగాల్ స్త్రీలు పురుషులు ఈ కుబేరులకు బలిఅవుతున్నారు.

ఈ బోర్డు అంతరించాలి

ఇది గవర్నరు కేసీ బిడ్డ ఈ భూతాన్ని పెంచి పెద్దచేశారు. కాని ఆ కేసీ పరిపాలన పోయింది.

లీగు మంత్రివర్గం, ఇస్పహానీలకు గాక ప్రజలకు సహాయం చేయగోరితే, ఈ లాభాల షట్టును మూయించాలి.

— పీపుల్స్ ఏజ్ నుంచి

చదవండి

పురిటిగదిలోనుంచి కెవ్వున కేక వినవస్తుంది. బైట పిల్లలు, పెద్దలు ఒక్క గెంతు వేస్తారు. "పాపాయి పుట్టింది, పాపాయి పుట్టింది." అని ఎంతో సంతోషంతో చప్పట్లు చరుస్తారు. "అప్పు గండం గడిచింది" అంటుంది పెద్దమ్మ.

"పాప పెరుగుతూంది....పాకుతూంది.... తప్పటడుగులు వేస్తోంది'.... కొట్టు కొబ్బరి కాయ" అంటారేగాని, పుట్టుకనుంచి ఎలా పెరుగుతోంది, ఏయే మార్పులు వస్తున్నాయి, దానికి కారణాలేమిటి .... ఇవి యెంతమందికి తెలుసు ?

ఈ రహస్యాలన్నీ అందరికి తెలియాలి. చెప్పేది అర్థమయేటట్లు ఉండాలి.

ఈ కొరత తీరిపోతుంది. ఎన్నోబొమ్మలు వున్నాయి. చదవండి!

పాపా పీ పుట్టు	0—4—0
పాపా పీ పరిణామం	0—6—0

ప్రజాశక్తి ప్రచురణాలయము

మొగల్రాజపురం : : బెజవాడ

మా దుఃఖాలిక తీరవా?

బెంగాల్ ప్రధానికి ఒక గృహిణి లేఖ

[తిండిలేదు, బట్టలేదు - మళ్ళీ బెంగాల్లో కరువుపరిస్థితు లేర్పడ్డాయి. ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇప్పటికప్పుడే బస్తాబియ్యం ఏబరు. 150 ల దాకా లేచింది. ఆ ధరకైనా అసలు బియ్యం దొరకడంలేదు.

బెంగాల్లో కేసీ ప్రభుత్వం పోయి, సుహ్రావర్దీ (లీగు) ప్రభుత్వం వచ్చింది. కాని, పరిస్థితులేమి బాగుపడలేదు. ఇంకా విషమిస్తున్నాయి. కిరణ్ శంకరరాయ్ మొదలైన కాంగ్రెస్ నాయకులు ప్రజావసర సమస్యలలో ప్రభుత్వానికి తోడ్పడుతామని, అందుకు ప్రభుత్వం అవకాశం ఇవ్వాలని కోరారు. ఇదీ ఇవాళటి బెంగాల్ పరిస్థితి.

శ్రీమతి మీనారాయ్ చౌదరి అనే ఒక గృహిణి బెంగాల్ ప్రధాని సుహ్రావర్దీకి ఈక్రింది లేఖ వ్రాసింది. ఆమెది ముర్షిదాబాద్ జిల్లా మలీహాటి గ్రామము.

ఈ లేఖకు సుహ్రావర్దీ ఏమి సమాధానం వ్రాశారో ఇంకా తెలియదు. కాని, ఈ లేఖమాత్రం బెంగాల్ జీవితాన్ని కళ్లకుగట్టినట్లు చూపుతుంది.]

★

అయ్యా!

ముర్షిదాబాద్ బర్ద్వాన్ జిల్లాల సరిహద్దుల హిందువులూ ముస్లిములూ కలిసి వున్నారు. మావూరు (మలీహాటి) స్టేషను కుత్తరంగా రెండు మైళ్ళలో వుంది. ఒకసారి చూసిపోండి.

చాలామంది వరివయసులోవున్న స్త్రీలు తమ బిడ్డలను చేతబుచ్చుకొని, గుంపులుగా వెళ్ళుతూ మీకు త్రోవలోనే ఎదురుపడతారు. ఎక్కడికి పోతున్నారో వాళ్ళను అడగండి. దక్షిణాదివైపు చూసుకోడానికి పోతున్నామని మీకు జవాబు వస్తుంది. మీరుకూడా వాళ్ళ వెంటనే పోతే మీకు తెలుస్తుంది. వాళ్ళు కలకత్తా వీధుల్లో చచ్చిపోయిన వాళ్ళను తోడుగా పోతున్నారని.

ఇక మీరు ఊళ్ళోకి వస్తారా, అంటే, గొడ్ల కొట్టాలన్నీ వట్టిపోయి కన్పిస్తాయి. కలకత్తా వాళ్ళకు ఇక్కడి ఆవులన్నీ ఎప్పుడో అమ్ముడు పోయాయి. ఇంకా, ఊళ్ళో ఎవరి దగ్గరనైనా కొద్దిగా ఆవులు మిగిలి వున్నట్లయితే, అవికూడా బయానా పుచ్చుకొన్నవాటే. ఇక్కడి గొల్లలంతా ఎక్కడికి పోయారో యెవ్వరికీ తెలియదు.

పిల్లలంతా పాలు లేక చచ్చిపోయారు. ఇంకా మిగిలిన వాళ్లెవరైనా వుంటే, వాళ్ల మనుష్యుల పిల్లల్లా వుండరు.

జమీందారు కుటుంబం వారి పావడికి పోతే, అక్కడ మీకు రెండుమూడు వందలమంది కన్పిస్తారు. వాళ్ళంతా పొలంలేని రైతులు. జమీందార్ల దగ్గర భూమి కౌలుకు తీసుకోవాలని వచ్చారు.

ఇంకా కొద్దిరోజుల్లోనే వర్షాలు పడతాయి. కనుక, వాళ్ళకు భూమికావాలి. ధాన్యంకూడా అప్పుగా కావాలి. ఇవ్వగలవాళ్ళు జమీందారులే. వాళ్ళకే మావూళ్ళో 300 ల ఎకరాల భూమివుంది.

వాళ్ళకే కనుక దయలేకపోతే, రైతు కుటుంబాలకు వేరే దిక్కు యేముంది ? ఎన్తులతో చచ్చిపోవలసిందే!

వాళ్ళు, ఏభూమిని సాగుచేసుకొనే హక్కు కోసం జమీందారీబాబుల కాళ్ళముందు సాష్టాంగపడుతున్నారో, ఆ భూమి ఒకనాడు వాళ్ళదే. రెండు మూడేళ్ళక్రితం, తిండిలేక, రసఫూర్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో జమీందార్ల పరంచేశారు.

మీకు వస్తే, తగు జాగర్తలు తీసుకుని మరీ రండి. ఊళ్ళోప్రజలు కలరాతో చనిపోతున్నారు. వీరి ప్రక్కన అరిటాకులు కప్పి మామూలు పేవరు కప్పి శవాలు వదిలివేసి నావి గాలరా వదికంది. బ్రతికున్నవాళ్ళు శవాలు కప్పడానికి గుడ్డలేకపోతే, చచ్చినవాళ్ళ శరీరాలను కప్పడానికి ఎక్కడినుండి వస్తుంది ?

మా పూళ్ళో ఇద్దరు డాక్టర్లున్నారు. ఒకాయన కలకత్తాలో 'ఎల్. ఎం. ఎఫ్.' చదివాడు. అంటే, ఏ అరవై ఏళ్ళక్రితమో. ఆయన కలకత్తాలోని ఒక ప్రఖ్యాత హాస్పటలులో [illegible] మీద 'అప్రెంటిస్' చేశారు. ఇక రెండో ఆయన హోం — పేరు పెట్టుకున్న హోమియోపతి డాక్టరు.

వాళ్ల ఊళ్ళో ఉండటంవల్లనే, వచ్చేముందు రోగులకు ఏదైనా మందు దొరకుతున్నది తెలియకపోతే రోగులు, మందుకోసం వాళ్ల కోసం, దాదాపు వచ్చేరి.

మీరు మావూరు వచ్చేటట్లయితే, (తప్పక రండి). కాస్తముందుగా తెలియజేయండి. ఎందుకంటే, వాళ్లిద్దరూ విద్యార్థులు ఇంటిదగ్గరే చదువు చెబుతూ వుంటారు. ఇంటిగుడ్డ కట్టుకొని ఆయన చదువు చెబుతూవుంటే, దినమొలంతో కూర్చొని అప్పుడు నేర్పుతుంటూ వుంటారు. ఎప్పుడన్నా బయటికి పోయేటప్పుడు కట్టుకోడానికి ఆయనకు ఒక్కటే ధోవతివుంది. వాకు పాపారేదు. కాని, నేను లోపల వుండవలసిందే. దినమొంతోఎలా బయటికివచ్చేది!

మా యింటిదగ్గర మీకు ఒక కప్పు టీ ఇవ్వగలం. కాని అదీ బెల్లపు టీ. పంచదార తెచ్చి వెల్లించేది అరవారే. అందువల్ల, ఆహార కమిటీ లెక్కల్లో మమ్మల్ని మూడో తరగతి క్రింద వేశారు. కాబట్టి మాకు పంచదార తెచ్చుకొనే తాహతులేదు.

మావూళ్ళో రొగ్గుకోటా నెలకు మూడు మణుగులు. కాని ఎప్పుడూ బొగ్గుదొరకదు. జిల్లాబోర్డు రోడ్డుమీద మీరు కాస్సేపు వుంటే, బుక్కకొందిబొగ్గు మీకు కనిపిస్తుంది. మూడు రూపాయలన్నర ఇస్తే, ఒకమణుగు బొగ్గు కొనడం ఏమంత కష్టంకాదు.

అయ్యా, ఈ దుఃఖాలెన్నటికి తీరవా ? మా భర్తలకూ బిడ్డలకూ కడుపునిండా తిండి పెట్టడానికి ఎవ్వరు నోచుకుంటాం ? జమీందారులు పాదాలముందు సాష్టాంగాలకు అంతంలేదా ? భూమిలేని రైతులకు భూములిచ్చేటి వస్తాయి?

(లేవరేతరుపాయి) కావట్టి మనహక్కుల్ని మన సెక్రటరీ చెప్పినట్లు సంపాదించాలి. అప్పుడు అందరికీ మంచిదిగాదూ!" చెమట బిందువుల్తో తళతళమంటున్న ఆ వల్లవి ముఖాల్ని ప్రశ్నించారు రంగప్ప.

"కోరతారో అవనమ మంచిదిగాదని!"

"వమ్మే, వమ్మే, వమ్మే !" అందరూ బిగ్గరగా అరచారు.

రైలుపట్టాల టిక్కు .... టక్ .... మని కొట్టుపిరుమకొని అలోచనా పూర్వకంగా మాపాలు రంగప్పవంక. ముఖాకారే చెమట తుడ్చుకొని అట్లాంబీద చింతించి, తలెత్తి మౌనంతో, పిక్కాను ఊపాలు పెట్టాడు రంగప్ప.

అల్యూమినియం కార్మికుల ఆదర్శ కోఆపరేటివ్ సొసైటి

సంవత్సరంలో 20 వేల రూపాయల లాభం

రాజమండ్రి అల్యూమినియం కార్మిక సంఘ వార్షిక నివేదిక

నిరుడు ఏప్రిల్ 21,22 తేదీలలో మహాసభ జరిగేనాటికి మన సంఘంలో 600 సభ్యత్వముంది. యిప్పుడు సంఘ సభ్యత్వం రెట్టింపుకు పెరిగింది. 1200 మందివున్నారు.

ఈయేడు 16 జనరల్‌బాడీ సమావేశాలు, 22 వర్కింగుకమిటీ సమావేశాలు, యివికాక కార్మికులకూ— యజమానులకూ మధ్య వచ్చే తగాదాలపరిష్కారార్థం ప్రత్యేకకమిటీ సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాల్లో ఆర్థిక, రాజకీయ సమస్యలపై చర్చలు జరిగాయి.

మార్చిలో జరిగిన శాసనసభా ఎన్నికల్లో జనరల్ నియోజకవర్గంలోనూ, రైల్వే, వాన్‌యూనియన్ లేబరు నియోజక వర్గాల్లోనూ జనరల్‌బాడీ నిర్ణయంప్రకారం కమ్యూనిస్టు అభ్యర్థులకు సహాకారమిచ్చాం.

విరాళాలు

యూనియన్ సభ్యుడు కాళ్ళ సన్యాసి చనిపోయినప్పుడు వారి కుటుంబానికి మన సంఘసభ్యుల్లో కొందరు పందరూపాయల విరాళం ప్రోగుచేసియిచ్చారు. చర్చిపేట్‌రోళ్ళ కార్మికుల యిళ్ళు కాలిపోయినప్పుడు రు. 10 లు, జట్లకార్మికుల సమ్మెనిధికి రు. 616 లు, గుంటూరు పొగాకు కార్మికుల సమ్మెకు రు. 80 లు గుంటూరు ప్రెస్ కార్మికులకు రు. 10 లు చిట్టివలస కార్మికుల సమ్మెకు రు. 25 లు విరాళమిచ్చాం. ఇవికాక కమ్యూనిస్టు పార్టీనిధికై 1945 డిసెంబరులో కామ్రేడ్ సుందరయ్యగారికి వెయ్యిన్నూట పదహార్లూ, కామ్రేడ్ జోషీకి పార్టీనిధికై వెయ్యినూటపదహార్లూ విరాళమిచ్చాం. ఈ విరాళాలను సంఘసభ్యుల వద్ద, అల్యూమినియం వర్తకులవద్ద, ఇతర సానుభూతిపరులవద్ద వసూలుచేసియిచ్చాం.

రాష్ట్రంలోని యితర అల్యూమినియం కార్మిక సంఘాలు

ఏలూరు, వరంగల్లు, వంగోలు, బెజవాడ, [illegible]ని అనకాపల్లి - విజయనగరం మొదలైన పట్టణాల్లో అల్యూమినియం కార్మిక సంఘాల పరిస్థితి పరిశీలిస్తూ, వారిసమస్యల పరిష్కారించుటకూ మన సంఘంనుండి సంపూర్ణ సహాకారమిచ్చాం.

కో-ఆపరేటివ్ సొసైటీ స్థాపన

మన సంఘ సభ్యుల సహాకారంతో కార్మికుల అభివృద్ధికోసం పాటుపడుటకై 1944 సంవత్సరం ఏప్రిల్ ఒకటో తేదీన కో ఆపరేటివ్ సొసైటీ ప్రారంభించబడింది. అయినా దినదిన మూ గండాలు రావటంమూలంగా 1945 ఏప్రిల్ 1వ తేదీనాటికి రెండు కొలుములతో పని ప్రారంభించాం. వాటాదార్ల సంఖ్య 250 నుంచి 450 దాకా పెరిగింది. షేరుధనం రు. 3900/-ల నుంచి రు10,000/-లకు పెంచగలిగాం. కోటా సకాలంలో యివ్వక ప్రభుత్వం సొసైటీ అభివృద్ధికి అడ్డుపడుతున్నా, ఆందోళనవల్ల 20 టన్నుల అల్యూమినియం షీట్లు పొందగలిగాం. ఎన్ని గండాలువచ్చినా ఈసంవత్సరంలో మనకార్మికుల సొంత కో ఆపరేటివ్ సొసైటీ కంపెనీకి రు 20000 లు లాభం సంపాదించగలిగామని తెలుపుటకు సంతసిస్తున్నాము. రాజధాని మొత్తంమీద అల్యూమినియం చేతి పరిశ్రమ సహకార పద్ధతులపై దినదినాభివృద్ధి నొందించుచున్న కార్మిక సహకార సంఘ కంపెనీ మన కంపెనీయే అని చెప్పుటకు కూడ గర్విస్తున్నాము. కంపెనీని అభివృద్ధి పర్చుటకై 9 వేల రూపాయలు ఖర్చుపెట్టి కొత్త వర్కుషాపును కట్టించాం. కో ఆపరేటివ్ రిజిస్ట్రారు శ్రీ సత్యనాధన్ బి. ఏ. యస్. గారు యీ వర్కుషాపుకు ప్రారంభోత్సవం చేశారు. యిప్పుడు కామ్రేడ్ సుందరయ్యగారు పనికి ప్రారంభోత్సవం చేస్తారు. మన కంపెనీ పరిపాలనను సహకారశాఖ వారుకూడ అభినందించారు. సహకారసంఘాభివృద్ధికై చక్కటి కృషిచేసిన సొసైటీ ప్రెసిడెంటు కామ్రేడ్ గురివిర్లి నర్సింహులుగారినీ సొసైటీ స్థాపనకై కృషిచేసిన కామ్రేడు ఏలూరు మధ్వారావుగారినీ సొసైటీ మేనేజరు శ్రీ శర్మగారినీ తదితర సొసైటీ ఉద్యోగుల్ని యీ సందర్భంలో అభినందించవలసివుంది.

పట్టుకార్మికుల కో ఆపరేటివ్ సొసైటీ

ఈ సంవత్సరం మన పట్టుకార్మికులు కూడా ప్రత్యేకమైన కో ఆపరేటివ్ సొసైటీ కంపెనీని ఏర్పాటు చేసుకున్నారు. ఈ కంపెనీకి కావలసిన ముడిసరుకులు, పట్టు మన కంపెనీయే మజూరీ కంపెనీద్వారా యిస్తోంది. కంపెనీని స్థాపించుకొన్న ఆరు నెలలకే వీరికి రు 600 ల లాభం వచ్చింది.

సాధించిన విజయాలు

సంఘ కృషివల్ల యీ సంవత్సరం రెండు పర్యాయాలు మజూరీలను హెచ్చుచేయించుకోగలిగాం. పోత, మట్టు మజూరీలు మొదటి దఫా రు. 4-4-0 నుంచి రు. 5-0-0 లకూ రెండోదఫా రు. 5-0-0 ల నుంచి రు. 8-0-0 లకూ తర్నికి మొదటినుంచి రు. 13-0-0 ల నుంచి రు. 15-0-0 లకూ, రెండోదఫా రు. 15 లనుంచి రు. 24 లకూ కొట్టుడుకు మొదటిదఫా రు 0-12-0 నుంచి రు. 1-4-0 కూ, రెండోదఫా రు. 1-4-0 నుంచి రు. 2 లకూ, మెట్టిపనుపుట్టే పని మజూరీకి మొదటిదఫా అణాలనుంచి పదణాలకూ, రెండోదఫా పదణాలనుంచి రూపాయికి, చక్రం మజూరీ ఫుల్‌కు మొదటి దఫా 0-9-0 నుంచి 0-10-0 కూ, రెండో దఫా 0-10-0 నుంచి రు. 1-4-0 కూ, పుత్తరింపుకు పదణాలనుంచి 0-14-0 కూ, రెండో దఫా 0-14-0 నుంచి రు 1-8-0 కూ మన సంఘ కృషివల్లనే హెచ్చింది.

తర్ని పనివారికి కావలసిన బద్దలు అరపూస ఎమెరీ పేపరు, మూసె, అముడము, పూసలు మొ॥ వాటిని కొన్ని కంపెనీల్లో వర్తకులు యివ్వటంలేదు. ఈ సంవత్సరం యీ సమస్యపై తీవ్రాందోళన చేసి అన్ని కంపెనీల్లోనూకూడ ప్రజల్ని వర్తకులే భరించునట్లు చేయగలిగాం, పోతపనివారికి తూనికలో 20 తులాలు, తర్ని పనివారికి పదితులాలు మిగిలిన యెడల తూనికలో వేసి వద్దునే వేలాగున చేయగలిగాం.

తర్ని, మట్టు, పోత పనివారికి రు 50/-లు బోనస్ దేవారికి రు. 30/-లు, మట్టి పనిచేవారికి రు. 16/- బోనసులు యిప్పించగలిగాం. పట్టుపనివారిలో పెద్ద పనివాళ్ళకు రు. 40 లు, చిన్న పనివాళ్ళకు రు. 10 లు, తీగపనివారికి వారి వారంయొక్క అదాయ మొత్తాన్ని బోనసుగా యిప్పించగలిగాం. పట్టు పనివారిలో పెద్ద పనివారికి రెండుమంచి మూడు రూపాయలకూ, చిన్న పనివారికి రూపాయినుంచి రెండు రూ. లకూ మజూరీ హెచ్చు చేయించగలిగాం.

వారసెలవు యొక్క సమస్యరించి ఆదివారం సెలవులు వచ్చాయి. దెబ్బలుతగిలిన పనివారికి కొంతవరకు రైల్వే సౌకర్యం పొందగల్గుతున్నాం. 1945 సెప్టెంబరు 16 వ యినాము లడుగుతున్నామని వర్తకులు కంపెనీలను లాకౌటుచేస్తే ఆందోళనచేసి వెంటనే తెరిపించుకోగల్గాం. ఈ యేడు వర్తకులు - కార్మికులమధ్య కొంత వరకు సామరస్యం ఏర్పడింది. సమస్యలపై రాయబారాలు పంపినప్పుడు సకాలంలోనే న్యాయంగా పరిష్కరించబడ్డాయి. ఏదైనా సమస్య వచ్చినప్పుడు సంప్రదింపులకై వర్తక సంఘంమన ప్రతినిధికూడ పిలుస్తోంది.

పరిశ్రమాభివృద్ధి

ఈ సంవత్సరం అల్యూమినియం వస్తువులకు డిమాండు విపరీతంగా హెచ్చింది. అంచేత ఇదివరకు పరిశ్రమను వదిలిపెట్టినవారు, కొత్తవారుకూడ అల్యూమినియం పనులు నేర్చుకుంటున్నారు. సహాకారసంఘ కంపెనీలేకాక, ముగ్గురేసి కార్మికులు చొప్పున మజూరీ కంపెనీలు పెట్టుకోటానికూడ అనుమతించాం. యిలా అనుమతి యిచ్చినటువంటి 15 కంపెనీల్లోనూ 10 కంపెనీలు మన సొసైటీ మజూరీకే పనిచేస్తున్నాయి.

మనలక్ష్యం

"ఇన్ని విజయాలు సాధించినా మనకార్మికుల శ్రేయస్సుకై యింకెన్నో సాధించుకోవాల్సివుంది. మన ఆదాయం పూర్వం కన్నా ఎక్కువైనా వర్తకుల దగ్గర బాకీ పెరిగాయన్నందిని తప్పించుకోలేక పోతున్నాం. రాబోయే నాలుగుమాసాల్లోనూ మనం 'అప్పు' అనేది లేకుండా చేసుకోవాలి. మన అవసరాలకై శ్రీఘ్ర సొసైటీలను స్థాపించుకొని ఆర్థిక సహాయం పొందాలి. కంపెనీలన్నీ

నవభారతి గురుకులము

రాజమండ్రి

ప్రారంభం జూన్ 24. రమణీయమైన ప్రకృతి సౌందర్యము— పరిశుభ్రమైన భోజన వసతియు— విశాలమైన క్రీడాస్థలము— ప్రముఖులైన ఉపాధ్యాయగణమును గల్గి విద్యార్థుల విద్య— క్రమశిక్షణ— ఆరోగ్యములయందు ప్రత్యేక శ్రద్ధ గైకొన బడుచున్నది.

ఆంధ్రమెట్రిక్యులేషన్ పరీక్షకు విద్యార్థులను తయారు చేయును— 12 సంవత్సరములకు తక్కువ వయస్సుగలబాలురకు మాత్రమే స్థానములున్నవి. వివరములకు, కరస్పాండెన్సుకు స్టాంపు లకా బిళ్ళలు పంపుడు.

చీపురుపల్లి తాలూకాలో ధాన్య సేకరణలోని అవకతవకలు

చీపురుపల్లి, జూన్ 8

ధాన్యసేకరణలో కొందరు గ్రామోద్యోగులు లేవనాదేవళ్లు, [illegible] రైతులను బాధిస్తున్నారు.

తిండికి చిత్తవాలకు వ్యవసాయ [illegible] లకు మిగల్చకుండా కొల్లగొట్టి వసూలు [illegible] చేయించడం కాక రైతుల [illegible] [illegible] దాలు చేయుటకుగాను గొడ్లను [illegible] బనాయిస్తున్నారు. రైతులు చెప్పేది విని [illegible] కొంటుండానే తలకొక రు 10 లు [illegible] విధిస్తున్నారు. ఉదాహరణకు మొన్న [illegible] వారంలో ఒక్క రొంగ గ్రామంలోనే [illegible] మందిపై, రు 600 లు జరిమానా విధించా[illegible] యింకనూ కేసులావుచేసి మొ॥ గ్రామ [illegible] రైతులపై నిర్బంధ జరుగుచున్నది. గ్రామోద్యోగులనుంచి పెద్ద ఉద్యోగుల వరకు [illegible] వ్యతిరేకులైన వారిపై కేసులు పెట్టడం [illegible] యింది.

రైతుకు పండిన పంటనంతా బ్రోకర్లు చేస్తూ కావలసిన ధాన్యానికి కొద్ది [illegible] కొమ్మంటున్నారు పై అధికారులంత [illegible] మెప్పుకూ, వర్తకులకు లాభం చేకూర్చి [illegible] లకూ గ్రామాధికారులు యిట్టి పనికి పూను[illegible] కొంటున్నారు. రూపాయికి 9 శేర్ల చొ[illegible] రైతుల దగ్గర ధాన్యం తీసుకొంటారు. తిరిగి కొనుక్కోవాలంటే రూపాయికి అరుశేర్లు మాత్రమే యిస్తారు. దీని మూలంగా రైతులు చాల నష్టపడుతున్నారు. కాబట్టి ప్రభుత్వం యిట్టి అక్రమ పద్ధతులను అపుచేస్తూ న్యాయమైన సమాల్ప పద్ధతిని అమలు జరిపించాలి.

ప్రభుత్వ బోనసులు

మద్రాసు, జూన్ 8

మద్రాసు ప్రభుత్వం ఈ క్రింది విధంగా ప్రకటించింది:—

జూన్, జులై మాసాలలో 'ప్రభుత్వానికి కాని, సేకరణ ఏజంట్లకుగాని ధాన్యాలు విక్రయించినవారికి యిచ్చే బోనసును ప్రభుత్వం నిర్ణయించిందని, అరో తేదీ ప్రభుత్వ ప్రకటనలో తెలియచేయబడినది. ఇందువల్ల ధాన్యంధర పెరుగుతుందనే అభిప్రాయంతో మిల్లులలో ధాన్యాన్ని సరిగా ఆడటంలేదని మాకు తెలియవచ్చింది. ఈ బోనస్సు ఒక్క ఉత్పత్తిదారులకే చెందుతుందని, బియ్యాన్ని అదే మిల్లులకు నిమిత్తంలేదని ప్రభుత్వం హెచ్చరిస్తున్నది.

జూన్, జులై మాసాలలో తమ మిల్లు మొత్తాలను ప్రభుత్వానికి అందజేసి, బోనస్ సంపాదించ దలచినవారు తమ తమ ఫిర్కాలలోని వస్లయి ఉద్యోగులకు, వ్రాత మూలకంగానో, స్వయంగానో ఆ విషయం తెలియజేయాలి.

తమ ధాన్యం ఏ రకమైనదో యెప్పటి అందజేయగలరో కూడా వీరు తెలియజేయాలి. ఈ వివరాలు తెలిసిన వెంటనే, ఫిర్కా వస్లయోద్యోగి తన కామందు ఏజంట్ల ద్వారా ఆధాన్యాన్ని గ్రామధరప్రకారం వెంటనే కొనివేసే ఏర్పాటు జరుపుతారు. విక్రయం పూర్తికాగానే కామందు ఏజంటు వ్యవసాయదారునికి "ఇ" ఫారంలో ఒక రశీదు ఇస్తారు. వ్యవసాయదారుడు ఈ రశీదు [illegible] వచ్చేటట్లు చూసుకోవాలి. అటువిమ్మట [illegible] దును ఫిర్కా వస్లయి ఉద్యోగి [illegible] తీసుకువెళ్ళి ఆయన చిరునామా [illegible] అప్పుడు రశీదును తహసీల్దారుకు [illegible] ఆయన తాలూకా ఆఫీసులోగాని [illegible] వస్లయి ఆఫీసు ద్వారాగాని [illegible] ఏర్పాటుచేస్తారు.

ఫ్యాక్టరీ యొక్క త్రిండికు వచ్చేలాగు [illegible] వెలుపలు వుండి విశాలమైన [illegible] వుండేలాగున మనం ప్రయత్నించాలి.

జూన్ 27

★

పొగబండి నడిపేటి పనివాడా
బెగువతో నిలువరా నావాడా
కొండల్లా లోయల్లా
మండు యెండల్లోన
పొగసెగకి సెగవానకి
నొగిలిపోతున్నావు
హక్కులను సాధించు పనివాడా
చిక్కులేదనుకోకు నావాడా
నిలువు దోపిడిజేసి
నీచెమట ఫలితాన్ని
కొల్లగొడుతూయున్న
తెల్లప్రభువులమీద
సాగించుదీక్షతో పోరాటం
జయమందు వరకొత్తే పోరాటం
బొందిలో ప్రాణాలు
విలచి వుండేదాక
నీవు నమ్మినదెంత
విలబెట్టి మొనకట్టు
విలిచి పోరాడేటి పనివాడా
విను మరచిపోలేము మావాడా
జూను యిరువదియేడు
నదిరేయి మొదలుగా
మెలకువలో నీవుండి
విలచి పోరాడాలి
సమ్మె "నియాయుధం" పేదోడా
ఉమ్మడిగ పోరాడు పనివాడా
వేలాది మైళ్ళుగా
వ్యాప్తిగల రహదార్ల
గావవిద్రావేశ
స్థబ్దతా రూపాన్ని
పొందమన్నాయిగద పనివాడా
ముందుండి పోరాడు నావాడా!
జీవితపు కోర్కెలకె -
తావేమి లేకుండ
పదమూడు రూకలకె -
పనిసేయమండాడు
పనికులకు యండయో బెంపాలు
ముందుకొళ్ళకు వేయు దండాలు
అకొన్న సింగమన -
ఫీకొన్న దీనారు
పదిలంషలా సేన -
పార్లదీకి విల్చి
శక్తి జూపగ సాగుచున్నా...
ముక్తిమార్గము జూపనున్నా...
పెట్టుబడిపై పడ్డ -
సుట్టగా చెల్లించి
...ట్ల ...ఫంబంత -
...టకాయిస్తా చేసి
దప్పెలేదంటాడు బెంపా...
'అర్పసొర్తా'ని యిచ్చె జీతాలు
-ఇతవి 'యర్పసొర్తా' యిచె జీతాలు
సెలవు లభ్యంబౌకె -
జన్మకొక శివరాత్రి
పనినుండి తొలగింప -
పెద్దవార కణమైన
ఇదియేటి న్యాయంబు పనివోడా
తుదిదాక పోరాడు నా వాడా!
కార్మికులలో నేడు -
కలయికే లేదంటె

— కోగంటి గోపాలకృష్ణయ్య

(మిగతా 8 వ కాలంలో)

రైల్వేమెన్ ఫెడరేషన్ ఆదేశానుసారం రైల్వే కార్మికులు సమ్మె చేసేదినం జూన్ 27వ తేదీ సమీపిస్తున్న కొద్దీ రెండూ. రైల్వేబోర్డులకు గాభరా మొత్రవుతు...క్కు వవుతున్నయి. దొంగ లెక్కలమీద దొంగ లెక్కలను ప్రకటిస్తూ అబద్ధ ప్రచారాలను యెంత ...గా సాగిస్తే అంత యెక్కువగా తమ ...కు బలపడుతుందని కుంటు న్నారు. రైల్వే కార్మికుల కోర్కెలను దక్కగా మోసాలు పెట్టవచ్చుని ...ద్ది నమ్మకంతో వున్నారు. అందుకనే రైల్వే బోర్డుయొక్క ఆదాయ వ్యయాలకు సంబం ధించిన లెక్కల విషయమై రోజుకొక అబ ద్ధపు ప్రకటన చేస్తూ. రైల్వేల కమిషనర్ యేమర్సన్ రైల్వేబోర్డులో ఒకరి తరువాత ఒకరు ఎదురు బెదురు లేకుండా దొంగలెక్క లను ప్రకటిస్తున్నారు.

రైల్వే బోర్డుకు నరిదర్శించి ...చ్చింపటు రు. 100 కోట్లు ఎక్కడ నావాలో?

కార్మికులు జీతాలను పెంచమని అడిగి నప్పుడల్లా యిబూమ్లు ఆ కోర్కెను నిరాక రించేటందుకు సహజంగా వన్నే వన్నాగ మేమిటి! లాభాలు పడిపోయినవి. వ్యాపా రం మందగించింది నష్టాలు యెక్కువవు తున్నాయి. అని దొంగలెక్కలను చూపటం. అనేక సమ్మెల సందర్భాలలో నియమింప బడిన కన్సిలియేషన్ శేక అర్ బ్రిటిష్ ...

రైల్వే బోర్డు ప్రచార వ...

కార్మికుల కసిస...

కోట్లు మూటగట్టి బోర్డు...

...తున్నాయి అని వితండవాదన చేసింది. రోడ్డురాయి కార్లలో తిరుగుతూ. క్యాంపు లకు వెళ్ళవలసి వచ్చినప్పుడు. ... పన్ తంగా మొదటితరగతి పెట్టెల్లో పోతూ. పంకాలకింద. అనేక యిమ్మల్లో నివసిస్తున్న వుంటూ. వచ్చిన కాగితాలమీద సంతకాలు పెడుతుంటే యీ అధికార్లకు వేలకువేలుగా వున్న జీతాలను తగ్గిస్తే కష్టనష్టాలు నాశనమవుతయ్యాట! హా స్వార్థపరమైన వాదన.

...పెట్టవచ్చు. రైల్వేబోర్డువారు "పనర్నిర్మాణం" కార్మికుల కోర్కెలను నిరాకరించేం దుకు సాకుగా అనే.

రైల్వే బోర్డువారి మర్యాదిపద్దులు

జాతీయ ...

రైల్వేబోర్డుపై

సమ్మె చేయువ...

...బొంబాయి ... 11

అఖిలభారత రైల్వే ఫెడరేషన్ ... కార్యదర్శి సంఘ సభ్యుడు శ్రీ డి. ఎస్. ... శాస్త్రిగారు ఇలా ప్రకటిస్తున్నారు:

"కొందరు రాజకీయ నాయకు ... సమ్మెను ...

...ంతా అబద్ధాల పుట్ట

...ర్కెలను నిరాకరించి

...క్షించడానికి పన్నాగాలు

క్రింద దిగ కోస్తాను ఆకవనతి లేనివారు తమ వస్తున్న వ్యాపారాలలోనే అపరిమితమైన అద్దెలు పెట్టి ప్రయాణాలు యింట్లలో నివసిస్తు న్నారు. ప్యాసులు విషయంలో అధికార్ల ...

...ముందర తమ కోర్కెలను చెప్పుకోవున్నారు. స్పష్టమైన తీర్మానాన్ని సూచించవున్నారు. ఫెడరేషన్ ప్రతినిధులు చెప్పే తాత్కాలిక పరిష్కారాలిటిగాను. రు. 25 ల కనీసజీతం. రు. 100 ల కంపెన్ సేటరీ అలవెన్సు. 250. అలాగు జీతాలు పొందేవారికి 10 రూపాయల హెచ్చింపు మొదలైన కనీస కోర్కెలను కోరారు. వీటిని నిరాకరిస్తూ. మినియల్సుకు రు. 18 ల కనీస జీతం. ...

...నింతవరకు ఒత్తిడి వచ్చిన్నా ...గం వచ్చింది.

కన్సిలియేటరీ బోర్డును నియమించింది. ఫెడరేషన్ ప్రతినిధులంపు వచ్చి యీ బోర్డు ...

...నాయకులు

ఒత్తిడి తేవాలి

...పల్సి కోరడంకాదు

కాదు. కార్మిక పరిష్కారానికై సూచిం చిన షరతులమధురా. రైల్వేబోర్డు త్రోసి పచ్చింది. అందువల్లనే ఫెడరేషన్ సమ్మెకు నిర్ణయం తీసుకోవలసి వచ్చింది.

కార్మిక రథం

★

కదిలిందోయ్ కదిలింది
మహారథం కదిలింది
ఎర్రజెండ ధ్వజమెత్తుక
ఎర్రజ్యోతి వెలిగించుక
అనువజాడ కదిలిందోయ్
అనువగుండె కరిగిందోయ్
క్రామికు లార తురివ్వగ
విజయభేరి మ్రోగిందోయ్
జయజయ జయధ్వానంతో
డొగ్గులోన పొగంలోన
మ్రగ్గిపోయి మరియయ్యు
పీడలోన విప్పులోన
ఆరుగాల మరిగిపోయి
రక్తమంత పరుయిద్రాగ
శక్తిలేక బొమికలన్న
పీడదోకదు రధంలోన
సారధిగా వున్నాడోయ్ -
నానెత్తురు త్రాగిత్రాగి
నాకుత్తుక తరగనున్న
పీడలనే నోర్చనవి
కరమున ఖడ్గముబూని
నానెత్తురు గ్రక్కుమంటు
నాకుత్తుక విడవమంటు
విశ్వమంత అందమంత
విరోధుల నెదిరించాడోయ్ -
దౌర్జనింది గుద్రుపెట్టె
స్వార్థపరుల అర్కాళకు
కుతంత్రుల మంత్రాలకు
స్వతంత్ర రథమిక ఆగదోయ్
ఆగదోయ్ యిక యిక
ఆగదోయ్ —
సాగుతుంది సాగుతుంది
సాగరమే పొంగిపోయి
గిరులెల్లస్ కరిగిపోయి
నదులెల్లను కలగిపోయి
చండకరుడు మండిపోయి
మిన్నుమన్ను ఏకమయ్యి
కన్నుచెదర కదిలిందోయ్
కార్మికరథం కదిలిందోయ్ —
సాగుతుంది సాగుతుంది
విజయభేరి మోగుతుంది!
ఎర్రజెండ ఎగురుతుంది
ఎర్రచుక్క మెరుస్తుంది
శ్రమజీవుని శరీరాన
స్రవిస్తుంది కపోటరక్తం
రథం నడిపే ఓ "రధికుడ"
తిరుగులేదీ ఉరవడించు
విజయమింక మనదేనోయ్
దిగ్విజయమింక మనదేనోయ్
మనదేనోయ్ మనదేనోయ్

— మాచినేని వెంకటేశ్వర్లు

(1వకాలం తరువాయి)

పొంగిపోతాదెంతా -
పొంచికూర్చున్నాడు
అవరరుద్రుడు నిద్ర లేవాలోయ్ -
తొలిదెబ్బతేశక్తి చూపాలోయ్
పీడుపోరాటంబు -
న్యాయమైనదటంచు
కూలి రైతూలంత -
కూటమిగ నిలిచారు
పొగబండి నడిపేటి పనివాడా
బెగువతో నిలువరా నావాడా -

కాశ్మీర్‌లో నిర్బంధ విధానం రద్దుకావాలి

ఢిల్లీ, జూన్ 11

ఈ వేళ అఖిలభారత సంస్థాన ప్రజల మహాసభ కాశ్మీర్ పరిస్థితులపై క్రింది తీర్మానం గావించింది:

"సంస్థానాలలో, సంస్థానాధీశుని యాజమాన్యంక్రింద బాధ్యతాయుత పరిపాలనకై పనిచేయడమే అఖిల భారత సంస్థాన ప్రజామండలి ఆశయం. ఇదే కాశ్మీర్ జాతీయ మహాసభ ఆశయంకూడా. ఈ ఆశయానికి వంగాంధించి సంతవరకు ... మార్పు జరగనంతకాలం, దాని ప్రజానమే పనిచేయాలి. సంస్థానాధీశులూ బ్రిటిష్ ప్రభుత్వమూ కలిసి పూర్వంచేసుకున్న ఒడంబడికలు రద్దుకావాలని సంస్థాన ప్రజామండలి కోరుతోందంటే, పై ఆశయానికది ఏవిధంగానూ విరుద్ధంకాదు. ... సంస్థాన ప్రజల ప్రమేయం లేకుండానే రెండుపార్టీలమధ్య (బ్రిటిష్ ప్రభుత్వం, సంస్థానాధీశులు) జరగడంవల్ల, పూర్తిగా అవి రద్దుచేయబడాలని చాలకాలంనుంచి ఈ మహాసభ కోరుతూంది. ఈ ఒడంబడికలకు యూరోపియన విలువనిమిలేదు. బాధ్యతాయుత పరిపాలన అంటే, ప్రజలకే సర్వాధికారాలు ఉండాలని అర్థం. అటుతర్వాత, ఎలాంటి రాజ్యాంగం ఉండాలో నిర్ణయించుకోవలసింది ప్రజలు.

"సంస్థాన ప్రజలే బాధ్యతాయుత పరిపాలనద్వారా తమ సంస్థాన భవిష్యత్తును నిర్ణయించుకుంటారు. ఈ లోగా పై పాలసీని సంస్థాన ప్రజామండలి విడనాడవలసిన అవసరం ప్రస్తుత పరిస్థితుల్లో ఏర్పడలేదు. సంస్థాన ప్రజలమధ్యపనిచేసేసంస్థలన్నీ ఈపాలసీకి కట్టుబడి యుండాలి.

"కాశ్మీర్ సంస్థానంలోనూ, ఇతర సంస్థానాలలోనూ ప్రజలంతా స్వేచ్ఛ, బాధ్యతాయుత పరిపాలన లేనిదే సంస్థానాల సమస్య పరిష్కారం కాదని యావత్తూరు అభిప్రాయపడుతున్నారు. ఇందుకవసరమైన మార్పులు తీసుకురావడానికి కాశ్మీరంలో అప్పుడేర్పడ్డ సంఘర్షణ వెంటనే ఆగిపోవాలి. సాధారణ పరిస్థితులు ఏర్పడాలి.

"సంస్థాన ప్రభుత్వం నిర్బంధనిధానాన్ని వెంటనేవిరమించుకొంటారనిఆశిస్తున్నాం. కాశ్మీర్ ప్రజలుకూడా, తమల నెదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకోడానికి శాంతియుతమైన వాతావరణం ఏర్పడేటట్లు కృషి చేయాలని ఈసంస్థ విజ్ఞప్తి చేస్తోంది.

"కాశ్మీర్ సంస్థాన ప్రజలకూ, యితర సంస్థానాల ప్రజలకూ మధ్య సోదరభావం ఉంది. అందరి ఆశయమూ ఒకటే. ఇతర సంస్థానాలవారి కష్టాలు తమ కష్టాలుగానే అన్నిసంస్థానాల ప్రజలు ఎంచుకొంటున్నారు. కాశ్మీర్ ప్రజల ఉద్యమానికి చేయూత ఇవ్వడం అఖిలభారత సంస్థాన ప్రజామండలి కర్తవ్యం. అందువల్ల కాశ్మీర్ సంస్థాన పరిస్థితుల్ని పరిశీలించడానికి అధ్యక్షుని కరి కారం ఆవశ్యకమైనది.

"ప్రస్తుత క్లిష్టపరిస్థితుల్లో, కొందరు మత సమస్యలను లేవదీస్తున్నారు. అట్టి ప్రయత్నాలన్నీ కాశ్మీర్‌ప్రజల శ్రేయస్సుకు హానికరం. ముఖ్యంగా అల్పసంఖ్యాకుల వారికి మరీ హానికరం.

"భారత సంస్థానాలలో నివసించే ప్రజలందరికీ స్వాతంత్ర్యం ఉండాలని ఈసమావేశం ప్రకటిస్తోంది. మత, కుల విచక్షణ లేకుండా, అందరికీ పౌరసత్వ హక్కులుండాలని తెలియజేస్తోంది. ప్రజా ఉద్యమాలలో కుల, మత సమస్యలను తీసుకొచ్చే వారంతా ప్రజా శ్రేయస్సుకు భంగం కలిగించేవారు."

బాధ్యతాయుత పరిపాలనే సంస్థానప్రజామండలి ఆశయం

అఖిలభారత సంస్థాన ప్రజామండలి తీర్మానం

ఢిల్లీ, జూన్ 10

అఖిలభారత సంస్థాన ప్రజామండలి జనరల్ కౌన్సిల్ ఈవేళ క్రింది తీర్మానం గావించింది:

"భారత రాజ్యాంగం తయారు చేయడానికి బ్రిటిష్ మంత్రుల రాయబారవర్గం, వైస్రాయి గావించిన ప్రకటనను యావత్తుజాతి జాగ్రత్తగా పరిశీలించారు. బ్రిటిష్ మంత్రులు చేసిన సంప్రదింపులలోను, సంభాషణలలోను సంస్థానప్రజల ప్రతినిధుల్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసినందుకు ఈసభవారు విచారం, ఆశ్చర్యం ప్రకటిస్తున్నారు.

భారతదేశ సంస్థానాలలో నివసించే 9 కోట్ల 30 లక్షలమంది ప్రజల భవిష్యత్తును గురించి ఆలోచించని ఏరాజ్యాంగ చట్టమూ అచరణ యోగ్యంగా ఉండదు. ప్రజాప్రతినిధులతో సంప్రతించనిదే, ఏ రాజ్యాంగ చట్టమూ సంతృప్తికరంగా తయారు చేయబడాలదు.

"సంస్థానప్రజల విషయంలో బ్రిటిష్ మంత్రులు అవలంబించిన యావైఖరిని సంస్థాన ప్రజామండలివారు తీవ్రంగా విరసిస్తున్నారు.

బాధ్యతాయుత పరిపాలన

"ఐనా, దేశాన్ని నేడెదుర్కొంటూన్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని, సంపూర్ణ స్వాతంత్ర్యంగల ఐక్యభారతదేశ నిర్మాణానికి పూర్తిగానహాయంచేస్తాం. అఖిలభారతదేశంలో స్వాతంత్ర్యంగల సంస్థానాలు ప్రధాన భాగాలుగా వుంటాయి. ఉదయపూర్‌లో జరిగిన మహాసభలో సంస్థాన ప్రజలు అవలంబించవలసిన పాలసీని స్పష్టంచేశాం, ఇప్పటికి అది వర్తిస్తుంది. ఆ పాలసీ యేమంటే: సంపూర్ణ స్వాతంత్ర్యంగల భారత ఫెడరేషన్‌లో బాధ్యతాయుత పరిపాలనగల సంస్థానాలు ప్రధాన భాగాలుగా ఉంటాయి. భారత దేశ రాజ్యాంగ చట్టాన్ని తయారుచేయడానికి ఏర్పడబోయే రాజ్యాంగ నిర్మాణ సభలో సంస్థానాల తరపున ఎవరు ప్రతినిధులుగా వెళ్లాలో కూడా మేం సూచించాం. ఎంత విశాలమైన వోటింగు హక్కు సాధ్యపడవు తుందో, అంతవిశాలమైన వోటింగు హక్కుతో ఎన్నుకోబడినవారే సంస్థాన ప్రతినిధులుగా వెళ్ళాలని తీర్మానించాం. ముందు ముందు ఏర్పడబోయే భారతదేశయూనియన్‌తో చిన్న చిన్న సంస్థానాలు ఎట్టి సంబంధం కలిగి యుండాలో కూడా మేము సూచించాం.

"సంస్థానాధీశుల తరపున గావింపబడిన ప్రకటనలలో వారు స్వాతంత్ర్యం గల భారత రాజ్యాంగాన్ని బలపరచడం మాకు ఆనందంగా ఉన్నది. ఏమైనా, స్వాతంత్ర్యంగల భారతదేశంలో అన్ని ప్రజాతంత్రపద్ధతులతో పరిపాలించే రాజ్యాంగమున్నప్పటికి, అందువల్ల, అన్ని సంస్థానాలలోను బాధ్యతాయుత పరిపాలన ఏర్పడ్డం అవసరం. ఏ భారతరాజ్యాంగంలోనూ ప్రజాతంత్ర పరిపాలన, నిరంకుశ పరిపాలన, కలిసి అమల్లో ఉండడం అసంభవం. ఈ విషయాన్ని దురదృష్టవశాత్తు సంస్థానాధీశులు గుర్తించలేనట్లుగా గుర్తించక పోవడం విచారించవలసిన విషయం.

"మే 16 వ తేదీని బ్రిటిష్ మంత్రులూ, వైస్రాయిచేసిన ప్రకటనలో, సంస్థానాల విషయమై అతిక్లుప్తంగాను, అస్పష్టంగాను ప్రసంగించారు. రాజ్యాంగ నిర్మాణంలో సంస్థానాలు ఎట్టి విధానమవలంబించాలో స్పష్టంగా తెలియజేయబడలేదు. సంస్థానాల పరిపాలనావిధానం ఎలా ఉంటుందో చెప్పలేదు. ఒకవైపు ప్రజాతంత్ర సూత్రాలపై ఏర్పడే రాజ్యాంగనిర్మాణసభ, ఫెడరల్ యూనియన్, మరొకవైపు మధ్య యుగాలనాటి నిరంకుశ పరిపాలనకు అలవాటుపడిన సంస్థాన ప్రభుత్వాలు, కలిసి పనిచేయడం అసంభవం.

"ఐతే, అఖిలభారత రాజ్యాంగచట్టం అమల్లోకివచ్చిన తరువాత బ్రిటిష్ ప్రభుత్వపు పెత్తనం సంస్థానాలమీద ఉండదని తెలియజేసినందుకు సంతోషిస్తాం. దీనివల్ల సంస్థానాధీశులకూ-బ్రిటిష్‌ప్రభుత్వానికి మధ్య పూర్వం జరిగిన ఒడంబడికలన్నీ రద్దుకావాలి. అప్పటికి, అఖిలభారత రాజ్యాంగ చట్టం తయారయేలోపుగానే, బ్రిటిష్ ప్రభుత్వపు పెత్తనంలో ప్రధానమైన మార్పులు రావాలి. పూర్తిగా అవి రద్దుకావడానికి అవసరమైన చర్యలన్నీ తీసుకోవాలి.

రాజ్యాంగ నిర్మాణ సభకు ప్రాతినిధ్యం

"బ్రిటిష్ మంత్రులు, వైస్రాయి చేసిన ప్రకటనను బట్టి, భారతరాజ్యాంగ నిర్మాణసభలో రాష్ట్ర ప్రతినిధులు-సంస్థానాల ప్రతినిధులు కూడా పాల్గొంటారు. కాని, మొదటిదశలో సంస్థాన ప్రతినిధులు పాల్గొనరు. కేంద్ర ప్రభుత్వం నిర్మింపబడ్డానికి ముందు జరిగే చర్చలలోనే వారు పాల్గొంటారు. ఒకవైపు వివిధ రాష్ట్రాలు, గ్రూపులు తమ తమ రాజ్యాంగ చట్టాలను తయారు చేసుకునేందుకు సమావేశాలు జరుపుకొంటూంటే మరోవైపు సంస్థాన రాజ్యాంగచట్టాలు కూడా తయారుకావడానికి అదే సమయంలో సమావేశాలు, చర్చలు జరగవు.

"ఈ లోపాన్ని సవరించడం అవసరం. భారత రాజ్యాంగ నిర్మాణ సభలో మొదటి నుంచి సంస్థాన ప్రతినిధులు కూడా రాష్ట్ర ప్రతినిధులతోబాటు చర్చలలో పాల్గొనాలి. వివిధ రాష్ట్రాల ప్రతినిధులు తమ తమ రాజ్యాంగ చట్టాలను తయారుచేసుకొనడానికి వేర్వేరుగా సమావేశం జరుపుకొంటూంటే, సంస్థాన ప్రతినిధులు కూడా, అదే సమయంలో, తమ రాజ్యాంగ చట్టాలను తయారుచేసుకోవాలి.

"ఈసంస్థాన ప్రతినిధులు ... సమావేశాలలోకూడాసూచిస్తాం.ఏసంస్థానంలో... సంగా ప్రజలచే ఎన్నుకోబడినవారికి గాని సమానంగా బలహీనపడినటుంటాయో. అసంస్థానంలో అలా ప్రజలచే ఎన్నుకోబడిన సభ్యులు రాజ్యాంగ నిర్మాణసభకు కొందరిని ప్రత్యేకంగా ఎన్నుకోవాలి. లేక, అందుకు ప్రత్యేకమైన కొత్త ఎన్నికలు జరిగిన తర్వాతే అమల్లో రావాలి.

"శాసనసభలు లేని సంస్థానాలతో అఖిలభారత సంస్థాన ప్రజామండలి యొక్క రీజనల్ కౌన్సిళ్ళు (కొన్ని సంస్థానాలకు కలిపి ఒక్కొక్క రీజనల్ కౌన్సిల్‌గా ఏర్పరిచారు. ఉదా: హైదరాబాదు, మైసూర్ కొచ్చిన్, తిరువాన్కూరు సంస్థానాలకు రీజనల్ కౌన్సిల్ ఉంది.) సభ్యుల్ని ఎన్నుకోవాలి. అలాచేస్తే, చిన్న చిన్న సంస్థానాలలో నివసించే ప్రజలకు కూడా న్యాయమైన ప్రాతినిధ్యం లభిస్తుంది;

"బ్రిటిష్ మంత్రులు సూచించిన రాయబార కమిటీలో కూడా (ఈ రాయబారకమిటీ సంస్థానాలకూ కేంద్ర ప్రభుత్వానికి ఉండవలసిన సంబంధాల విషయం ఆలోచిస్తుంది) ప్రజాప్రతినిధులు కొందరుండాలి.

తాత్కాలిక ఏర్పాట్లు

"భారతదేశానికి, వివిధరాష్ట్రాలకూ, సంస్థానాలకూ నూతన రాజ్యాంగం వచ్చేలోగా కొన్ని తాత్కాలిక యేర్పాట్లు అవసరం కావచ్చు. అట్టి సందర్భంలో తాత్కాలిక ప్రభుత్వానికి, సంస్థాన ప్రభుత్వాలకూ, రాష్ట్ర ప్రభుత్వాలకూ, ఒకే విధానం అనువర్తింప చేయబడాలి. ఇందుకొక సలహాసంఘం అవసరం. అందులో తాత్కాలిక ప్రభుత్వ ప్రతినిధులు, సంస్థానాధీశుల ప్రతినిధులు, సంస్థాన ప్రజల ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. ఈ సలహాసంఘం అందరికీ సంబంధించిన సమస్యలపై సలహాలిస్తూ ఉంటుంది. వివిధ సంస్థానాలలో అమల్లో ఉండే పాలసీ లను సమన్వయం పరచడానికి ప్రయత్నిస్తుంది. అన్ని సంస్థానాలలోను సాధ్యమైనంతవరకు ఒకే పాలసీ అమల్లో ఉండేటట్లు చూస్తుంది. అన్ని రాష్ట్రాలలోను వేగంగా బాధ్యతాయుత పరిపాలన ఏర్పడ్డానికి ఏయే చర్యలవసరమో, అవి అమలు జరిగేటట్లు చూస్తుంది. కొన్ని చిన్న సంస్థానాలను పెద్దవాటితోను, మరి కొన్నిటిని రాష్ట్రాలతోను కలపడానికికూడా యీసంఘం సలహాలిస్తుంది. ఎందువల్లనంటే ఫెడరల్‌యూనియన్‌లో భాగాలుగాఉండేవివిధ సంస్థానాలుగాని రాష్ట్రాలుగానిరాజకీయంగాను, ఆర్థికంగాను, బలీయంగా ఉండాలి. సంపూర్ణ హక్కులు, ... పరిపాలన మొదలైన విషయాలపైనిర్ణయాలు చేయడానికి ఒక వ్యవస్థానం కూడా ఉండాలి.

"తాత్కాలిక రాజ్యాంగ దశ పూర్తి అయినతరువాత, సంస్థానాలు లేదా, సంస్థానాల కూటములు ఫెడరల్ యూనియన్‌లోసమాన ... భాగస్వాములుగా ఏర్పడియుండాలి. వివిధ రాష్ట్రాలకున్న హక్కులే సంస్థానాలకు కూడా ఉండాలి. అనగా, రాష్ట్రాలలో వలెనే ప్రజాతంత్ర విధానం సంస్థానాలలో కూడా అమల్లోకి రావాలి.

"ఈతీర్మానంలో నిర్ణయించబడిన ముఖ్య సూత్రాలను ఆచరణలో పెట్టేటందుకు ... సంఘానికధికారం ఇవ్వబడింది:

హైదరాబాదు
తన పద్ధతుల్ని మార్చుకోవాలి

ఢిల్లీ జూన్ 10

ప్రజల పౌరసత్వ హక్కులకు భంగం కల్గించే సంస్థానాలు, భారతదేశ భవిష్యత్తును నిర్ణయించడానికి జరిగే చర్చలలో పాల్గొనడానికి వీలుండదని తెలియజేస్తూ, ఈవేళ అఖిలభారత సంస్థాన ప్రజల స్థాయి సంఘం క్రింది తీర్మానం గావించింది.

"హైదరాబాదు సంస్థానం తన పద్ధతుల్ని పూర్తిగా మార్చుకోవలసి ఉంటుంది. అప్పుడే భారత భవిష్యత్తును నిర్ణయించే వివిధసంస్థల్లో ప్రాతినిధ్య అర్హత లభిస్తుంది. హైదరాబాదులో ఇప్పుడుకూడ స్టేట్ కాంగ్రెస్ ఆ నిషేధాజ్ఞను రెక్కతీయకుండా వదిలెయ వలసి ఉంటుంది."

తమ హక్కులకు భంగం రాకూడదు

—సంస్థానాధిపతులు

సర్వాధికారాలు ప్రజలకే ఉండాలి

—సంస్థాన ప్రజామండలి

భారతదేశంలో బ్రిటిషు ప్రభుత్వం తన పెత్తనాన్ని కొనసాగించుకోడానికి క్రొత్త ఎత్తు వేసింది. రాజ్యాంగ నిర్మాణసభకు ఒక ప్రణాళికను తయారుచేసి దానిని అమలులోకి తీసుకురావడానికి కాంగ్రెసు - లీగుల మధ్య గల ఘర్షణను ఆధారంగా తేసుకొని పనిచేస్తూ ఉంది. ఈ రాజ్యాంగ నిర్మాణసభలో వాలుగిన వంతు మంది సంస్థానాధీశులచే నియమింపబడు ప్రతినిధులుంటారు. కాంగ్రెసు - లీగుల ఘర్షణపడుతూఉంటే వారిరువురమధ్య తగాదా తీర్పడానికంటూ ఈ సంస్థానాధీశుల ప్రతినిధులు తరలోని కోతిలాగ తయారౌతారు. ఫలితం మనదేశ భవిష్యత్తు బ్రిటిషు వారి దాసులైన సంస్థానాధీశుల చేతిలో ఉంటుంది అంటే బ్రిటిషు దాసిపత్యం ఇంకా మనపై కొనసాగుతూనే ఉంటుంది.

బ్రిటిషుప్రభుత్వంపెట్టిన మినహాయింపులు సంస్థానాధీశులకు, నవాబులకు, రాజులకు నరిపోలేదు. ఈ నవాబులు, రాజులు వారి మంత్రులు బొంబాయిలో జూన్ 8 నుండి 11 తేదీ వరకు సమావేశమయ్యారు.

రాజ్యాంగ నిర్మాణసభలో నిర్ణయాలకు సంస్థానాధీశుల మెజారిటీ అంగీకరించాలట

వారు బ్రిటిషు ప్రతిపాదనల వల్ల తమ సంతోషం తెలియజేశారు. భారత యూనియనలో చేరడానికి, తాత్కాలిక ప్రభుత్వం తోను, బ్రిటిష్ ప్రభుత్వముతోనూ, రాయబారాలు జరుపడానికి ఒక రాయబారాల కమిటీని ఏర్పాటుచేశారు. ఇందులో సభ్యులుగా భోపాల్, పాటియాలా, నవనగర్ సంస్థాన ప్రతినిధులుంటారు. నరేంద్ర మండలికి కార్యదర్శిగా ఉన్న మహ్బూబ్ మహబూబ్ యీ రాయబార కమిటీకి కూడ కార్యదర్శిగా ఉంటారు.

1. ఈ రాయబారకమిటీ రాజ్యాంగ నిర్మాణ సభకు అయా సంస్థానాల తరపున పంపించే ప్రతినిధులను ఎలా పంపించాలో వారి అధికారాలేవో తేల్చుతుందట.

2. సంస్థానాధిపతుల సర్వ స్వాతంత్ర్యాలను, వంశపారంపర్య హక్కులను కాపాడడానికి కావలసిన అన్ని మినహాయింపుల షరతులు తయారు చేస్తుంది.

3. రాజ్యాంగనిర్మాణసభకు, సంస్థానాలకు సంబంధించిన ప్రధాననిర్ణయాలను తీసుకోవాలంటే సంస్థాన ప్రతినిధులలో అధికసంఖ్యాకులు హాజరయి, వారిలోకూడా అధికసంఖ్యాకులు అంగీకరించాలట:

రాజ్యాంగనిర్మాణసభ ఏర్పడేలోపలతాత్కాలికప్రభుత్వం అధికారంలోఉన్న కాలంలోతమకుండవలసిన హక్కులంటూ కోరారువారు. నరేంద్రమండలి అధ్యక్షులు క్రింది ప్రకటన చేశారు.

(1) తాత్కాలికప్రభుత్వం పనిచేస్తే కాలములో కేంద్రప్రభుత్వ ప్రతినిధులతోను, సంస్థాన ప్రతినిధులతోను కూడిన ఒక కమిటీ సమిష్టి సమస్య లన్నింటినీ చర్చించి ఒక నిర్ణయానికి రావాలి.

(2) అభిప్రాయ భేదం ఏర్పడితే, దాన్ని మధ్యవర్తి న్యాయస్థానాలముందు పెట్టాలి.

(3) సంస్థానాధిపతుల వ్యక్తిగతమైన, వంశపారంపర్యమైన హక్కుల విషయంలో చేసుకున్న నిర్ణయాలను తు. చ. తప్పకుండా పాటించాలి. బ్రిటిష్‌ప్రతినిధిసంస్థాన సమన్వయ విషయంలో నరేంద్రమండలి అధ్యక్షునితోను, మరి ఒకరి ద్దరు సంస్థానాధిపతులతోను, మాత్రమే సంప్రదించాలి.

(4) సంస్థానాలకూ ఇతిమ్మ భారత దేశానికి మధ్య ఇంకా తేలవలసిన రైల్వే, రేవు, సుంకాలు ఈ సమస్యలను ఉభయులు కలిసి పరిష్కారం ద్వారా తేల్చుకోవచ్చునట.

ఈరీతిగా తమ ప్రాబల్యాన్ని కాపాడుకో డానికి ప్రయత్నాలుచేస్తూ రెండో ప్రక్క ప్రజలను మభ్యపర్చడానికి, ఒక్క సంవత్సరంలోపల బూటక రాజ్యాంగ సంస్కరణలను ప్రతిసంస్థానంలోను ప్రవేశపెట్టాలని తమ తోటి నవాబులకు రాజులకు విజ్ఞప్తి చేస్తూ మరొక తీర్మానం చేశారు.

సంస్థానప్రజల తిరుగుబాటు

కాని సంస్థాన ప్రజలు ఈ మాయమాటలకు మోసపోరు. తమ స్వాతంత్ర్యంకోసం పోరాడుతారు. రాజ్యాంగనిర్మాణసభలోప్రజలు ఎన్నుకొన్న ప్రతినిధులే ఉండాలని పట్టుపడుతున్నారు. రాజులు నవాబులు పోవాలని పనిచేస్తున్నారు. ప్రజలు విజయం సాధిస్తే తమ స్థానమంతా భగ్నమవుతుందని బ్రిటిషు సామ్రాజ్య వాదులకు సంస్థానాధీశులకుకూడ తెలుసు. అందుచేతనే ఒకవైపు రాయబారాలు కాంగ్రెసు - లీగులతో కొనసాగిస్తూనే, రెండోవైపు సంస్థాన ప్రజలను అణచివేయాలని పూనుకున్నారు.

కాశ్మీరంలో ప్రజానాయకుడు షేక్ అబ్దుల్లాను అరెస్టుచేశారు. ప్రజలపై దారుణ దురంతాలు సాగిస్తున్నారు. తిరువాన్కూరు, హైదరాబాదు మొదలగు సంస్థానాలలో తీవ్ర నిర్బంధ విధానం పెచ్చు పెరిగిపోతూ ఉంది. హైదరాబాదులో ఆంధ్రమహాసభ నాయకులను అనేకమందిని అరెస్టుచేశారు. మిగిలిన నాయకులమీదకూడ అరెస్టు వారంటులు జారీ చేశారు. హైదరాబాదులోని నిరంకుశత్వాన్ని అమానుష పరిపాలనను బట్టబయలు చేస్తు ఉన్న "ప్రజాశక్తి" హైదరాబాదు రాష్ట్రంలోకి రాకుండా నిషేధించాలని హైదరాబాదు పత్రికలలో ప్రకటింపబడింది.

సంస్థాన ప్రజామండలి సమావేశం

ఈ పరిస్థితులలో తమ కర్తవ్యాన్ని నిర్ణయించుకోడానికి ఢిల్లీలో అఖిలభారత సంస్థాన ప్రజామండలి సమావేశం జరిగింది. అధ్యక్షులు నెహ్రూ మాట్లాడుతూ యిలా అన్నారు.

"భారత రాజ్యాంగాన్ని తయారు చెయ్యడము, ఈలోగా చేయవలసిన ఏర్పాట్లు, తరిమా భారతదేశంతో పరిపూర్ణంగా సంస్థానాల్లో ప్రజాస్వామికాన్ని ఏర్పర్చడం - ఇవి ఇప్పటి మన సమస్యలు.

తాత్కాలిక ప్రభుత్వం పనిచేసేటప్పుడు కూడా సంస్థానాలకూ భారత ప్రభుత్వానికి మధ్య సమిష్టి పాలసీని నిర్ణయించడానికి కొత్త కమిటీ వుండాలన్నారు. దీనిలో సంస్థానప్రజలకుస్థానం వుండబోదన్నారు. సంస్థానాలకూ భారత ప్రభుత్వానికి మధ్యగానీ, సంస్థానాధిపతులకూ— ప్రజలకూ మధ్యగాని ప్రతిష్టంభన ఏర్పడితే, దాన్ని తొలగించడానికి ఈకమిటీ పనిచేస్తుంది.

"సంస్థానాధిపతుల నిరంకుశత్వం వల్లనే ఇవాళ అనేక చిక్కులు వస్తున్నాయి, సంస్థానాల్లో ప్రజాస్వామ్యమే ఉంటే ఇన్నిచిక్కులు వచ్చేవి కావు."

కాశ్మీర్ పటనలనుగూర్చి విచారించాలని కోరుతూ, నెహ్రూగారిలాఅన్నారు. "నానూ చదువు. భారత సంస్థాన ప్రజామండలి ఉపాధ్యక్షుడు అయిన షేక్ అబ్దుల్లాను, అతని అనుచరులను జైల్లోపెట్టారు. ఆయన మీద విచారణ సాగిస్తారట. కాశ్మీర్ ప్రజానాయకుని విచారించడం, శిక్షించడం జరిగితే కాశ్మీరులో శాంతి అనేది వుండదు. షేక్ అబ్దుల్లాకూ కాశ్మీర్ ప్రజలకూ ఇవే నా అభివందనాలు।

"ఇండియాలోని పెద్ద సంస్థానాల్లోకల్లా ఒక్క హైదరాబాదులోనే ఏరకమైన బాధ్యతాయుత ప్రభుత్వమూ లేదు, ఒక్క హైదరాబాదులోనే స్టేట్ కాంగ్రెస్‌మీద నిషేధం తీసివెయ్యలేదు, ఈ వెనుకబడ్డ సంస్థానానికి, బ్రిటిష్‌వాళ్ళు వెళ్ళాక, స్వాతంత్ర్యం కావాలట। ఎలాగైనా బ్రిటిష్‌వాళ్ళు వెళ్ళిపోవడం ఖాయం. ... ముకుటం పెడితే, స్వాతంత్ర్యం ఏమిటి?

"ప్రతిచోట ప్రజలకు బాధ్యతవహించే ప్రభుత్వాలు రావాలి. ఇది తప్పదని అని సంస్థానాధిపతులు అంగీకరిస్తున్నారు; కాని ఇదంతా జరిగేటప్పటికి చాలాకాలం తీసుకుంటుందని సంతృప్తి పడుతున్నారు. అయితే, వీళ్ళు కాలచక్రాన్ని ఆపలేరు."

"ఇన్నాళ్ళనుంచీ బ్రిటిష్ మంత్రులు సాగించిన సంప్రదింపుల్లో సంస్థానప్రజలకు స్థానం లేకుండా చేశారు. కాని, సంస్థాన ప్రజల తరపున మాట్లాడడానికి సంస్థానాధిపతులకు హక్కు లేదు.

.... సర్వ స్వాతంత్ర్యాలు ప్రజలకే ఉండాలి కాని వ్యక్తులకు ఉండరాదు."

సంస్థానాధీశులతో కాంగ్రెసు రాజీ ప్రయత్నాలు

ఒకవైపు సంస్థానాధీశులు చేసే దౌర్జన్యాలను, వారి క్రూర పరిపాలనను ఖండిస్తూ రెండోవైపు సంస్థానాధీశుల క్రింద బాధ్యతాయుత పరిపాలనను నెలకొల్పడమే ప్రజామండలి ఆశయమని నెహ్రూ ప్రకటించారు. సంస్థానాధీశులున్నంతకాలం నిజమయిన బాధ్యతాయుత పరిపాలన ఏరీతిగా సాధ్యమవుతుంది? సంస్థానాధీశులున్నంతకాలం సర్వ స్వాతంత్ర్యాలు ప్రజలకెలా ఉంటాయో నెహ్రూ వివరించలేదు.

వల్లభాయి పటేల్ మాట్లాడుతూ "సంస్థాన ప్రజలకే సర్వాధికారాలూ ఉండాలి. కాని సంస్థాన ప్రభువులకు కాదు. సంస్థానాల సమస్యను మొత్తంమీదఅన్ని సంస్థానాలను గూర్చి తేల్చవలసిన సమయం వచ్చింది. సంస్థానాధిపతులనూ, వాళ్ళను బలపరిచే బ్రిటిష్ ప్రభుత్వాన్నీ సంస్థాన ప్రజలు ఎదుర్కొంటూనే ఉంది. సంస్థానాధిపతులు అంతరించాలన్న బ్రిటిషు పెత్తనం పోతే తప్ప సంస్థాన ప్రజలకు విముక్తి లేదు. ... పెద్దలుగాని ఒక ప్రక్క నిషిధా, దేశంలో ఉంచాలని ... కార్యక్రమానికి నిర్బంధ అనేక విషయాన్ని కల్పదాయిని వీటి క్రింద నిర్దిష్టంగా ఉంచుబెట్టాడు.

"సంస్థానాధీశులు కూడ భారత స్వాతంత్ర్యం సంపాదించే విషయంలో కాంగ్రెసుకు తోడ్పడుతున్నారు. వారితో వివాదంగా మాట్లాడుతున్నది, ఇప్పుడు మనం సంస్థానాల్లో ఉద్యమం లేవదీయడం లేదు. సంస్థానాధిపతులతో మొత్తంమీద ఒక ఒడంబడిక చేసుకోబోతున్నాం. కాబట్టి సంస్థాన ప్రజలు విడివిడి పోరాటాల్లో చిక్కుల్లో గూడదు. ఓర్పుతో, శాంతి యుతంగా బాధ్యతాయుత ప్రభుత్వం కోసం ఆందోళన చేయాలి" అన్నారు.

ఈలోపల, సంస్థానాధీశులు ప్రజల ఉద్యమాన్ని ఒకటితరువాత ఒకదాన్ని అరెస్టులతో, పిషేధాజ్ఞలతో, తుపాకులతో తీకర దురంతాలతో, అణచివేయడానికి పూనుకుంటే ఓర్పుతో శాంతియుతంగా ఆందోళన చేస్తూ ఉండాలట। వారితో రాజీ రాయబారాలు జరిపి ఒడంబడికలు చేసుకోవాలట।

సంస్థానాలు స్వతంత్రంగా ఉంటాయి! వేరువేరుగ భారత యూనియనులో చేరుతాయట!

కాంగ్రెసు నాయకుల ఉదాసీనతయాశే, ఒకప్రక్క ఇంగ్లీషుప్రభుత్వంపైనా రెండో ప్రక్క సంస్థానాధీశులపైనా విశ్వాస ముంచడానికి దారితీశాయి. తమసోదరపార్టీ ముస్లింలీగుతోను, సోదరప్రజలు ఆ దేశసంస్థాన ప్రజలతోను కలిసి బ్రిటిషు ప్రభుత్వాన్ని, దాని దాసీదారులైన సంస్థానాధీశులను ఎదుర్కొని వాళ్ల స్థానాలను నిర్మూలనం చేయడానికి పూనుకోవడంలేదు.

ఈనాటి నాయకత్వంక్రింద సంస్థాన ప్రజామండలి రాజ్యాంగ నిర్మాణసభకు తమ ప్రతినిధులను కొంతమందిని తీసుకుంటే చాలునంటూ తృప్తిచెందినది. చాలతక్కువ మందికి వోటింగు అధికారం ఇచ్చి ఏర్పాటు చేయబడిన బూటక సంస్థాన శాసనసభలు ... ప్రతినిధులను ఎన్నుకుంటే సరిపో ఉం...

సంస్థాన ప్రజలందరూ ఎన్నుకొన్న ప్రతినిధి తమ భవిష్యత్తును బాధ్యతాయుత ప్రభుత్వ వ్యూహాన్ని నిర్ణయించుకోవాలి. సంస్థానాధీశుల శాశ్వతమేమి ఉండరాదని స్పష్టంగా నిర్ణయించి ఉండవలసినది. అప్పుడే రాజ్యాంగ శాసనసభకు కూడ సంస్థాన ప్రజా ప్రతినిధులు మాత్రమే సభ్యులుగా ఉండాలి. శాసనాధీశులు ఉండరాదని స్పష్టీకరణ చేసియుండవలసినది.

సంస్థానాలు ఇక ముందుకూడా స్వతంత్రంగా వేరువేరుగానే ఉండి, భారత యూనియన్‌లోకి రావడానికి కూడ అంగీకరించారు. మన భారత ప్రజలను, వారి భాష విజ్ఞానాలను పాతికంతకుండా ముక్కలు ముక్కలు గావిస్తున్న యీ సంస్థానాలు స్వతంత్రంగా వేరువేరుగా ఇకముందుకూడా ఉంటే, భారత దేశ ఐక్యత యెక్కడ ఉంటుంది? తమతమ భాషా విజ్ఞానాలను ఆర్థిక సంపదలను ఏరీతిగా ప్రజలు అభివృద్ధి చేసుకో గలరు?

రష్యా భారతదేశంతో స్నేహం కోరుతోంది

ఒక భారతీయ ఇంజనీర్ అనుభవాలు

[ఈ వ్యాసకర్త 11 సంవత్సరాలు ఒక సోవియట్ ఇంజనీరింగ్ వర్క్‌షాపులో పనిచేసిన భారతీయుడు. రాజకీయోద్యమాలతో యితనికి సంబంధం లేదు. కమ్యూనిస్టు కాడు. అయినా, అక్కడి ప్రజలతో కలసి మెలసి తిరిగి, వారి కష్టసుఖాలలో పాల్గొన్నాడు. యుద్ధకాలంలోను, యుద్ధానికిముందు, వారి జీవిత విధానాన్ని పరికించాడు. ఈ వ్యాసంలో, రష్యాను గురించి తన అభిప్రాయాన్ని తెలియజేస్తున్నాడు.]

టి. ఎక్స్. లూయా

నేను 1931లో మాస్కోలో 'స్టైలమో' అనే ఎలక్ట్రిక్ ట్రాక్టర్ ఫ్యాక్టరీలో స్పెషలిస్టుగా ప్రవేశించాను. సోవియట్ పంచవర్ష ప్రణాళికలు జయప్రదం కావడానికి ప్రభుత్వం అనేక దేశాలనుంచి స్పెషలిస్టుల్ని తీసుకొస్తుంది. అలాంటివారిలో నేనొకణ్ణి.

నేను 1942 వరకు, అనగా [illegible] మాస్కోనుంచి తరలి వేసినంతవరకు అక్కడున్నాను.

రంగు భేదాలుగాని, జాతి విచక్షణగాని లేవు

మాస్కోలోను, లెనిన్‌గ్రాడ్‌లోను, కీవ్‌లోను, కాకేసస్‌లోను - ఎక్కడికి నేను వెళ్ళినా, నన్ను రష్యన్లు మర్యాదగాను, సోదరభావంతోను చూచేవారు. ఆంగ్లో శాక్సన్ దేశాలలో (బ్రిటన్, అమెరికాలు) పాలక వర్గాలు మానవజాతి నంతటినీ తెల్లజాతులు - రంగుజాతులు అని రెండింటిక్రింద విభజిస్తారు. రంగు జాతులకంటె తెల్లజాతులకు ఎక్కువ గౌరవం, మర్యాద యిస్తారు. వారే ప్రపంచానికి కంతకూ నాగరికత నేర్పే గురువులుగా చెప్పుకుంటారు. ఇలాగే నాజీ జర్మనీలో హిట్లరు మానవజాతి నంతటినీ ఆర్యులు - నీగ్రోయిడ్లు - సెమైట్లు అని మూడు భాగాలుగా విభజించి, ఆర్యులు కానివారిని అనేక చిత్రవధలకు గురిచేశాడు.

కాని, రష్యాలో రంగుభేదాలుగాని, జాతి విచక్షణగాని, కనబడవు. కొత్తగా వచ్చిన సోవియట్ యువకులు, బాలబాలికలు ఇతర దేశాలలో ఒక జాతికి మరొక జాతికి మధ్య జరిగే కొట్లాటల వార్తలూ, [illegible] వార్తలూ విని ఆశ్చర్య పడతారు. కొందరు ఒక జాతి, మరికొందరు మరో జాతి. చెందినంత మాత్రాన కొట్లాటలు [illegible] ఎందుకు జరగాలి - అని ప్రశ్నిస్తారు.

సంవత్సరానికొక నెల నాకు సెలవు ఉండేది. నేను ప్రతి సంవత్సరమూ [illegible] దేశంలో ఆ నెలా గడిపేవాణ్ణి. జార్ చక్రవర్తి పరిపాలనలో సామంతరాజులకూ, జమీందార్లకూ విలాస కేంద్రాలుగా, ఆరోగ్య కేంద్రాలుగా, ఉంటూవచ్చిన పట్టణాల్లో నేను గడిపేవాణ్ణి. నాతోబాటు రైతులు, కార్మికులు, ఇంజనీర్లు, [illegible] లెనిన్‌గ్రాడ్, కీవ్, మాస్కో, [illegible], కాకాసస్ మొదలైన ప్రాంతాలనుంచి వేలకొద్దీ సమావేశమయేవారు. చిన్న చిన్న జాతులకు చెందిన ఆ సోవియట్ ప్రజలు సోదరులమాదిరిగా ప్రేమించుకొనేవారు. జార్ చక్రవర్తి కాలంలో వీరంతా ఒకరినొకరు [illegible] కత్తులు దూసుకొనేవారు.

వారి ప్రేమ, వాత్సల్యం ఎప్పటికీ మరచిపోను

వివిధదేశాలలో దారిద్ర్యం అనుభవిస్తున్న విదేశీయులపట్ల రష్యన్లు మరింత దయగాను, ప్రేమతోను ప్రవర్తిస్తారు. ఒకరోజున నేను ఫ్యాక్టరీలో ఓవర్‌టైము పనిచేసి, ఆలస్యంగా భోజనానికి వెళ్ళాను. కాని, హోటళ్ళలో భోజనం అయిపోయింది. జర్మన్లు మాస్కోను ముట్టడించే రోజులవి. అందువల్ల ఆహారపదార్థాలు తగినన్ని దొరికేవి కావు. నేను వెళ్ళిన హోటల్‌లో కూడా అదే జరిగింది. బహు కొద్దిమందికి మాత్రమే భోజనం ఉంది. వందలకొద్దీ జనం వరుసలో నిలబడి ఉన్నారు. అప్పుడు నన్ను హోటల్ యజమానురాలు చూచి, విషయం తెలుసుకొని, నిలబడ్డవారితో యిలా అంది.

"కామ్రేడ్స్, ఈయన ఫ్యాక్టరీలో ఓవర్‌టైము పనిచేసి, ఆలస్యంగా వచ్చారు. ఈయన విదేశస్థుడు: భారతీయుడు. మీ సెలవిస్తే అభ్యంతరం లేకపోతే ఎలాగో సర్దుకుని ఈయనకు మొదట భోజనం పెట్టిస్తాను."

వెంటనే అక్కడివారంతా ఏకగ్రీవంగా, తప్పకుండా పెట్టించండి. ఏమేమి కావాలో అన్నీ ఆయనకు పెట్టండి: అని అరిచారు. నేను లోపలికి వెళ్ళి భోజనం చేశాను. అదేవిధంగా వారి స్నేహం దయ, ప్రేమ, వాత్సల్యం నేనెన్నటికీ మరచిపోను.

దురాక్రమణ అంటే రష్యాకు భయం

రష్యా యితర దేశాలపై దురాక్రమణకు సన్నాహాలు చేస్తోందని, అది ఒక సామ్రాజ్యవాద దేశమేనని, కొందరు వాదిస్తున్నారు. ఇది వట్టి అబద్ధం. గత 30 సంవత్సరాలలో అనేక దేశాల దురాక్రమణకు రష్యా గురి అయింది." దురాక్రమణ అనే శబ్దం రష్యన్లకు అతి భయంకరమైన శబ్దం. ఎంతగా వారు దాన్ని అసహ్యించుకుంటారో నేను చెప్పలేను. 1918లో, అనగా సోవియట్ ప్రభుత్వం కొత్తగా ఏర్పడి, మొదటి శ్వాస పీల్చుకొంటూన్న సమయంలో, ఇటు తూర్పునుంచి, అటు పశ్చిమంనుంచి పెద్ద పెద్ద సామ్రాజ్యవాద ప్రభుత్వాలు— మొత్తం 14— కలిసి దాడి చేశాయి. అవి సోవియట్ పౌరులపై గావించిన చిత్రవధలు, హత్యాకాండ వర్ణనాతీతం. మాస్కోకు సమీపంలో ఉన్న మ్యూజియంలో ఆ దురంతాలన్నీ ఫొటోలరూపంలోను, చిత్రాల రూపంలోను ఉన్నాయి.

విప్లవానంతరం ఈ 30 సంవత్సరాలలో ఏదో ఒక సామ్రాజ్యవాద దేశం, ఎప్పుడో ఒకప్పుడు, రష్యాతో యుద్ధం చేయకుండా ఉండలేదు.

రష్యా ప్రజకు తిండి, గుడ్డ ఎంత అవసరమో శాంతి అంత అవసరం

నా 11 సంవత్సరాల అనుభవంలోను నేను తెలుసుకున్న దేమంటే, రష్యా ప్రజకు తిండి, గుడ్డ ఎంత అవసరమో శాంతి అంత అవసరం. అంతకంటె ఎక్కువ అవసరమని కూడా చెప్పవచ్చు. మొన్న మొన్ననే యుద్ధం అయిపోయింది. మళ్ళా ఎప్పుడు, ఏదేశం దాని మీదపడుతుందో చెప్పడం కష్టం. 1941లో జరిగిన హిట్లరు దండయాత్రతో, రష్యన్లు తమ రక్తం ధారపోసి నిర్మించుకున్న ప్రజారాజ్యానికి ప్రమాదం వాటిల్లింది. లక్షలాది ప్రజలు నాజీ హంతకుల చేతుల్లో చెప్పరాని చిత్రవధలకు గురిఅయారు. అసంఖ్యాకులైన రైతులు, కార్మికులు, స్త్రీ - పురుషులు, వృద్ధులు - నాజీ రాక్షసులచేత హత్య చేయబడ్డారు.

కాబట్టి, ఈ రోజున రష్యన్ల భావాలెలా ఉంటాయో ఊహించుకోవడం కష్టంకాదు. ముఖ్యంగా అటంబాంబుతో బెదిరింపులుచేసే బ్రిటిష్-అమెరికన్ సామ్రాజ్యవాదుల అవన్నా [illegible] రష్యన్లలో క్రోధాగ్ని రగుల్కొల్పుతున్నాయి.

సోవియట్ యూనియన్‌లో పెట్టుబడిదారీ విధానం నాశనం చేయబడింది. సామ్యవాదం అమల్లో ఉంది. అక్కడి ఆర్థిక వ్యవస్థ స్థిరంగా నిలవడానికి, అభివృద్ధి చెందడానికి ఇతరదేశాలపై పెత్తనం అవసరంలేదు. అవసరంలేకపోవడమే కాదు, హానికరం కూడా.

రష్యాపై దురాక్రమణకు ఇండియాను ఉపయోగించుకోవచ్చు

నేను కమ్యూనిస్టునుగాను: రాజ్యాంగ వేత్తను అసలే కాను. నేనొక యింజనీర్ను. అందువల్ల ఏ సమస్యపైనైనా నిష్పక్షపాత బుద్ధితో, శాస్త్రీయంగా ఆలోచించడానికి అవకాశాలున్నాయి. భారతదేశానికి స్వాతంత్ర్యం లభిస్తే, ప్రతి రష్యన్ పౌరుడు ఆనంద పరవశుడౌతాడు. మొదటికారణం, మానవజాతిలో [illegible] వంతైన భారతీయులు స్వాతంత్ర్యం అనుభవించే [illegible] సౌఖ్యవంతమైన జీవితం గడుపగలగాలి. రెండవకారణం, బ్రిటిష్ సామ్రాజ్యవాదంపై వారికున్న [illegible].

కాని, భారత స్వాతంత్ర్యం అనే పేరుతో బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఇండియాలోఉన్న సాధన సంపత్తిని ఉపయోగించుకొంటూ, సోవియట్ రష్యాపైన యుద్ధం చేయడానికి సన్నాహాలు చేస్తే రష్యా అంతకంటె పెద్దయెత్తున సన్నాహాలు చేసుకుంటుంది. ఈ ప్రమాదం లేదు అన్నదని రష్యా అనుమానం.

ఇండియాలో సోవియట్ వ్యతిరేకప్రచారం

రష్యా ఇతరదేశాలను ఆక్రమించుకోగోరుతుందని, ఇండియాలో కూడా బాధ్యతలేని కొందరు కేకలెత్తుతున్నారు. తీవ్రమైన సోవియట్ వ్యతిరేకప్రచారం జరుగుతోంది. అందువల్ల భారతదేశ భవిష్యత్తు ఏమవుతుందో అంటుంటోనని రష్యన్లు అనుమానదృష్టితో చూస్తున్నారు.

విప్లవానికిముందు మనదేశంలో మాదిరిగానే రష్యాలో కూడ ఒక జాతి - మరో జాతి మధ్య రక్తపుటేరులు ప్రవహించేవి. కాని, నేడు అంతా సోదరభావంతో మెలగుతున్నారు. సోవియట్ అధినేత స్టాలిన్ జార్జియన్ జాతివాడు. జార్జియా జార్ చక్రవర్తి కాలంలో ఇండియావంటి ఒక వలస దేశం. అంటే, ఏ గాంధీ మహాత్మునికో, ఏ ప్రజావంతుడికో బ్రిటిష్ సామ్రాజ్యం మీద పెత్తనం ఇవ్వడమన్నమాట. ఇది ఎంత అనంతమైన విషయమో పాఠకులూహించుకోగలరు.

ఇండియా రష్యాలు రెండూ ఇరుగు పొరుగు రాజ్యాలు. వీటిమధ్య స్నేహభావం ఎంతో అవసరం. ఇండియాలో నిజమైన స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం ఏర్పడితే, రష్యన్లు మనలను సోదరభావంతో గౌరవిస్తారు. ప్రపంచశాంతికి ఈ రెండుదేశాలు ఎంతైనా తోడ్పడతాయి.

(అమృత బజార్ పత్రికనుంచి)

ఆయువు హెచ్చించే ఔషధం

[illegible] శాస్త్రజ్ఞుని పరిశోధన

డాక్టర్ అలెగ్జాండరు బోగొమొలెట్స్, మానవ జీవితాన్ని పొడిగించడం ప్రశ్నను తలపెట్టారు. దీనిని ఎ. సి. ఎస్. అంటారు. మామూలు జీవితంకంటె 20 లేక 30 ఏండ్లు ఎక్కువకాలం దీనివల్ల బ్రతుకవచ్చు. దీనిని [illegible].

బొగొమొలెట్స్ వయస్సు 66 ఏండ్లు. ఉక్రెయిన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ (శాస్త్ర పరిశోధన సంస్థ) అధ్యక్షుడు. 1941 నుంచి ఈ ద్రవ సమస్యలో పనిచేస్తున్నాడు.

మొట్టమొదట ఒకదానికోసం ఉద్దేశించినా ఇపుడు అది రక్తపు పోటు, కడుపులో వ్రణాలు, వండిపోత మొదలైనవాటి నివారించడానికి ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు.

ఇతర దేశాలలో తాను కనిపెట్టిన ద్రవ పదార్థాన్ని తయారుచేయడానికి తన అభ్యంతరం లేదన్నారు. కాని పరీక్ష చేయడానికి శాంపిళ్ళు (నమూనాలు) పంపాలని కోరారు.

"వ్రణాలు ఆపరేట్‌ చేసి [illegible], నయం చేయడానికి ఈ ద్రవాన్ని ఎక్కువ వాడాలని [illegible].

"రాగిని బంగారం చేసినట్లు ఒక్కసారి దీర్ఘ కాలం జీవింపచేసే పనికివచ్చే మందుకోసం మేము ప్రయత్నించడం లేదు. ప్రజలు అకాలమరణాలకు పాలు గాకుండా ఉండటానికే మేం ప్రయత్నిస్తున్నాం. ఎ. సి. సిరంను ఇంజెక్టు చేయడం వల్ల నీవు 150 ఏండ్లు బ్రతకగలవని అనుకోవడం పొరపాటు. అది ఇంకా అనేక ఇతర విషయాలపైన ఆధారపడి వుంటుంది. ఉదాహరణకు ఆహారం. తగిన ఆహారంలేకపోతే ఆయుః ప్రమాణం తగ్గవచ్చు."

అనేక దేశాలనుండి దాని విషయమై అతనికి ఉత్తరాలు వస్తున్నాయి. అందులో అర్జెంటైనానుంచి వచ్చిన ఉత్తరాన్ని గురించి ఇలా చెప్పారు. అక్కడి వర్తకుడొకరు ఈయనను తన క్రింద ఏజంటుగా పనిచేస్తూ ఈయన కనిపెట్టినమందునే అమ్ముతూ దేశమంతా తిరగమన్నారట. పెట్టుబడిదార్ల గద్దలకే బుద్ధి ఎలా వుంటుందో చూడండి!

ఇంద్ర ధనుస్సు

నాజీ ఆక్రమిత రష్యాలో ఒక గ్రామం నాజీమూకలు శిథిలంచేశాయి. అప్పుడువారుచేయని ఘోరంలేదు. పెట్టని హింసలేదు. స్త్రీలను చెరచారు. పసిపిల్లలను చిత్రవధచేశారు. నిండు గర్భిణిని పొట్టలో పొడిచారు. నాజీ మృగాల అమానుషత్వానికి, అవినీతికి, క్రౌర్యానికి అంతులేదు. ఈ వాస్తవ నరకాన్ని కళ్ళకు కట్టినట్లు చిత్రిస్తుంది నవల.

ప్రఖ్యాత సోవియట్ దేశభక్తురాలు వాండా వాసిలెవ్‌స్కా రాసింది.

స్టాలిన్ బహుమతిపొందినది. సారస్వత ప్రపంచానికే వన్నెతెస్తుంది నవల.

వెల రు. 2—0—0

ఆసియా దేశాల స్వాతంత్ర్యాన్నరికట్టుటకు

సిలోన్‌లో బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పన్నాగాలు

పీటర్ కునిమన్
సిలోన్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి

మే 17 వ తేదీని బ్రిటిష్ సామ్రాజ్యం సిలోన్‌పై కొత్తదానిని రాజ్యాంగ చట్టాన్ని రుద్దింది. "చూడండి వలస దేశాలకు మేమెలా స్వాతంత్ర్యప్రదానం చేసేస్తున్నామో" అని దానిని ముందూ వెనకా బాకాలూదింది.

కాని యదార్థ విషయమేమిటి: [illegible] విషయాలూ, విదేశ వ్యవహారాలూ, [illegible] యీ విషయాలపై పెత్తనం బ్రిటిషు వారిదే. విదేశాలతో వ్యాపారమూ, నౌకా వ్యాపారమూ, బ్రిటిషువారి కంట్రోలు క్రింద జరుగవలసిందే. బ్రిటిషు, భారతీయ పెట్టుబడిదారుల విషయమై ఏలాంటిశాసనమూ చేయడానికి సిలోన్‌కు ఏఅధికారంలేదు. ఇకపోతే ఓటింగు ద్వారా ప్రజాతంత్రం [illegible] కొంతే. శాసనసభమీద ఒక సెనేటును పెట్టారు. దీనిలో సగంమంది ప్రభుత్వ నామినేటెడు సభ్యులు. మిగతాసగం ప్రజలచేత కాకుండా శాసనసభ ఎన్నుకున్నవారు. సిలోన్ కార్మిక వర్గంలో అత్యధిక సంఖ్యాకులయిన భారతీయులకు వోటింగు హక్కు అసలులేదు. ఏడేళ్ళలోన రాజకీయ నేరాలకై శిక్షపొందిన వారికి ఎన్నికల్లో పోటీచేసేహక్కులేదు.

సిలోన్ శ్రేయస్సుకు పూర్తిగా వ్యతిరేకమయిన యీ రాజ్యాంగ చట్టాన్ని సక్రమముగా అమలు జరపకపోతే దీనిని కూడా రద్దుచేసేస్తామంది బ్రిటిషు ప్రభుత్వం.

మామూలు పద్ధతులనే బ్రిటన్ అనుసరించింది

ఈ బానిస రాజ్యాంగ చట్టాన్ని అమలు జరపడంలో బ్రిటన్ విపరీతమైన పద్ధతులనే అనుసరించింది. ఇండియాకు మంత్రుల రాయబారాన్ని పంపినట్లే, సిలోనుకి సౌల్బరీ రాయబార వర్గాన్ని పంపింది. సిలోన్ దేశీయులకు, ఇతర మైనారిటీ జాతులకు గలచీలికలను ఈరాయబారవర్గం బాగా ఉపయోగించుకుంది. 'సింహళ మహాసభ' నాయకుడు ప్రస్తుత మంత్రివర్గ సభ్యుడు అయిన బండారనాయక్ ఇలా వాపోయాడు.

"మెజారిటీకి వచ్చిన లాభమూ ఏమీ లేదు, మైనారిటీలు పొందిన [illegible] లాభం పొందింది బ్రిటిష్ ప్రభుత్వమే."

సింహళులు (సిలోన్ దేశీయులు) మైనారిటీల అపోహలను తొలగించటానికి ప్రయత్నించకుండానే బలమయిన కేంద్రాన్ని కోరారు.

తమిళులు సమాన ప్రాతినిధ్యం కావాలన్నారు, భారతీయులు పౌరహక్కుల కోసం [illegible] హక్కులకు వారు ఆందోళన చేశారు.

[illegible] బ్రిటిష్‌ప్రభుత్వం మొదటి [illegible]. సిలోన్ పాలక వర్గాలతోను, గనుల యజమానులతోను [illegible]. పరిపాలనా యంత్రాంగంపై వీరికి ప్రాబల్యాన్నిచ్చే ఏర్పాట్లుచేసింది. గనుల యజమానుల నాయకుడే ఇప్పటి ప్రధాని సేనానాయక్. దేశంలోఉన్న చీలికల నాధారంగా చేసుకొని ఇతను కొత్త రాజ్యాంగ చట్టాన్ని శాసనసభలో ఆమోదింపజేశాడు. సింహళ జాతీయ కాంగ్రెసు, సింహళ మహాసభ నాయకులనుకూడా బుట్టలో వేసుకోగలిగాడు.

ఆసియా స్వాతంత్ర్యాన్నరికట్ట సిలోనులో బ్రిటను ఎత్తులు

ఆసియా దేశాల స్వాతంత్ర్యోద్యమాల నణచడానికి సిలోన్ని ఒక బలమయిన ప్రధాన మిలటరీ కేంద్రంగా చేయాలని బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కుట్ర. ఇటీవల లండనులో జరిగినసామ్రాజ్యరక్షణ సమాలోచనలను గురించి రాస్తూ రాయిటరు విలేఖరే ఈ విషయాన్ని బయటపెట్టాడు.

"ఒక మిలిటరీ కేంద్రంగా సిలోన్ని చాలా బలపరిచారు. 60 లక్షల జనాభా కలిగిన ఈ 25 వేల చదరపుమైళ్ళ దీవి, మరో పదేళ్ళలో బ్రిటిష్ సామ్రాజ కూటమిలో బలవత్తరమయిన కేంద్రం కాగలదని అంచనా వేస్తున్నారు."

(హిందూ మే 27)

బానిసదేశానికి స్వాతంత్ర్యం ఇచ్చేస్తున్నామని ఒకవైపు ప్రకటనలుచేస్తూనే, మరోవైపు ఆ స్వాతంత్ర్యాన్ని అరికట్టడానికి ఈవిధంగా తయారుచేస్తున్నారు, బ్రిటిష్ సామ్రాజ్యవాదులు.

ఆర్థికంగా బ్రిటనుకు బానిస అయింది సిలోన్

ఇక ఆర్థికంగా సిలోన్ అధోగతి పాలవుతూంది.

యుద్ధానికి పూర్వం సిలోన్ రాబడి 60 కోట్ల రూపాయలు. యుద్ధకాలంలో 160 కోట్లకు పెరిగింది. ఈ ఏడు 80 కోట్లకు పడిపోతుందని అంచనా.

[illegible] నిరుద్యోగులు రెండు లక్షలు (16 గురు పనివాళ్ళకు ఒక నిరుద్యోగి అన్నమాట) పెరుగుతోంది. అనావృష్టి వల్ల పంటలు దెబ్బతిన్నాయి.

ఈ ఆర్థిక సంక్షోభాన్ని తొలగించడానికంటూ సేనానాయక్ దేశాన్ని మరింతగా బ్రిటిష్ పెత్తనానికి వప్పగిస్తున్నాడు. కొబ్బరి, టీ, రబ్బరు మొదలైనవాటి మీద ఇంచుమించు సర్వహక్కులను బ్రిటిష్‌వారికిస్తూ ఒడంబడికలు చేసుకున్నాడు. ఈ ఒడంబడికల ఫలితంగా కొబ్బరికిగిట్టుబాటు ధర మార్కెట్టు ధరలో సగమే. చివరకు ధాన్యం సప్లయిని గురించి కూడా [illegible] బ్రిటిష్‌వారి [illegible] ఆధారపడే స్థితికి సిలోన్ వచ్చింది.

సంక్షోభాన్నెదుర్కోక ప్రజలపై విరుచుకు పడుతున్నారు.

తమ అసమర్థతవల్ల [illegible] ఈ నష్టాలనే సేనానాయక్ ప్రజలపై రుద్దుతున్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు పొమ్మంటున్నారు. వారికి [illegible] కూడా ఇవ్వనిరాకరిస్తున్నారు. కార్మికుల జీతాలను పెంచను పొమ్మంటున్నారు. శాంతి సమయంలో సమ్మెలను నిషేధించడానికి సిద్ధమౌతున్నారు. మొన్నటికాలంలోసమ్మెలో సేనానాయక ప్రభుత్వం కార్మికులకే వ్యతిరేకంగా జోక్యం కలిగించుకొంది. ట్రేడ్‌యూనియన్లను విచ్ఛిన్నం చేయడానికి కుట్రలు సాగిస్తూంది. అంతేకాకుండా సిలోన్ జాతీయవిభేదాలను ఇంకా తీవ్రంచేసేవాటి కూడా వాడిగట్టింది. ముఖ్యంగా భారతీయకార్మికులు సిలోన్‌కార్మికులకు పని లేకుండా చేస్తున్నారని విషప్రచారం సాగిస్తూంది.

భారతీయ కార్మికులని పిలువబడే వారిలో ఎక్కువమంది ఎన్నో తరాలుగా సిలోన్‌లోనే ఉండిపోయి, ఇండియాతో ఏలాంటి సంబంధంలేకుండాఉన్న వారే. వీరిమూలంగానే సిలోన్ దేశీయులకు పనులులేకుండాపోతున్నాయి కాబట్టి వీరిని తమదేశానికి తరిమివేయాలంటున్నది సేనానాయక ప్రభుత్వం. [illegible] ఇండియానుంచి ఇంకా వేలకొలది పనివాళ్ళను తెప్పించడానికి ప్రయత్నిస్తూంది. దీనికయేఖర్చుకోసం కోట్ల కొలది రూపాయలను ప్రకటించింది.

ఈపద్ధతివల్ల సిలోన్‌లో కూలీరేట్లను దారుణంగా తగ్గించేయవచ్చుననీ [illegible]. అంతేకాకుండా భారతీయుల [illegible] కాబట్టి, [illegible] పద్ధతుల్లో కూలీలను తెప్పించుకోవడంచేత వారికేలాంటి [illegible] హక్కులను ఇవ్వవలసిన అవసరం ఉండదని వీరి ఎత్తు.

ఈ విధానం ప్రకారమే మొన్న [illegible] మైల్ ఎస్టేటులో తరతరాలుగా ఉంటున్న

(మిగతా 16 పేజీలో)

దక్షిణాఫ్రికాలో మన సోదరుల పోరాటం

దక్షిణాఫ్రికా భారతీయులు- భారతదేశ ప్రజలు ఎంతఖండించినా లెక్కచేయక దక్షిణాఫ్రికాలోని తెల్లదొరల సామ్రాజ్యవాద ప్రభుత్వం 'మాలపల్లి' చట్టాన్ని అమలుజరిపింది. తెల్లదొరలు నివసించే ప్రదేశాల్లోనయినా అడుగు పెట్టకూడదని అస్పృశ్యులుగా భారతీయులను లెక్కకట్టి 'మాలపల్లె' ల్లాంటి ప్రత్యేక నివాసస్థలాలను వారికేర్పరచడం ఈ చట్టంయొక్క ఉద్దేశం.

యీ చట్టానికి వ్యతిరేకంగా దక్షిణాఫ్రికా భారతీయులు మొన్న 13 వ తేదీ నుండి సత్యాగ్రహం ప్రారంభించారు.

భారత దేశమంతటా నిరసన సభలు జరిగాయి.

ఈ చట్టాన్ని ఖండిస్తూ భారతదేశ ప్రజలు సాగించిన ఆందోళనకు లొంగి ఇండియాప్రభుత్వం 11 వ తేదీని దక్షిణాఫ్రికాలోని హైకమీషనరుని వెనక్కు పిలిపించింది.

వెనుకటి చరిత్ర

ఈనాడు దక్షిణాఫ్రికాలో [illegible] మంది భారతీయులున్నారు. నేటాల్, ట్రాన్స్‌వాల్, కేప్‌రాష్ట్రాలలో వున్నారు. నేటాల్‌లోనే 2 లక్షలున్నారు. వీరిలో 1, 18, 000 డర్బానులో వున్నారు. డర్బానులోని యూరోపియన్ల సంఖ్య 1, 25, 000 మంది మాత్రమే.

ఈ భారతీయులపైన దక్షిణాఫ్రికా ప్రభుత్వం నేడు అమలు జరిపిన చట్టం కొత్తదికాదు. మొదటినుంచీ తెల్లవారి అహంకారాన్ని ప్రతిబింబించే చట్టాలు తీసుకొంటూనే వచ్చారు. వాటి పరిపక్వదశే ఇదని చెప్పవచ్చు.

మొదట్లో, అసలు దక్షిణాఫ్రికాలో భారతీయులు ఆస్తి కొనాలంటే ప్రభుత్వం లైసెన్సుతీసుకోవాలని చట్టం చేయబోయారు. దానిని ఖండిస్తూ, దక్షిణాఫ్రికావాసులు భారతీయేతరు లెవ్వరూ కూడ ఇండియాలో ఆస్తి కొనకుండా చేస్తామని ఇండియా ప్రభుత్వం అంది. దానితో దక్షిణాఫ్రికా ప్రభుత్వం అప్పటికి తన ధోరణి మార్చుకొంది.

1945 లో, దక్షిణాఫ్రికాలో అన్ని తెగలవారికీ మంచి నివాస సౌకర్యాలను కలిగించడానికంటూ ఒకచట్టం (పెగ్గింగు చట్టం) తయారుచేయబూనుకుంది. ఆ సందర్భంలో భారతీయుల సలహాను కూడా తీసుకుంటున్నట్లు నటించింది. కాని, నిజానికి ఆ ప్రయత్నాలే ఇప్పటి 'మాలపల్లి' చట్టానికి బీజాలు. ఇండియా ప్రభుత్వం ఈ గుట్టును తెలుసుకోలేక పోయానన్నట్లూ, అందుచేత ఇప్పటి 'మాలపల్లి' బిల్లు తనకే ఆశ్చర్యం కలిగించిందన్నట్లు హైకమీషనరును వెనకు పిలిపిస్తూ చేసిన ప్రకటనలో కల్లిబొల్లి మాటలంది.

మిత్రరాజ్యసమితి [illegible] భారతదేశ ప్రజలపట్ల, తోటిసభ్యురాలయిన దక్షిణాఫ్రికాలో జరుగుతూన్న ఈ అవమానాలను మిత్రరాజ్యసమితి ఎదుట పెట్టాలని దక్షిణాఫ్రికాలోను భారతదేశంలోను, తీవ్ర ఆందోళన జరుగుతూంది.

బర్మా ప్రజల స్వాతంత్ర్య పోరాటం

ఫాసిస్టు సేనలను తరిమి కొట్టారు

బ్రిటిష్ పాలకులపై ఉద్యమం తెస్తున్నారు

జపాను సేనలు బర్మాలో ప్రవేశించడానికి ముందు, బర్మా జాతీయవాదులలో కొందరు అంగసాన్ నాయకత్వంక్రింద టోకియో వెళ్ళి, జపానుతో స్నేహం కుదుర్చుకొని వచ్చారు. బ్రిటిష్ పరిపాలనమంచి బర్మాను విముక్తి చేయడంకోసం, జపాను సహాయంతో తిరుగుబాటు చేయడమే వీరి [illegible] 1000 [illegible]. కొందరు [illegible] వీరు తిరిగివచ్చి, "బర్మా స్వాతంత్ర్య సైన్యం" అనే పేరుతో ఒక సైన్యాన్ని ఏర్పరిచారు. ఈ సైన్యంలో 30,000 మంది చేరారు. ఏలాగైనా బర్మానుంచి బ్రిటిష్ ప్రభుత్వాన్ని వెళ్ళగొట్టడమే వీరి ఆశయం.

జపాను దాడి ప్రమాదం ఏర్పడిన తర్వాతకూడా, బ్రిటిష్ సామ్రాజ్యవాదులు మేలుకోలేదు. బర్మాను జపాను దాడినుంచి రక్షించుకొనే అవకాశం, అధికారం బర్మా ప్రజలకియలేదు. ఫలితం, అతి సులభంగా బర్మాను జపానువాళ్లు ఆక్రమించుకున్నారు. డా. బామా అనే జాతీయవాది [illegible] 20 మందిని సమావేశపరచి, జపాను అధికారులలోని రాజ్యాంగం ప్రకటించుకుంటూ నెలకొల్పారు. కాని, నిజానికి పెత్తనమంతా జపాను పరిపాలకులదే.

మొదటి రోజుల్లో జపాను అధికారులు బర్మాకు స్వపరిపాలనయిచ్చినట్లు నటించారు [illegible]

"ఎడతాటిన తరవాత [illegible]" [illegible] బ్రిటిష్పాలకవర్గం ప్రవర్తించింది. 1945లో బర్మాకు నూతన రాజ్యాంగచట్టం [illegible] ఒకటి [illegible]. 1919 [illegible] పరిపాలనావిధానం అమల్లో [illegible] 1945లో అమల్లోకి వచ్చిన [illegible] కార్యనిర్వాహక వర్గంలో కొందరు జాతీయవాదుల్ని సభ్యులుగా తీసుకున్నప్పటికీ, యుద్ధానికి ముందు [illegible] కూడా వారికిలేవు. ఇండియాలో 1935లో ప్రవేశపెట్టబడిన రాజ్యాంగ చట్టప్రకారం మంత్రివర్గాలైనా వచ్చాయి. కాని, బర్మా రాజ్యాంగచట్టం ప్రకారం 1948లో గాని 1935 సంవత్సరపు చట్టం అమల్లోకిరాదు.

ఇవంతాయేవి. బర్మా దేశభక్తులు తీవ్రమైన అసంతృప్తి [illegible]. ఇక్కడున్నటువంటి గవర్నరు కార్యనిర్వాహకవర్గంనుంచి రాజీనామాలిచ్చి [illegible].

ప్రస్తుతంగా [illegible] ఎక్కువైంది. [illegible] వాలంటీర్లను [illegible] అవసరమైన [illegible] కార్యాలు.

బర్మా దేశభక్తుల జపాన్ సేనలను తరిమివేశాక దేశంలో జాతీయప్రభుత్వం ఏర్పడింది. దోపిడీదార్లను, హంతకులను వాలంటీర్ల సహాయంతో అణచివేసింది. [illegible] కాని, ఇప్పుడు బ్రిటిష్ ప్రభుత్వం వాలంటీర్ల సహకారాన్ని నిరాకరించడమే గాకుండా, [illegible] రద్దుచేయవలసిందని నిషేధించింది. అందువల్ల దేశంలో [illegible] ఎక్కువయ్యాయి.

నాటిని అణచడం చేతగాక, [illegible] సైన్యాలను బ్రిటన్నుంచి దింపాలని [illegible] ఈ విషయమై పార్లమెంటులో ఇటీవల చర్చ జరిగినప్పుడు, "బర్మాలో బ్రిటిష ప్రభుత్వం ఆ తమొండితే ఈ అల్లరులన్నీ ఉండవు" అని [illegible] లేబరుపార్టీసభ్యుడు చెప్పాడు. అంగసాన్వంటి ప్రజానాయకుల సహకారం తీసుకోవలసిందని హెచ్చరించాడు.

బర్మాలో అసంతృప్తి జ్వాలలు నానాటికీ ఎక్కువౌతున్నాయి. జపాను ఫాసిజం [illegible] విరోధించిన బర్మా ప్రజలు బ్రిటిష్ దాస్యాన్ని అంగీకరించరు. త్వరలో బ్రహ్మాండమైన ప్రజా ఉద్యమం బర్మాలో ప్రారంభమయే సూచనలున్నాయి.

ఈ నెల 7వ తేదీని రంగూన్లో జరిగిన బహిరంగసభలో 50,000 మంది ప్రజా సామాన్యం పాల్గొన్నారు. బహిరంగసభలో [illegible] అంగసాన్ ఇలా ఉపన్యసించారు:

"బ్రిటిష్ ప్రభుత్వం మనతో పోరాడదలుచుకుంటే, గట్టి పోరాటమే మనం ఇవ్వగలం"

[illegible]

ఫ్రాన్సు - సయాం తగాదా

మే 25, 26 తేదీలలో ఫ్రెంచి సైన్యాలు, సయాం సరిహద్దుకు (మెకాంగ్ నది) దగ్గర గ్రామాలపై దాడులు జరిపించారని, ప్రజలపై కాల్పులు గావించి దురంతాలు జరిపారని, సయాం ప్రభుత్వం మిత్రరాజ్యసమితి కార్యదర్శికి విజ్ఞప్తి చేశారు.

ఈ ఘర్షణ మూలంగా ఇదివరకు ఉండిందిన [illegible] తన దేశంలో [illegible] సయాం ప్రధాని ప్రామోజ్, [illegible] మిత్రరాజ్యసమితి కార్యదర్శి ట్రిగ్వేలి కి విజ్ఞప్తి చేశారు.

సయాం మిత్రరాజ్య సమితిలో సభ్యత్వంగల దేశం కాదు. [illegible] ఫ్రాన్సుతో యుద్ధంచేస్తున్న దేశంగా సయాం [illegible] మిత్రరాజ్య సమితిలో చెప్పలేకపోయారు.

ఫ్రాన్సు - సయాముల మధ్య తగాదా [illegible] 1893లో ఫ్రాన్సు [illegible] సయాం [illegible] 80 వేల చదరపుమైళ్ళ [illegible]. 1907లో సయాం తన దేశంలోని 20 వేల చదరపుమైళ్ళ రాజ్యాన్ని ఫ్రాన్సుకు ఇచ్చివేస్తూ ఒక సంధి చేసుకొంది.

1941లో ఫ్రాన్సు జర్మనీ చేతిలో ఓడిపోయిన [illegible] ఫ్రాన్సులో [illegible]. [illegible] జపాను మధ్యవర్తిత్వం [illegible]. 1940లో సయాం, కాంబోడియా, లావోస్ [illegible] 20 వేల చదరపుమైళ్ళ భూమిని తీసుకొంది. [illegible] ఒక ఒప్పందం చేసుకొంది. ఆ రోజుల్లో జపానుకు [illegible]

[illegible]

ఇటలీరాజు పలాయనం

ప్రజాస్వామిక రాజ్యస్థాపన

[illegible]

సోవియటుతో మైత్రి కావాలని బ్రిటిష్ కార్మికుల తహతహ

బ్రిటిష్ లేబరుపార్టీ సమావేశం

బ్రిటిషు లేబర్పార్టీ 45వ వార్షిక మహాసభ లాంకస్టర్ [illegible] లో ఈ వారం జరిగింది. [illegible] లక్షల కార్మికులకు ప్రాతినిధ్యం వహించినప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో జరిగిన చర్చలూ ఆమోదించినతీర్మానాలు, బ్రిటిషు కార్మికోద్యమం దాని నాయకత్వం ఎంత అభివృద్ధి నిరోధకంగా ఉన్నప్పటికీ, ముందుకు ఎలా పోతున్నదో తెలియజేస్తోంది.

దేశపునర్నిర్మాణంలో, కార్మికుల విషయంలోను కార్మికప్రభుత్వంచూపుతున్న అభివృద్ధికరమైన పంథాను, విదేశాంగ విధానంలో చూపెట్టడం లేదు. అమెరికా పెట్టుబడికి తమ విదేశాంగనీతిని తాకట్టు పెడుతోంది. ఇది బ్రిటిష్ కార్మికుల హృదయాలలో అరని చిచ్చుగా బాధ పెడుతోంది.

మహాసభలో కార్మికులను కార్మిక నాయకులను కలుసుకొన్న రాయిటర్ ప్రత్యేక విలేఖరియే పై విషయాలను అంగీకరించుతున్నారు. అధికారంలో ఉన్న తమ ప్రభుత్వం, అంతర్జాతీయ పరిస్థితులను గమకవరిగా చక్కబెట్టుకోగలిగితే, చాలాకాలం అధికారంలో ఉండగలదనే విశ్వాసం కార్మికులుకుంది. తమదేశ వ్యవహారాలలో ఇంత వరకుప్రభుత్వంగావించినపనులకు కార్మికులు గర్వపడుతున్నారు. కాని విదేశ రాజకీ [illegible]

"శాశ్వతమైన శాంతి కావాలంటే అంతర్జాతీయంగా సోషలిజాన్ని అవలంబించడమే మార్గమని ఈ మహాసభ గుర్తించుతోంది. విదేశాంగ నీతి విషయంలో కన్సర్వేటివ్ ముఠావారు అవలంబించిన, అధికారంకోసం ఇతరులను లొంగదీసే పంథానే (పవర్ పాలిటిక్స్) ప్రస్తుత ప్రభుత్వంకూడా అవలంబించుతున్నట్లు కల్పించుతుంది. అందుచే ప్రపంచమంతటా సోషలిస్టు శక్తులను సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులను బలపరిచే లేబర్పార్టీ పాలసీనే అవలంబించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాం."

ప్రపంచరాజకీయ వ్యవహారాలలో ప్రవీణులైన జిల్లియకస్ మరికొందరు అతివాదులూ యీ తీర్మానం బలపరిచారు.

బెవిన్ విదేశాంగ నీతిని విమర్శించుతూ జె. డబ్ల్యు కాగాన్ ఇలా అన్నారు. రష్యాను విమర్శించుతూ, అమెరికా మద్దతువిస్తూ బెవిన్ చేసిన ఉపన్యాసాలను కాగాన్ ఖండించాడు. రష్యా ఒక కార్మిక రాజ్యం అన్న సంగతినీ అమెరికా ఇంకా పెట్టుబడిదారి దేశమన్న సంగతినీ మరచిపోవద్దనీ; అమెరికా [illegible]

[illegible] దీర్ఘకాలపు వాయిదా ఋణానికి 1008 [illegible] దిగేట్లు చూశాం." అని డాల్టన్ అన్నాడు.

మన ప్రజల శ్రేయస్సు కోసం పారిశ్రామికాభివృద్ధికి కావలసిన పరపతిని ఇంగ్లండు బ్యాంకుమీద అధికారముంది కాన మనం పొందగలం. మన వడివడి పెట్టుబడిదారులు మన ఆర్థిక జీవితంపై పెత్తనం సాగించడానికి వీలులేదు, అని డాల్టన్ అన్నాడు.

హెర్బర్టు మారిసన్ బ్రిటన్ ఆర్థికంగా ఎలా కోలుకుంటున్నదో వివరించాడు. గత యుద్ధానంతరం పెట్టుబడిదారుల మొండితనం మూలంగా సమ్మెలు ఎలా ఎక్కువయినదీ, ఇపుడు కార్మికప్రభుత్వం పరిశ్రమలను ప్రభుత్వ పరం చేయడంవల్ల సమ్మెలు ఎలా తగ్గిందీ వివరించాడు. 1920 లో, 2 కోట్ల 70 లక్షల పనిదినాలు సమ్మెచేశారు. కాని 1945 జూలై నుండి ఈసంవత్సరంమార్చివరకు 30 లక్షల దినాలు మాత్రం సమ్మె చేశారని చెప్పాడు.

పరిశ్రమలను మానేజిమెంటు చేయడానికి కార్మికులనుమేనేజిమెంటులోకి తీసుకోవాలన్న తీర్మానం ఏకగ్రీవంగా ప్యాసయింది. చిన్న చిన్న పరిశ్రమలతో మొదలుకొని ప్రభుత్వ పరం చేయబడ్డ పెద్ద పరిశ్రమలవరకు కార్మికులను మేనేజిమెంటులో తీసుకోవాలని ఈ తీర్మానం

వ్యవసాయ విధానంపై ప్రభుత్వ విధాన ఖండన

వ్యవసాయం విషయంలో ప్రభుత్వ విధానాన్ని ఖండించుతూ లేబర్పార్టీ తెచ్చిన తీర్మానం నెగ్గింది. తీర్మానం ఇది.

"వ్యవసాయంలో కార్మికులకు పని కల్పించి ఎక్కువ జీతాలియ్యాలనీ, ఇదివరలో పార్టీ అమోదించిన వ్యవసాయ కార్యక్ [illegible]

[illegible]

"అటొంబు మా పార్టీ తోటమాలు, [illegible] కాపాడటానికి, [illegible] వృద్ధిచేయుడానికి ఎన్నికల కార్యక్రమాన్ని తక్షణం ప్రభుత్వం అమలులో పెట్టాలని అంటిన వారికే ఇది పెద్ద దెబ్బ"

బ్రిటిషు కార్మికోద్యమం ఐక్యత కోసం పోరాడాలంటూ, హారీపొలిట్ ఇంకా ఇలా అన్నాడు.

"శాంతికావాలని కోరుకోవడం మాత్రం కాదు. నూతన యూరప్ను ప్రజాతంత్రంగా నిర్మించాలని మేం నిరంతరం ఆందోళన చేస్తాం. సామ్రాజ్యవాద అమెరికాకుమన దేశాన్ని అంటగట్టే అభివృద్ధి నిరోధక చర్యను మేం ఎదిరిస్తాం. అలా అమెరికాతో తోకగా ఉండటంవల్ల బ్రిటన్ ఆర్థిక పరిస్థితికి అపాయం వస్తుంది. తద్వారా నూతన ప్రపంచయుద్ధం ప్రారంభమవుతుంది. అందుచేత ఈ విధానాన్ని ఎదుర్కొంటూ విశ్యమూ మేం ఆందోళన చేస్తాం.

"బారన్ మోర్ సమావేశం కార్మికవర్గ క్షేమానికి వ్యతిరేకంగా తీవ్రమైన విద్రోహం చేసింది. అయినప్పటికీ ఐక్యతకై మేంచేసే పోరాటం అంతంకాదు."

భారతదేశసమస్య చర్చించడానికి సమయంలేకపోయింది!

జాన్లకాల్లిన్, వలసదేశ ప్రజలను ఆర్థికంగా దోచుకొనే పద్ధతి బ్రిటిషుప్రభుత్వం వ్యతిరేకిస్తుందనీ. అదియాలంద ప్రజలందరూ తమ పూర్ణస్వాతంత్ర్యాన్ని నుభవించే హక్కును గుర్తిస్తున్నదనీ తీర్మానం ఉపపాదించాడు. ఈతడు ఇండియాలోలాగానే ఇండోనేషియా, సయాం, ఇండోచైనా సమస్యలనుకూడ పరిష్కరించాలన్నాడు. గ్రీన్వుడ్, జవాబు చెప్పుతూ బ్రిటిషుప్రభుత్వం వలసదేశాల ప్రజల సాంఘిక, ఆర్థిక రాజకీయ అభివృద్ధికి ఎప్పుడూ ప్రయత్నిస్తున్నామన్నాడు. [illegible]

సోవియటుతో మైత్రి కావాలి

[illegible]

కార్మిక ఉప రాయబారులు

[illegible]

కన్సర్వేటివ్ పంథానే ప్రభుత్వం అవలంబించుతోంది

[illegible]

పరిశ్రమలను ప్రభుత్వపరం చేయుట

[illegible]


హారీపొలిట్ హెచ్చరిక

[illegible]

అరబ్బులనణచడానికి బ్రిటనుకు అమెరికా మద్దతు

[illegible] (మిగతా 16వ పేజీలో)

గన్నవరంలో పోలీసుల అత్యాచారాలు



ముక్కు, కుడిపార్శ్వము: పైపెదవి చిట్లిపోయాయి నాలుగు పళ్లు విరిగిపోయాయి

అబ్దుల్ రజాక్



నుదిటిపై బలమయిన దెబ్బ

షేక్ అమీనాబీ



తలపై దెబ్బతిన్న

ఒక ముదుసలి



ముఖముపై పెద్ద దెబ్బతిన్న

ఉస్మాన్ ఖాన్

కృష్ణాజిల్లా గన్నవరంలో యీ నెల 3వ తేదీన మలబారు స్పెషల్ పోలీసులు వూరుమీదపడి అమాయకప్రజల్ని అనేక హింసలు చేశారు. కాఫీహోటళ్లలోనూ, దుకాణాలలోనూ, యిళ్లలోనూ జొరబడి స్త్రీలూ - పురుషులూ, పెద్దలూ - పిన్నలూ అనే వివక్షణ లేకుండా కన వడ్డవారినల్లా లాఠీలతో మోదారు. చాల సామాను ధ్వంసంచేసేశారు. సుమారు వందమందికి దెబ్బలు తగిలాయి. కొంత మందికి తలలు పగిలాయి. సాయంత్రం 6 గంటలనుంచి 10 గంటలదాకా యీ పోలీసులు అడ్డూ - అదుపూ లేక విచ్చలవిడిగా ప్రవర్తించారు. ప్రజలు భయభ్రాంతులై ఊరు విడిచి చెల్లాచెదరై పోయారు.

సంఘటనలకు మూలకారణం

మూడోతేదీన యిద్దరు మలబారు పోలీసులు బెజవాడ నుంచి బస్సుమీద గన్నవరం వెళ్లారు. ఛార్జీ అడిగితే గన్నవరం వెళ్లాక యిస్తామన్నారు. తీరా గన్నవరం వెళ్లిన తర్వాత డబ్బివ్వకుండానే బస్సుదిగి పోతున్నారు. "డబ్బివ్వనిదే సామాన్లు తీసికెళ్లనివ్వ"నని కండక్టరు అటకాయించాడు. అందుకుగాను అతన్ని పట్టుకు కొట్టారు.

ఏమిటయ్యా యీ అన్యాయమని చెకింగుయిన్స్పెక్టరు అడ్డంవస్తే అతన్ని కొట్టారు. ప్రక్కనవున్న పెద్ద మనుష్యులు మాటవరసకి అందుకునేసరికి వారినీ కొట్టారు. గలభా ఏమిటో చూద్దామని జనం పోగయితే వాళ్లమీదపడ్డారు. ఇంతలోకి ప్రక్కన క్వార్టర్సులోవున్న మలబారుపోలీసులు వందమందికి పైగా వచ్చారు. వీళ్లు వచ్చీరావటంతోనే జనాన్ని లాఠీలతో చెల్లాచెదరుచేస్తూ వూరుమీదకు ఎగబడ్డారు. పిచ్చపిచ్చ కేకలు, బొబ్బలు వేసుకుంటూ ఊరంతా వేటాడారు. పశువుల్లాగా అనేక అత్యాచారాలు చేశారు. ఈ మధ్యలో గన్నవరం సబ్ యిన్స్పెక్టరు ఘర్షణ అవుతాదని అక్కడకు పోతే "పోవోయ్‌పుల్లప్పా" అని లక్ష్యమే చేయలేదు. కిక్కురుమనకుండా ఆయన వచ్చినదారి పట్టాడు.

ఇంత విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్న యీపోలీసుల్ని అదమాయించటానికి బదులుగా కేకలు - బొబ్బలతో వీళ్ల ఆఫీసరు జమేదారుకు కూడ శివమెక్కింది. వాళ్లలాఠీలతో ప్రజలపైన పడితే లాఠీలేమీ చాలవన్నట్టుగా ఈ మొనగాడు తుపాకులుకూడ తీసుకొచ్చి యిచ్చాడట.

పోలీసుఅధికారుల విచారణ

డిప్యూటీపోలీసు సూపరింటెండెంటు డిప్యూటీ కలెక్టరూ జిల్లా పోలీసు సూపరింటెండెంటు జిల్లాకలెక్టర్లూ విచారణ చేయకుండా ఆలస్యం చేస్తూంటే ప్రభుత్వానికి తంతులూ పిటీషనులూ వెళ్లాయి, వచ్చిచూశారు. దానిమీద తక్షణం విచారించి, పూర్తి రిపోర్టు పంపవలసిందిగా ఆర్డర్లు వచ్చాయి. డి. వై. ఎస్. పి. విచారణ ప్రారంభించాడు. ఈ విచారణ అంతా ఒకతతంగంగా జరిగింది. ఎంతసేపూ మలబారు పోలీసుల్ని తప్పించాలన్న తాపత్రయమే కన్పడుతోంది. కాని, ప్రజలపై హింసాకాండ జరిపిన పోలీసుల దుర్మార్గాలపై న్యాయంవిచారిద్దామన్న ఆసక్తే కన్పడటంలేదు.

సాక్షులొకరొకరంగావెపితే రికార్డుచేసికోవటం యింకొకరకంగా జరుగుతోంది. పోలీసుల్ని ప్రజలు కొట్టినట్టుగా వాఙ్మూలాలు యివ్వమని సాక్షుల్ని డి. వై. యస్. పి. డిప్యూటీకలెక్టరు బలవంతం చేస్తున్నారు. మలబారు పోలీసుల కనుకూలంగా సాక్ష్యాలు యిప్పించాలని యీ అధికారులు సాక్షుల్ని బెదరిస్తున్నారు: కళ్లారాచూచిన పెద్దమనుష్యులు సాక్ష్యాలు యిస్తామన్నా, వద్దని నిరాకరిస్తున్నారు

ప్రజాసంస్థల విచారణ

ఈఅత్యాచారాలనుగురించిన వార్తలు వినగానే జిల్లా కమ్యూనిస్టుకమిటీవారు, జిల్లా కాంగ్రెసుసంఘంవారు గన్నవరం వెళ్లి స్వయంగా పరిస్థితుల్ని విచారించారు. జరిగిన సంగతులను గురించి ప్రభుత్వానికి నివేదికలు పంపారు. జిల్లా కమ్యూనిస్టుపార్టీవారు తమ నివేదికలో ప్రభుత్వం తక్షణం తీసుకోవలసిన జాగ్రత్తలనుగూర్చి యిలా సూచించారు.

1. విష్పాక్షికవిచారణ జరిపించాలి.

2. మలబార్ పోలీసుల్ని యిక్కడనుంచి తీసెయ్యాలి. వీళ్లస్థానే యింకో రెజిమెంటును పంపాలనే సూచన మానుకోవాలి.

3. ప్రజలపై దారుణచర్యలుజరిపిన పోలీసుల్ని అరెస్టుచెయ్యాలి.

4. ఆస్తి నష్టపడ్డవారికి నష్టపరిహారంయిప్పించాలి. గాయపడ్డవారికి ఉచిత వైద్యసౌకర్యం కల్గించాలి.

బ్రిటిష్ ప్రభుత్వపు పన్నాగం

(13 వ పేజీ తరువాయి)

400 భారతీయ కుటుంబాలను లేచిపొమ్మన్నది. అందుకు వారు నిరాకరించి తమ హక్కులను కాపాడుకోవడంకోసం అందోళన ప్రారంభించారు.

జూన్ ప్రారంభంలో దేశమంతటా పది లక్షల మంది భారతీయులు హర్తాళ్ చేశారు. మొన్న 12 వ తేదీన 25 వేల మంది: 13 వ తేదీన కెలానీ లోయలో 30 వేల మంది భారతీయులు సమ్మె చేశారు.

భారతీయ వ్యతిరేక విధానం

భారతీయులకు సిలోన్ ఎస్టేట్ల (టీ, రబ్బరు మొదలయిన తోటలు)లో పని ఇవ్వాలంటే, సిలోన్‌దేశీయులకు పనులు మిగలవని సేనానాయక్ ముఠా ప్రచారం. ఇది అసత్యం. సిలోన్‌లో అందరికీ పని కలిగించగలంత భూమిఉంది. శాస్త్రీయ పద్ధతుల్లో, ప్రభుత్వం తగిన నిర్మాణ కార్యక్రమం వేయడం ఒక్కటేకొరత.

సిలోను భారతీయ కాంగ్రెసు వైఖరి

సేనానాయక్ భారతీయ వ్యతిరేక విధానాన్ని సిలోన్ భారతీయ కాంగ్రెసు తనంతటతానే ఎదుర్కొంటాననంటుంది. సిలోను ప్రజలందరికీ శ్రేయస్సు కూర్చగల సమన్యలను తీసుకొని, యితర సిలోను జాతీయ సంస్థలతో భుజం భుజం కలిపి పోరాడ నిరాకరిస్తూంది. ఈ వైఖరి సేనానాయక్ కుతంత్రాలకే అనుకూలపడుతూంది.

సిలోన్ జాతీయశక్తులమధ్య ఈఅనైక్యత, ప్రజలకేలాంటి స్వాతంత్ర్యాన్ని చేకూర్చలేదు. పైగా, సోదర ఆసియా దేశాల స్వాతంత్ర్యోద్యమాలను అణచడానికి సామ్రాజ్యవాదులు సిలోన్ని ఒక చక్కని కేంద్రంగా ఉపయోగించుకోగల అవకాశాన్ని కలిగిస్తూంది.

—("పీపుల్సు ఏజ్ నుండి")

(15వ పేజీ తరువాయి)అనే విషయాలేగాక, ధన సహాయం, అల్లర్లను అణచివేయడానికి మిలిటరీ సహాయాన్ని కూడా చర్చించునట్లు తెలుస్తోంది.

జూన్ 18 వ తేదీన ముగిసిన అరబ్‌లీగ్ (అరబ్బుదేశాల సమితి) సమావేశంలో పాలస్తీనా అరబ్బుల హక్కుల రక్షణకు కొన్ని నిర్ణయాలకు వచ్చారు.

ఈజిప్టు, సిరియా లెబనాన్, ఇరాక్, ట్రాన్స్‌జోర్డాన్, సౌదీ అరేబియా, యేమెన్ దేశాలతో ఒక కమిటీని పాలస్తీనా సమస్యలన్నీ పరిష్కరించడానికి నియమించింది. పాలస్తీనాలో చీలిపోయిన రెండు జాతీయ సంస్థలను (అరబ్ హయ్యర్ కమిటీ, అరబ్ హయ్యర్ ఫ్రంటు) కల్పి సభ్యులతో కూడిన ఒక కమిటీని వేసింది. పాలస్తీనాలో ప్రవాసం ఉంటూ మొన్ననే పారిపోయిన ముఫ్తీ బహూశా దీనికి నాయకుడు కావచ్చు. యూదుల చేతులలో అరబ్బుల భూములు పడకుండా 30 లక్షల పౌనుల నిధిని ప్రోగుచేసి, అరబ్బులకు సహాయంచేయ నిర్ణయించింది. ఈ నిర్ణయాలు అరబ్బులు తమ హక్కులను కాపాడుకొనేందుకు ఎలా కృతనిశ్చయులై యున్నారో తెలియజేస్తుంది.

ఆంధ్రరాష్ట్ర చేనేత కార్యవర్గ సమావేశం

18 వ తేదీ సా॥ 4గంటలకు [illegible]

వేటపాలెంలో

ఆంధ్రరాష్ట్ర చేనేత కార్యవర్గ సమావేశం జూన్ 18 వ తేదీన మంగళవారం నాడు వేటపాలెంలో జరుగుతుంది కాన కార్యవర్గ సభ్యులందరూ రావాలని ప్రార్థన.

పుత్సల సత్యనారాయణ (కార్యదర్శి)

నైజాం ఏజంట్లకు చందాదారులకు విజ్ఞప్తి

ప్రజాశక్తిని నైజాం స్టేటులో నిషేధించుటవల్ల, అచ్చటి ఏజంట్లకు, చందాదారులకు, నేటినుండి (16-6-46) ప్రజాశక్తి పంపబడదు.

— మేనేజర్

Edited, Printed & Published by Katragadda Ratagopala Rao at Prajasakti Press, Moghalrajapuram Bez.

END OF ISSUE